


# వార్తాతరంగాలు

జాతీయ తెలుగు దిన పత్రిక

website: www.vaarthatarangalu.com email:vtarangalu.222208@gmail.com

Published from mahabub nagar | సంపుటి :25 | సంచిక :73 సంపాదకులు: కోటకొండ ఎల్ల విజయరాజు | గురువారం 23 జూలై 2026 | పేజీలు :12 | వెల రూ5 /-


### బీజేపీ నేతలకు గ్రేటర్ ఎన్నికలే

# మొదటి టాస్క్...

**హైదరాబాద్, జూలై 22:**గ్రేటర్ లో జరగాల్సిన మూడు కార్పొరేషన్ల ఎన్నికలపై భారతీయ జనతా పార్టీ తన పొలిటికల్ ఫోకస్‌ను తీవ్రం చేసింది. గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని మూడు ప్రధాన కార్పొరేషన్లతో పాటు, నార్త్ తెలంగాణకు గుండెకాయ లాంటి గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్‌ను ఈసారి ఎలాగైనా కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్ఠానం పక్కా వ్యూహాన్ని రచిస్తోంది. ఇప్పటికే నితిన్ నవీన్ మూడు రోజుల పాటు పర్యటించి.. . గ్రేటర్ హైదరాబాద్, సైబరాబాద్, మల్కాజ్‌గిరి కార్పొరేషన్ల పరిధిలోని బూత్ ప్రెసిడెంట్లతో, రాష్ట్ర కార్యవర్గంతో జరిపిన కీలక భేటీలలో దీనికి సంబంధించిన ముసాయిదా సిద్ధమైంది. ఇక్కడి సమస్యలను గుర్తించి నేతల మధ్య సయోధ్య ప్రయత్నాలు కూడా పూర్తి చేశారు. ఈ మెగా ఎన్నికల సమరానికి సంబంధించి వ్యూహాల అమలు, నిధులు, వనరుల సమీకరణ పై బీజేపీ అగ్రనాయకత్వం ఒక స్పష్టమైన బ్లూప్రింట్‌ను ఖరారు చేసింది. గత పార్లమెంట్ ఎన్నికల్లో హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో,



వరంగల్ అర్బన్ బెల్ట్‌లో పార్టీకి వచ్చిన భారీ ఓటింగ్ శాతాన్ని క్షేత్రస్థాయిలో సీట్లుగా మార్చుకోవడమే - మిగతా3లో

# మళ్లీ నామినేటెడ్ లొల్లి

**నల్గొండ, జూలై 22:**తెలంగాణలో అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటినా.. కాంగ్రెస్ పార్టీలో నామినేటెడ్ పదవుల భర్తీ వ్యవహారం మాత్రం ఇంకా కొలిక్కి రాలేదు. గద్దెనెక్కిన కొత్తలోనే పదవులు లభిస్తాయని ఆశపడ్డ క్షేత్రస్థాయి నాయకులకు.. ఈ కాలయాపన మింగుడుపడటం లేదు. తాజాగా మరో 37 కార్పొరేషన్ ఛైర్మన్ల పదవీకాలం ముగియడంతో గాంధీభవన్‌లో రాజకీయం మరింత వేడెక్కింది. పాతవారికి రెన్యువల్ ఇస్తారా లేక కొత్త ముఖాలకు అవకాశం కల్పిస్తారా అన్న ఉత్కంఠతో పాటు.. ఈ జాప్యానికి అసలు బాధ్యులెవరనే కోణంలో ఆరోపణలు, ప్రత్యారోపణలు వెల్లువెత్తుతున్నాయి.పదవుల భర్తీలో జరుగుతున్న జాప్యానికి పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ వైఖరే కారణమని పార్టీలోని ఒక వర్గం గట్టిగా భావిస్తోంది. పార్టీ తరఫున ప్రభుత్వంపై సరైన ఒత్తిడి తేవడంలో, నిరంతర ఫాలోఅప్ చేయడంలో నాయకత్వం విఫలమైందన్నది వారి ప్రధాన ఆరోపణ. పదవుల కాలపరిమితి ముగిసి, రెన్యువల్స్‌పై స్పష్టత రావలసిన కీలక సమయంలో అధినేత అందుబాటులో లేకపోవడం వల్లే సమస్య



చిక్కుముడిగా మారిందని గాంధీభవ వర్గాలు గుసగుసలాడుకుంటున్నాయి.అయితే, ఈ విమర్శలను పీసీసీ తీవ్రంగా ఖండిస్తోంది. పదవులు సాధించాక పార్టీని, క్షేత్రస్థాయి శ్రేణులను పట్టించుకోని వారికి మళ్లీ - మిగతా3లో



### ఓటరు పేరు లేకపోతే సంక్షేమ

# పథకాలు అందవు

**సీఎం రేవంత్ రెడ్డి**

**హైదరాబాద్:**ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రయోజనాలు కోల్పోయే ప్రమాదం ఉందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్, సన్నబియ్యం, ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, రూ.500 గ్యాస్ సిలిండర్, విద్యార్థుల ఫీజు రీయింబర్స్మెంట్ వంటి పథకాల కోసం ఓటరు వివరాలు సక్రమంగా ఉండేలా చూసుకోవాలి.ఓటరు జాబితాలో పేరు లేకపోతే, అధికారికంగా ఓటరుగా గుర్తింపు ఉండదు. అందుకే ప్రతి ఒక్కరూ తమ పేరు ఓటరు జాబితాలో ఉందో లేదో తప్పనిసరిగా నిర్ధారించుకోవాలి అని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.

### కాంగ్రెస్ పార్టీలోనే

# త్యాగం ఉంది..

**మహబూబ్ నగర్, జూలై 22:**దేశం కోసం రక్తం చిందించడం, పదవులను త్యాగం చేయడం గాంధీ కుటుంబానికి కొత్తేమీ కాదని తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అంబేద్కర్ అందించిన రాజ్యాంగం సాక్షిగా రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీపై కేంద్ర ప్రభుత్వ, పోలీసుల పాశవిక దాడిని ఖండించారు. నీట్ పేపర్ లీకేజీతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లోనే పేపర్ల అమ్మకాలు సాగుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఢిల్లీలో మంగళవారం నాడు కాంగ్రెస్ ఎంపీలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్టును నిరసిస్తూ తెలంగాణ వ్యాప్తంగా పార్టీ నేతలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. తన సొంత నియోజకవర్గంలో నిరసన కార్యక్రమాలకు సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వం వహించారు. అంబేద్కర్ విగ్రహం వద్ద సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. మోదీ ప్రభుత్వంలో ఏ ఎగ్జామ్ నిర్వహించినా పేపర్ లీకులు అవుతున్నాయని, దాంతో కోట్లాది విద్యార్థుల జీవితాలు కోల్పోతున్నారని పేర్కొన్నారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీల అరెస్ట్ బీజేపీ నియంతృత్వానికి నిదర్శనం



అన్నారు. ప్రజాస్వామ్య పద్ధతిలో నిరసన తెలుపుతున్న వారిని అరెస్టు చేయడం దుర్మార్గం అన్నారు.జంతర్ మంతర్ వేదికగా విద్యార్థులు పోరాడుతుంటే, బాధ్యులపై చర్యలు తీసుకోకుండా విద్యార్థులపై పాశవిక దాడులు చేశారని మండిపడ్డారు. విద్యార్థులకు మద్దతుగా నిలిచి, పార్లమెంటులో ధర్నా చేసిన రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీలపై దాడులు చేసి అరెస్టు చేయడం దారుణమన్నారు. పేపర్ లీకేజీలపై - మిగతా3లో

### జెన్ జీ జపంలో

# గులాబీ..




**హైదరాబాద్, జూలై 22:**తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త సమీకరణాలకు తెరలేస్తోంది. ఇప్పటిదాకా గ్రామీణ ఓటర్లు, రైతాంగ సమస్యలు, ఉచిత విద్యుత్, ధాన్యం కొనుగోళ్ల చుట్టూనే తమ రాజకీయ వ్యూహాలను తిప్పిన దీ=ా, ఇప్పుడు రూట్ మార్చింది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ నాయకత్వంలో యువత, నిరుద్యోగులే లక్ష్యంగా ఒక పక్కా పొలిటికల్ రోడ్‌మ్యాప్‌ను సిద్ధం చేస్తోంది. తాజాగా హైదరాబాద్‌లోని సరూర్ నగర్‌లో నిర్వహించిన 'యువ సంగ్రామ సదస్సు' బీఆర్ఎస్ రాబోయే రాజకీయ కార్యాచరణకు ప్రత్యక్ష నిదర్శనంగా నిలిచింది. ఊహించని స్థాయిలో తరలివచ్చిన యువత, ఉద్యోగ నోటిఫికేషన్లు, జాబ్ క్యాలెండర్ అమలుపై వ్యక్తం చేసిన - మిగతా3లో

### సుప్రీం కోర్టు ముందుకు

# ఢిల్లీ కేసు...


**వీడియోలు చూసే అంత టైమ్ లేదన్న సీజేఐ**

**న్యూఢిల్లీ, జూలై 22:**ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సందర్భంగా పోలీసుల లాఠీఛార్జ్‌కు సంబంధించిన పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరించింది. ఆ వీడియోలు చూసేంత ఓపిక ,తీరిక లేవంటూ తక్షణం విచారణకు అవసరం లేదని సీజేఐ జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యానించారు. సీజేఐ నిర్ణయంపై సోషల్ మీడియాలో తీవ్రంగా చర్చ జరుగుతోంది. ఇదివరకే ఈ పిటిషన్‌పై విచారణకు ఢిల్లీ హైకోర్టు నిరాకరించిందని తెలిసిందే. భారత ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సూర్యకాంత్ వ్యాఖ్యలపై కాక్రోచ్ జనతా పార్టీ ప్రతినిధి సౌరవ్ దాస్ ప్రశ్నలు లేవనెత్తారు. అయితే, సుప్రీంకోర్టు మెన్షనింగ్ సమయంలో వీడియోలు చూసేందుకు టైమ్ లేదని, పిటిషనర్ తమ సమయాన్ని వృథా చేయవద్దని సీజేఐ చెప్పడంపై ఆశ్చర్యం వ్యక్తం చేశారు.



**సుప్రీంకోర్టు వ్యాఖ్యలపై సౌరవ్ దాస్ పోస్ట్ వైరల్**

సుప్రీంకోర్టు విచారణ తర్వాత సౌరవ్ దాస్ చేసిన ఒక పోస్ట్ సోషల్ మీడియా లో వైరల్ అవుతోంది. ఆ పోస్ట్‌లో ఆయన ఏమన్నారంటే.. 'ఇంత పెద్ద పదవుల్లో ఉన్న ఇలాంటి వ్యక్తులు మన ప్రజాస్వామ్యానికి మచ్చగా మారారు. సుప్రీంకోర్టు విద్యార్థుల భవిష్యత్తును పట్టించుకోవడం లేదు. సీజేఐ సూర్యకాంత్ తీరు సరిలేదని అర్థం చేసుకోవాలి. భారత ప్రభుత్వం ఈ విషయంపై ఆయనకు నచ్చజెప్పాలి' అని పోస్ట్ చేశారు.విద్యార్థుల పిటిషన్‌పై తక్షణ విచారణకు సుప్రీంకోర్టు నిరాకరణసుప్రీంకోర్టు ఢిల్లీలో విద్యార్థుల నిరసనల సందర్భంగా జరిగిన పోలీసు చర్యను సవాలు చేస్తూ దాఖలైన పిటిషన్‌పై తక్షణ విచారణకు సంబంధించిన పిటిషన్ ను బుధవారం తిరస్కరించింది. ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్, న్యాయమూర్తులు జస్టిస్ జాయ్మాల్యా బాగ్చి, వి. మోహనతో కూడిన ముగ్గురు సభ్యుల ధర్మాసనం ముందుకు పిటిషన్ వచ్చింది. పిటిషనర్ తరపు న్యాయవాది గురువారం కేసును త్వరగా విచారించాలని అభ్యర్థించారు. నిరసనల సమయంలో - మిగతా3లో

వార్తాతరంగాలు గురువారం 23 జూలై 2026

# సంపాదకీయం

## ప్రైవేట్ వర్శిటీలపై
# తలంటిన సుప్రీం

పెద్ద సంఖ్యలో ఏర్పాటవుతున్న ప్రైవేట్ యూనివర్సిటీల వెనుక ఉన్న అసలు ఉద్దేశాలు.. వాటిని ఏర్పాటు చేస్తున్న సంస్థలు/ వ్యక్తుల అసలు లక్ష్యాలు ఏమిటి..? ఆ యూనివర్సిటీల్లో బోధిస్తున్న వారికి ఉన్న విద్యార్హతలు ఏమిటి అనే దానిపై సర్వోన్నత న్యాయస్థానం దృష్టి సారించింది. అయేషా జైన్ వర్సెస్ యూనియన్ ఆఫ్ ఇండియా కేసు విచారణలో తన దృష్టికి వచ్చిన అనేక ఫిర్యాదులను పరిశీలించిన సుప్రీంకోర్టు దేశవ్యాప్తంగా ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీలకు ఆదేశించింది. ప్రైవేట్ యూనివర్సిటీలు ఏకపక్షంగా వ్యవహరిస్తుండడంతో అసలు వాటి ఏర్పాటు వెనుక ఉన్న ఉద్దేశాలు మొదలు వాటిలో అందుతున్న విద్యా ప్రమాణాల స్థాయి వరకు ప్రతి అంశాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి పూర్తి వివరాలతో అఫిడవిట్లు సమర్పించాలని రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది.సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు రాష్ట్ర ప్రభుత్వం ప్రైవేట్ యూనివర్సిటీల్లో తనిఖీల కోసం కాలేజీయేట్ ఎడ్యుకేషన్ ఛైర్మన్ అధ్యక్షతన ఒక కమిటీని నియమించింది. ఈ కమిటీలో కన్వీనర్‌గా తెలంగాణ ఉన్నత విద్యా మండలి కార్యదర్శి, సభ్య కన్వీనర్‌గా జేఎన్‌టీయూ రిజిస్ట్రార్, సభ్యులుగా పాలమూరు యూనివర్సిటీ రిజిస్ట్రార్, ఉస్మానియా యూనివర్సిటీ చీఫ్ ఫైనాన్స్ అండ్ అకౌంట్స్ ఆఫీసర్, టెక్నికల్ ఎడ్యుకేషన్ విద్యా కమిషనర్ అసిస్టెంట్ డైరెక్టర్ (అకడమిక్-సి)లను నియమించింది. అవసరమైతే ఒక సబ్జెక్ట్ ఎక్స్‌పర్ట్‌ను నియమించుకునే అవకాశం కమిటీకి రాష్ట్ర ప్రభుత్వం కల్పించింది. ఈ కమిటీ రాష్ట్రంలోని ప్రతి ప్రైవేట్ యూనివర్సిటీని సందర్శించి క్షుణ్ణంగా తనిఖీలు చేస్తోంది. సుప్రీంకోర్టు ఆదేశించిన 9 అంశాలపై ఈ కమిటీ తనిఖీలు చేపడుతోంది.ప్రైవేట్ యూనివర్సిటీలకు సంబంధించి 9 అంశాలపై సమగ్ర వివరణ ఇవ్వాలని సుప్రీంకోర్టు ఆదేశించింది. సుప్రీంకోర్టు వివరణ కోరిన అంశాలు... అసలు యూనివర్సిటీ ఎందుకు ఏర్పాటు చేశారు. దాని ఏర్పాటుకు కారణాలు, ఉద్దేశాలు ఏమిటి? యూనివర్సిటీ ఏర్పాటుకు ముందు సాధ్యాసాధ్యాలపై అధ్యయనం చేశారా? స్థాపనకు ముందు ఏమైనా విధానపరమైన పరిశీలన (పాలసీ కన్సిడరేషన్) చేశారా? లేదా? యూనివర్సిటీకి రాష్ట్ర ప్రభుత్వం ఏమైనా భూ కేటాయింపు చేసిందా? యూనివర్సిటీకి కల్పించిన ఇతర ప్రయోజనాలు.. అందుకు విధించిన నిబంధనలు, షరతులు ఏమిటి? యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న సొసైటీ, సంస్థ, వ్యక్తి ధ్యేయం ఏమిటి?. యూనివర్సిటీ మేనేజ్‌మెంట్ కమిటీలో ఉన్న సభ్యులు ఎవరు? ఆ సభ్యులను ఎలా ఎంపిక చేశారు. యూనివర్సిటీని వాస్తవంగా నిర్వహిస్తున్న వ్యక్తి, మేనేజ్‌మెంట్ కమిటీలో సభ్యుల సమగ్ర వివరాలు. విద్యార్థులు యూనివర్సిటీలో చేరడానికి ఏ విధానం అవలంభిస్తున్నారు. ఎంట్రన్స్‌కు సంబంధించిన ప్రమాణాలు, నిబంధనలు, ఆ నిబంధనలు చట్టానికి అనుగుణంగా ఉన్నాయా? లేదా?.. ఎంట్రన్స్‌కు సంబంధించిన విధివిధానాలను రాష్ట్ర ప్రభుత్వం పరిశీలించిందా? ధ్రువీకరించిందా?బోధనా సిబ్బందిని (అకడమిక్ స్టాఫ్) యూనివర్సిటీ ఎలా నియమించింది. వారి ఎంపికను ఏ కమిటీ చేపట్టింది. సిబ్బంది నియామకం యూజీసీ నిబంధనలకు లోబడే చేపట్టారా? ఆ నియామక ప్రక్రియను రాష్ట్ర ప్రభుత్వం ధ్రువీకరించిందా..?రాష్ట్రంలో ఇతర విద్యా సంస్థలు, యూనివర్సిటీలకు విధించిన నిబంధనలు, షరతులను ఈ యూనివర్సిటీలు కచ్చితంగా పాటిస్తున్నాయని నిర్ధరించడానికి ప్రభుత్వం తనిఖీ బృందాన్ని ఏర్పాటు చేసిందా? చేస్తే ఆ బృందం తనిఖీలు (ఇన్‌స్పెక్షన్లు) నిర్వహిస్తుందా? తరచూ తనిఖీలు చేస్తున్నాందా? నిబంధనల అమలును తనిఖీ బృందం పర్యవేక్షిస్తుందా? ఏవైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? నిబంధనలు ఉల్లంఘిస్తే ఏమైనా చర్యలు తీసుకున్నారా? ప్రభుత్వం తరపు నుంచి ఏవైనా మినహాయింపులు ఇచ్చారా?'లాభాపేక్ష లేని, నష్టం లేని' (నో ప్రాఫిట్, నో లాస్) ప్రాతిపదికన పని చేస్తున్నామని ప్రకటించుకున్న యూనివర్సిటీలు నిజంగా అలానే పని చేస్తున్నాయా? ప్రభుత్వం దానిని ఏ అధికారంతో అనుమతించింది. యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులకు చెల్లించే వేతనాలు, ఇతర ఖర్చులు, సంపాదించిన ఆస్తులతో సహా ఇతర అంశాలకు యూనివర్సిటీల నిధులు మళ్లించలేదని ఎలా నిర్ధారించారు? ఆయా యూనివర్సిటీల ఖాతాలను ఖాతాలను ఆడిట్ చేశారా? నిధుల మళ్లింపుపై ఏవైనా పరిశీలన చేశారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వ్యక్తి, ఆయన కుటుంబ సభ్యులకు చేసిన చెల్లింపులను నిశితంగా పరిశీలించారా? యూనివర్సిటీ ఏర్పాటు చేసిన వారు, ఆయన కుటుంబ సభ్యులు సంపాదించిన ఆస్తులను పరిశీలించారా? ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘనలను గుర్తించారా? గుర్తిస్తే తీసుకున్న చర్యలు ఏమిటి?విద్యార్థులతో పాటు బోధనా సిబ్బంది ఫిర్యాదుల పరిష్కారానికి ఏదైనా వ్యవస్థ సదరు యూనివర్సిటీలో ఉందా? ఉంటే అవి పని చేస్తున్నాయా? ఫిర్యాదుల పరిష్కార కమిటీల కూర్పు ఎలా ఉంది. అప్పీలేట్ చేసుకునే అవకాశం ఉందా? ఇప్పటి వకు ఏవైనా ఫిర్యాదులు అందాయా? అందితే వాటిని పరిష్కరించారా.? యూనివర్సిటీలు చట్టప్రకారం నిర్దేశించిన కనీస వేతనాలను అకడమిక్ స్టాఫ్‌కు చెల్లిస్తున్నాయా? యూజీసీ నిబంధనల అమలును ధ్రువీకరించారా? సిబ్బంది వేతనాల రికార్డులను పరిశీలించారా? ఈ క్రమంలో ఎక్కడైనా నిబంధనల ఉల్లంఘన గుర్తించారా? అలా గుర్తిస్తే ఏమైనా చర్య తీసుకున్నారా?సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు తనిఖీ బృందం రాష్ట్రంలోని ప్రైవేట్ యూనివర్సిటీల్లో ఆయా అంశాలను తనిఖీ చేసి ఆ వివరాలతో సమగ్ర అఫిడవిట్ రూపొందిస్తోంది. ఆ అఫిడవిట్‌ను రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టుకు సమర్పించనుంది. అఫిడవిట్ సమర్పణ అనంతరం సుప్రీంకోర్టు ఉత్తర్వుల మేరకు రాష్ట్ర ప్రభుత్వం తదుపరి కార్యాచరణ చేపట్టనుంది. అలాగే తనిఖీ బృందం ఈ 9 అంశాలతో పాటు సంబంధిత ఇతర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించి నివేదిక రూపొందించనుంది.

## వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి
# పొన్నం వరుణ యాగం



**కొత్తకొండ:**రాష్ట్రం లో సమృద్ధి వర్షాలు కురవాలని కొత్తకొండ భద్రకాళి సమేత శ్రీ వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం ప్రభాకర్ వరుణ యాగం , యజ్ఞ యాగాలు నిర్వహించారు.ఎల్ నినో పోయి రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి ,పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారికి 108 కలషాలతో అభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో,సర్పంచ్ లు ,మార్కెట్ కమిటీ చైర్మన్ లు కాంగ్రెస్ పార్టీ ముఖ్య నేతలు ,కార్యకర్తలు పాల్గొన్నారు.మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ కాకతీయుల కాలం నాటి భద్రకాళి సమేత కొత్తకొండ వీరభద్రస్వామి మహిమ గల దేవుడు.. ఈ ప్రాంత ప్రజలకు విశ్వాసం కలిగిన భగవంతుడు.. ఇక్కడ వరుణయగం చేయడం వల్ల ఈ ప్రాంతమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారికి 108 కలశలతో అభిషేకాలు చేయడం జరిగింది. స్వామి వారికి యజ్ఞ యాగాలు చేయడం జరిగింది.. ఎల్ నినో పరిస్థితుల్లో వర్షాలు పడవని శాస్త్రవేత్తలు చెబుతున్న సమాజం - మిగతా3లో

## అదనపు ధాన్యం కొనుగోలుకు
# గ్రీన్ సిగ్నల్...

**రబీకి సంబంధించి అదనంగా 8 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోళ్లకు ఆమోదం**

**సేకరించే ధాన్యం 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంపు**

**ప్రధాని మోదీకి కృతజ్ఞత తెలిపిన కేంద్రమంత్రులు**



తెలంగాణ రైతులకు కేంద్ర ప్రభుత్వం తీపి కబురు అందించింది. రాష్ట్రంలో అదనపు పరిమాణంలో వరి ధాన్యాన్ని సేకరించేందుకు కేంద్రం ప్రభుత్వం పచ్చజెండా ఊపింది. రబీ సీజన్‌కు సంబంధించి అదనంగా మరో 8 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్రం ఆమోదం తెలిపింది. సవరించిన అంచనాల ప్రకారం, - మిగతా3లో

## బీజేపీ కార్యాలయం వద్ద
# తీవ్ర ఉద్రిక్తత..



**రామచందర్ రావు అరెస్ట్**

**హైదరాబాద్, జులై 22 :** గాంధీభవన్ ముట్టడికి బీజేపీ పిలుపు ఇచ్చింది. ఈ నేపథ్యంలో తెలంగాణ బీజేపీ అధ్యక్షుడు రామచందర్ రావు, ఎమ్మెల్యే రాకేశ్‌రెడ్డిని - మిగతా3లో

# వరుస తప్పులతో ఉదయ్ కృష్ణారెడ్డి

**ఒంగోలు, హైదరాబాద్, జూలై 22:**ఎంతోమంది ఐఏఎస్, ఐపీఎస్ కాంపిటీటర్లకు ఆదర్శంగా నిలిచి, శ్రమించి సాధించిన విజయాన్ని ఒక క్రమశిక్షణతో ముందుకు తీసుకెళ్లాల్సిన ఒక ఐపీఎస్ ట్రైనీ అధికారి.. వ్యక్తిగత ప్రవర్తనా లోపాలు, విలువలేని నిర్ణయాలతో తన చేజేతులా కెరీర్‌ను నాశనం చేసుకున్న ఆశ్చర్యపరుస్తోంది. ట్రైనీ ఐపీఎస్ అధికారి ఉదయ్ కృష్ణారెడ్డి వ్యవహారంలో వెలుగు చూసిన వరుస పరిణామాలు, సహ-ట్రైనీతో వివాదం ,ఆ తర్వాత చోటుచేసుకున్న డ్రామాలు ఆయన తీవ్రమైన నైతిక పతనానికి నిదర్శనంగా నిలిచాయి. ఉన్నతమైన స్థానానికి చేరుకున్న తొలి మెట్టులోనే నైతికంగా దృఢంగా నిలబడాల్సింది పోయి, ప్రవర్తనా నియమావళిని విస్మరించడం వల్లనే ఈ పరిణామాలు పీకల మీదకు వచ్చాయి.తోటి వివాహిత ట్రైనీ ఐపీఎస్ అధికారితో ఉన్న వ్యక్తిగత సంబంధం బెడిసికొట్టడం, దానిపై పోలీస్ స్టేషన్ మెట్లు ఎక్కేంతగా విభేదాలు రావడం ఒక ఎత్తయితే.. ఆ తర్వాత ఆయన ప్రదర్శించిన వైఖరి మరింత ఆశ్చర్యానికి గురిచేసింది. సోషల్ మీడియా వేదికగా వ్యక్తిగత విషయాలను బహిర్గతం చేయడం, లీగల్ నోటీసులకు విరుద్ధంగా వ్యవహరించడం , సింపతీ పొందడానికి ఆత్మహత్యాయత్నం నాటకాలు ఆడటం వంటి చర్యలు సర్వీస్ నిబంధనలకు సంపూర్ణంగా విరుద్ధం. ఇద్దరు వ్యక్తుల మధ్య పరస్పరం మాట్లాడుకుని సర్దుబాటు చేసుకోవాల్సిన లేదా చట్టబద్ధంగా పరిష్కరించుకోవాల్సిన సమస్యను రోడ్డున పడేసి, రచ్చ చేసుకోవడం ద్వారా ఉదయ్ కృష్ణారెడ్డి తన ప్రొఫెషనలిజాన్ని గాలికి వదిలేశారనే విమర్శలు ఎదుర్కొంటున్నారు.భారత సివిల్ సర్వీసెస్‌లో పనిచేసే అధికారులకు నైతికత , ఆత్మనిగ్రహం, భావోద్వేగ నియంత్రణ అత్యంత కీలకమైన అంశాలు. బాధ్యతాయుతమైన ఐపీఎస్ అధికారిగా దేశానికి సేవ చేయాల్సిన వ్యక్తి, ట్రైనింగ్ దశలోనే ఇలాంటి తీవ్రమైన ఆరోపణలు, నైతిక లోపాలు ఎదుర్కొని కేంద్ర హోంశాఖ ద్వారా సస్పెన్షన్‌కు గురికావడం ఒక రకంగా వ్యవస్థాత్మక వైఫల్యాన్ని కూడా ఎత్తిచూపుతోంది.విజయం నెత్తికెక్కించుకోకుండా, తన లక్ష్యాన్ని, రాజ్యాంగ బద్ధమైన బాధ్యతలను నిరంతరం గుర్తు చేసుకుంటూ ముందుకు సాగాల్సిన ఉదయ్ కృష్ణారెడ్డి.. తప్పు మీద తప్పు చేస్తూ తన కెరీర్‌ను రిస్కులో పెట్టుకున్నారుఇప్పుడు ప్రభుత్వం, కేంద్ర హోంశాఖ తీసుకున్న కఠిన చర్యల వల్ల ఆయనకు తన తప్పులను దిద్దుకునే అవకాశం కూడా లేకుండా పోయింది.

## కరీంనగర్‌లో దొంగల బీభత్సం..
# కుటుంబాన్ని బంధించి భారీ దోపిడీ


**కరీంనగర్‌లో భారీ దోపిడీకి పాల్పడిన సాయుధ ముఠా**

**ఒక ఇంట్లోకి చొరబడి 66 తులాల బంగారం, రూ.21 లక్షల నగదు అపహరణ**

**కుటుంబ సభ్యులను కత్తులు, రివాల్వర్లతో బెదిరించి దాడి చేసిన దుండగులు**

**దొంగలు ఉత్తరాది యాసతో హిందీలో మాట్లాడారని బాధితుల ఫిర్యాదు**

**మూడు నెలల క్రితం పీఎంజే జ్యువెలరీ షాపులో ఇదే తరహాలో దోపిడీ**





తెలంగాణలోని కరీంనగర్ పట్టణంలో మరోసారి భారీ దోపిడీ జరిగింది. నిన్న రాత్రి భగత్ నగర్ ప్రాంతంలో ఓ ఇంట్లోకి చొరబడిన సాయుధ ముఠా, కుటుంబ సభ్యులను కత్తులు, రివాల్వర్లతో బెదిరించి 66 తులాల బంగారం, నగదు, ఇతర విలువైన వస్తువులను దోచుకెళ్లింది. ఈ ఘటన పట్టణంలో తీవ్ర కలకలం రేపింది. పోలీసుల కథనం ప్రకారం.. సుమారు 8 మంది సభ్యులున్న ముసుగు ముఠా ఈ దోపిడీకి పాల్పడింది. ఇంటి యజమాని అజ్మత్ అలీ రాత్రి పడుకునే ముందు లైట్లు ఆర్పడానికి మొదటి అంతస్తు నుంచి కిందకు వచ్చినప్పుడు దుండగులు అతడిని పట్టుకున్నారు. నోటికి టేపు వేసి, ఇంట్లోకి తీసుకెళ్లి తీవ్రంగా కొట్టారు. అనంతరం అజ్మత్ అలీ భార్య, ఇద్దరు కుమార్తెలపై కూడా దాడి చేశారు. ఎవరైనా కేకలు వేస్తే చంపేస్తామని కత్తులు, రివాల్వర్లతో బెదిరించారు. కుటుంబ సభ్యులందరినీ తాళ్లతో కట్టేసి, 66 తులాల బంగారం, రూ. 21 లక్షల నగదు, 10 తులాల వెండిని దోచుకున్నారు. అనంతరం బాధితులందరినీ ఒకే గదిలో బంధించి బయట నుంచి తాళం వేశారు. పోలీసులకు సమాచారం ఇవ్వకుండా ఉండేందుకు వారి మొబైల్ ఫోన్లను కూడా లాక్కున్నారు. అంతేకాకుండా కింద పార్క్ చేసి ఉన్న రెండు మోటార్‌బైక్‌లను కూడా తీసుకుని వేములవాడ బైపాస్ మీదుగా పరారైనట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. దొంగలు ముసుగులు ధరించి ఉన్నారని, ఉత్తరాది యాసతో హిందీలో మాట్లాడుతున్నారని బాధితులు పోలీసులకు తెలిపారు. ఇంటి యజమాని దినచర్య, ఇంట్లో బంగారం, నగదు ఉన్నాయనే కచ్చితమైన సమాచారంతోనే వారు ఈ దోపిడీకి పాల్పడినట్లు తెలుస్తోంది. పోలీసులు కేసు నమోదు చేసుకుని, ఆ ప్రాంతంలోని సీసీటీవీ ఫుటేజీలను పరిశీలిస్తున్నారు. కాగా, కరీంనగర్‌లో మూడు నెలల వ్యవధిలో ఇది రెండో భారీ దోపిడీ కావడం గమనార్హం. మే 3న పీఎంజే జ్యువెలరీ షాపులో పట్టపగలే దోపిడీ జరిగింది. ఆ ఘటనలో దుండగులు కాల్పులు జరపగా.. నలుగురు ఉద్యోగులు గాయపడ్డారు. అప్పట్లో 161 తులాల బంగారం, 112 క్యారెట్ల వజ్రాలను ఎత్తుకెళ్లారు. ఆ కేసులో బీహార్‌కు చెందిన సుబోధ్ సింగ్ గ్యాంగ్ ప్రమేయం ఉన్నట్లు పోలీసులు గుర్తించి, కొందరిని అరెస్ట్ చేశారు. ఇప్పుడు జరిగిన ఘటనతో స్థానిక ప్రజలు భయాందోళనలకు గురవుతున్నారు.

## పాక్ క్రికెటర్లకు కొత్త రూల్..
# ఇకపై 'పాడెల్' ఆడాల్సిందే!

పాకిస్థాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) తమ ఆటగాళ్ల ఫిట్‌నెస్, ఫీల్డింగ్ ప్రమాణాలను పెంచేందుకు ఓ వినూత్న నిర్ణయం తీసుకుంది. 'పాడెల్' అనే క్రీడను లాహోర్‌లోని జాతీయ క్రికెట్ అకాడమీ (ఎన్‌సీఏ)లో శిక్షణలో భాగంగా తప్పనిసరి చేసింది. ఈ కొత్త నిబంధన ప్రకారం అకాడమీలో శిక్షణ పొందే క్రికెటర్లు రోజు విడిచి రోజు 40 నిమిషాల పాటు పాడెల్ ఆడాల్సి ఉంటుంది. ఈ క్రీడ ద్వారా ఆటగాళ్లలో చురుకుదనం, రిఫ్లెక్స్‌లు, ఫీల్డింగ్‌కు అవసరమైన కదలికలు మెరుగవుతాయని పీసీబీ భావిస్తోంది. ఈ నిర్ణయంపై పీసీబీ సీనియర్ సెలెక్టర్, హై-పర్‌ఫార్మెన్స్ డైరెక్టర్ ఆకిబ్ జావెద్ మాట్లాడుతూ.. సుదీర్ఘ శిక్షణా శిబిరాల్లో ఈ నిబంధనను కచ్చితంగా అమలు చేస్తామని స్పష్టం చేశాడు. "మా ఆటగాళ్లలో చాలామంది ఇప్పటికే పాడెల్ ఆడుతున్నారు. కానీ, వారి నగరాల్లో పరిమిత సంఖ్యలో ఉన్న కోర్టుల కోసం చాలా దూరం ప్రయాణించాల్సి వస్తోంది. అందుకే మేమే ఇప్పుడు ఎన్‌సీఏలో ప్రత్యేకంగా ఒక పాడెల్ కోర్టును నిర్మించాం" అని తెలిపాడు. ఆటగాళ్లు ఇప్పుడు తమ క్రికెట్ శిక్షణతో పాటే ఈ సదుపాయాన్ని ఉపయోగించుకోవచ్చని వివరించాడు.



టెన్నిస్, స్క్వాష్ క్రీడల అంశాలు కలగలిపి ఉండే పాడెల్, చిన్న కోర్టులో ఆడతారు. అయితే, దీనికి ఎంతో శారీరక శ్రమ, ఓర్పు అవసరం. ఆడటానికి సరదాగా ఉంటూనే, ఫిట్‌నెస్‌కు ఇది ఎంతగానో ఉపయోగపడుతుందని ఆకిబ్ జావెద్ అన్నాడు. కేవలం పాడెల్‌కే పరిమితం కాకుండా అకాడమీని మరింత అభివృద్ధి చేసే ప్రణాళికలు ఉన్నాయని తెలిపాడు. ఇందులో భాగంగా ఆటగాళ్ల కోసం బాస్కెట్‌బాల్ కోర్టులు, స్నూకర్ వంటి ఇతర ఇండోర్ గేమ్స్ కోసం ప్రత్యేక హాల్ నిర్మించనున్నట్లు వెల్లడించాడు. ఎన్‌సీఏను క్రికెటర్లకు ఒక 'రెండో ఇల్లుగా' మార్చడమే తమ లక్ష్యమని, ఇక్కడ వారి ఆట నైపుణ్యాలతో పాటు ఫిట్‌నెస్ స్థాయిలను కూడా మెరుగుపరచుకోవాలని ఆకాంక్షించాడు. అకాడమీని ఆటగాళ్లకు మరింత ఫలవంతంగా మార్చే ప్రణాళికలో భాగంగా, ఇప్పటికే ఒక ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) బౌలింగ్ మెషీన్‌ను కూడా ఏర్పాటు చేశామని ఆకిబ్ జావెద్ గుర్తుచేశాడు.

# రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ డ్రామాలే: బండి సంజయ్

**వైఫల్యాల నుంచి ప్రజల దృష్టి మళ్లించేందుకు రేవంత్ ప్రభుత్వం డ్రామాలు ఆడుతోందన్న సంజయ్**

**రాహుల్ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం బీజేపీకే లాభమని వ్యాఖ్య**

**రాష్ట్రంలో ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన**



నీట్ వివాదం, ఆరు గ్యారంటీల అమలులో విఫలమైన తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల దృష్టిని మళ్లించేందుకే ఆందోళన డ్రామాలకు తెరదీసిందని కేంద్ర మంత్రి బండి సంజయ్ తీవ్రంగా ఆరోపించారు. రాహుల్ గాంధీ ప్రతిపక్ష నేతగా ఉన్నంత కాలం అది బీజేపీకే లాభమని, ఆయన తమ పార్టీకి బ్రాండ్ అంబాసిడర్ అని ఎద్దేవా చేశారు. ప్రధాని నివాసం వద్ద శాంతిభద్రతలకు విఘాతం కలిగించినందుకే పోలీసులు నిరసనకారులను అదుపులోకి తీసుకున్నారని, నీట్ అంశంపై కేంద్రం పార్లమెంట్‌లో చర్చకు సిద్ధంగా ఉందని తెలిపారు. అలాగే, రాహుల్ కాబోయే ప్రధాని అని రేవంత్ రెడ్డి అనడం పెద్ద జోక్ అని కొట్టిపారేశారు. ఢిల్లీలో రాహుల్ గాంధీ, తెలంగాణలో రేవంత్ రెడ్డి చేపట్టిన ధర్నాలన్నీ కేవలం రాజకీయ నాటకాలేనని బండి సంజయ్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌ను ప్రజలు ప్రతిపక్షంగా కూడా చూడటం లేదని, సీజేపీతో పోటీ పడేందుకే ఈ తరహా నిరసనలు చేస్తున్నారని ఎద్దేవా చేశారు. మరోవైపు, తెలంగాణలో సాగునీరు లేక పంట పొలాలు ఎండిపోతుంటే, ఎరువులు అందక రైతులు అల్లాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరసనలు మాని వెంటనే రైతులకు నీరందించి, ప్రజల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేశారు.

# వరంగల్ విమానాశ్రయానికి రూ.497 కోట్లు...




**వరంగల్, జూలై 22:**తెలంగాణలోని వరంగల్ మామ్నూర్ విమానాశ్రయ అభివృద్ధికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. మామునూరు ఎయిర్‌పోర్టును రూ.496.86 కోట్ల వ్యయంతో అభివృద్ధి చేసేందుకు ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా ఆమోదం తెలిపింది. ఈ ప్రాజెక్టులో భాగంగా రన్‌వే, అప్రాన్, ట్యాక్సీవే మరియు బౌండరీ వాల్ నిర్మాణం వంటి మౌలిక వసతుల పనుల కోసం ప్రాథమిక టెండర్లను కూడా ఏఏఐ విడుదల చేసింది. మామ్నూర్ విమానాశ్రయ నిర్మాణ పనులు భూసేకరణ, అవసరమైన అనుమతుల ప్రక్రియ పూర్తయిన తర్వాతే వేగవంతం కానున్నాయి. మామునూరు ఎయిర్‌పోర్టు ప్రారంభమయ్యే సమయం పూర్తిగా భూసేకరణ ప్రక్రియ పూర్తయ్యే సమయంపైనే ఆధారపడి ఉంటుందని కేంద్ర పౌర విమానయాన శాఖ స్పష్టం చేసింది. రాజ్యసభలో అడిగిన ఒక ప్రశ్నకు లిఖితపూర్వకంగా సమాధానమిస్తూ కేంద్రం ఈ వివరాలను వెల్లడించింది. వరంగల్ ఎయిర్ పోర్ట్ అభివృద్ధికి ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా రూ.496.86 కోట్ల అంచనాతో అనుమతులు మంజూరు చేసినట్లు కేంద్ర పౌర విమానయానశాఖ సహాయమంత్రి మురళీధర్ మొహోల్ తెలిపారు. రాజ్యసభలో కాంగ్రెస్ సభ్యులు వేం నరేందర్‌రెడ్డి, అనిల్‌కుమార్ యాదవ్‌లు అడిగిన ప్రశ్నలకు ఈ సమాధానం ఇచ్చారు. ఎయిర్ పోర్ట్ నిర్మాణం పూర్తయ్యే సమయం అనేది భూసేకరణ, చట్టబద్ధమైన అనుమతులపై ఆధారపడి ఉంటుందన్నారు. ఉడాన్ స్కీమ్ కింద తెలంగాణ నుంచి ఇప్పటివరకు 58 విమాన మార్గాలు అందుబాటులోకి వచ్చాయని తెలిపారు. ఆదిలాబాద్ ఎయిర్‌పోర్టుకు సంబంధించి టెక్నో-ఎకనామిక్ ఫీజిబిలిటీ అధ్యయనాన్ని ఏఏఐ ఇప్పటికే పూర్తి చేసి, అక్కడ అవసరమయ్యే భూమి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపింది.రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలపై స్పందించారు.. ఆదిలాబాద్ ఎయిర్ పోర్ట్ ఉమ్మడిగా ఉపయోగించుకోవడానికి ఉన్న అవకాశాలపై ఏఏఐ అధ్యయనం చేసి, అవసరమైన భూమి వివరాలను రాష్ట్ర ప్రభుత్వానికి పంపినట్లు మంత్రి తెలిపారు. పెద్దపల్లిలో ప్రీ-ఫీజిబిలిటీ నివేదికను ఫిబ్రవరిలోనే సమర్పించినట్లు చెప్పారు. అయితే, భద్రాద్రి కొత్తగూడెంలోని రామవరం, చెంచుపల్లి, సుజాతనగర్ పరిధిలోని స్థలాల్లో ఏఏఐ విచారణ జరపగా, అక్కడ ఉన్న కొండలు, రైల్వే లైన్ల కారణంగా విమానాశ్రయ నిర్మాణం సాధ్యం కాదని తేల్చిచెప్పినట్లు వివరించారు.తెలంగాణలో కొత్తగా ఎలాంటి మెట్రో రైలు ప్రాజెక్టులకూ కేంద్ర ప్రభుత్వం అనుమతి ఇవ్వలేదని కేంద్ర పట్టణాభివృద్ధి శాఖ మంత్రి మనోహర్‌లాల్ ఖట్టర్ రాజ్యసభలో బీజేపీ ఎంపీ ఆర్.కృష్ణయ్య ప్రశ్నకు సమాధానంగా తెలిపారు. హైదరాబాద్ మెట్రో రైలు ఫస్ట్ ఫేజ్ రాష్ట్ర ప్రభుత్వం పీపీపీ విధానంలో అమలు చేసిందని, ఇప్పటివరకు ఈ ప్రాజెక్టుకు వయబిలిటీ గ్యాప్ ఫండ్ కింద కేంద్ర ఆర్థిక శాఖ రూ.1,204 కోట్లు విడుదల చేసిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ప్రస్తుతం ఎలాంటి మెట్రో ప్రాజెక్టూ అమల్లో లేదని స్పష్టం చేశారు.

# కాంగ్రెస్ పార్టీలోనే త్యాగం ఉంది..

- మొదటి పేజీ తరువాయి

జంతర్ మంతర్ వద్ద ప్రశ్నించిన విద్యార్థుల తలలు పగలగొట్టారని, బాధ్యుడైన ధర్మేంద్ర ప్రధాన్‌ను బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేశారు. శాంతియుతంగా నిరసన తెలిపిన రాహుల్ గాంధీపై పోలీసులతో దాడి చేయించారని మండిపడ్డారు. యువత కోసం మోదీని గద్దె దించే వరకు కాంగ్రెస్ పోరాడుతుందని స్పష్టం చేశారు. 2019 ఇంటర్ ఫలితాల గోల్‌మాల్‌కు కేటీఆర్ బినామీ సంస్థ 'గ్లోబరీనా'నే కారణమని, అది విద్యార్థుల ప్రాణాలను బలిగొందని సీఎం రేవంత్ రెడ్డి ఆరోపించారు. ఆ రోజే దానిపై చర్యలు తీసుకుంటే నీట్, సీబీఎస్ఈ పేపర్ లీకేజీలు జరిగేవి కావన్నారు. ఢిల్లీ బీజేపీ నేతలతో మాట్లాడి కేటీఆర్ ఆ సంస్థకు కాంట్రాక్టులు ఇప్పించారని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేస్తుంటే రక్తం కూడా వచ్చిందని రేవంత్ రెడ్డి గుర్తుచేశారు. యువత పక్షాన, విద్యార్థులకు అండగా నిలిచేందుకు శాంతియుతంగా నిరసన తెలిపినా కేంద్రం అడ్డుకుంటుందని విమర్శించారు. పేపర్ లీక్ బాధ్యులపై చర్యలు తీసుకోని కేంద్ర ప్రభుత్వం, బాధితులైన విద్యార్థులపై మాత్రం లాఠీఛార్జ్ చేయడం దారుణమన్నారు. కేంద్రం చేసిన తప్పిదాలను రాహుల్ గాంధీ ప్రశ్నిస్తున్నారని, ప్రజల పక్షాన కాంగ్రెస్ పోరాడుతోందని దేశం మొత్తం గమనిస్తుందన్నారు. కానీ మోదీ ప్రభుత్వం మాత్రం యువత జీవితాలను గాలికొదిలేసి, కోట్ల రూపాయలు క్యాష్ చేసుకుందని మండిపడ్డారు. కాంగ్రెస్ శ్రేణులు భారీగా తరలివచ్చి, నిరసనను విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

నన్ను దెబ్బతీసేందుకు బీజేపీ, బీఆర్ఎస్ చేతులు కలిపాయి:







రేవంత్ రెడ్డి

కొడంగల్: తెలంగాణలో గత బీఆర్ఎస్ ప్రభుత్వం బీజేపీ, కేంద్రంలోని బీజేపీ తప్పిదాలను నిలదీస్తున్నందుకే ఆ రెండు పార్టీలు కలిసి తనపై కుట్రలు పన్నుతున్నాయని సీఎం రేవంత్ రెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. ఆ పార్టీలు సిద్ధాంతపరంగా వేరైనా, కాంగ్రెస్‌ను దెబ్బతీయడమే వారి ప్రధాన లక్ష్యమని.. తన ఓటమి కోసం కలిసి పనిచేస్తున్నాయని వ్యాఖ్యానించారు. ఓటరు జాబితా సమగ్ర సవరణపై కొడంగల్‌లో బుధవారం ఉదయం బిఎల్‌ఏలతో నిర్వహించిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. పేదల సంక్షేమం కోసం కాంగ్రెస్ ప్రభుత్వం రాత్రింబవళ్లు శ్రమిస్తున్నామని, కొడంగల్‌లో నేరుగా ఎదుర్కొనే ధైర్యం లేక కాంగ్రెస్‌కు మద్దతుగా ఉండే ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాల ఓట్లను జాబితా నుంచి తొలగించేందుకు బీజేపీ, బీఆర్ఎస్ యత్నిస్తున్నాయని ఆరోపించారు. ఓటు లేని వ్యక్తి చనిపోయిన శవంతో సమానమంటూ సంచలన వ్యాఖ్యలు చేశారు. ఓటు విలువ గుర్తించి రాష్ట్ర ప్రజలు ప్రతి ఒక్కరూ తమ ఓటును కాపాడుకోవాలని సూచించారు.ప్రస్తుతం కొడంగల్ నియోజకవర్గంలో 78 శాతం ఓటర్ల నమోదు పూర్తయిందని, మిగిలిన 22 శాతం మంది నమోదును బిఎల్‌ఏలు సమగ్ర ఇంటింటి సర్వే (ూ×=) ద్వారా త్వరగా పూర్తి చేయాలని సీఎం రేవంత్ రెడ్డి సూచించారు. ఓటరు జాబితాలో పేరు లేకపోతే ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందవని, అర్హులైన ప్రతి ఒక్కరి ఓటును కాపాడాల్సిన బాధ్యత కార్యకర్తలపై ఉందన్నారు. ఈ నెలాఖరు నాటికి 100 శాతం ఎస్ఐఆర్ పూర్తి చేసి, తనపై కుట్రలు చేసేవారికి తగిన బుద్ధి చెప్పాలని రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు.

# జెన్ జీ జపంలో గులాబీ..

- మొదటి పేజీ తరువాయి

నిరసన ప్రభుత్వంపై ఎంతటి అసంతృప్తి ఉందో స్పష్టం చేసింది. ఈ జనాగ్రహాన్ని క్యాచ్ చేస్తూ, నిరుద్యోగ సమస్యననే రాబోయే రోజుల్లో తమ ప్రధాన రాజకీయ అస్త్రంగా మార్చుకోవాలని బీఆర్ఎస్ డిసైడ్ అయింది.ఈ వ్యూహంలో అత్యంత ఆసక్తికరమైన అంశం... జాతీయ, అంతర్జాతీయ పరిణామాలను స్థానిక రాజకీయాలకు కేటీఆర్ జోడించిన తీరు! ఇటీవల నేపాల్‌లో యువత చేపట్టిన 'జెన్ జీ మూవ్‌మెంట్' సంచలనం సృష్టించిన సంగతి తెలిసిందే. సరిగ్గా ఇదే పాయింట్‌ను కేటీఆర్ తన డిజిటల్ వ్యూహంలో భాగం చేసుకున్నారు. పది నెలల క్రితం తాను చేసిన ఒక ట్వీట్‌ను రీట్వీట్ చేస్తూ "ప్రభుత్వాలు జెన్ జీ, యువత ఆకాంక్షలను నిర్లక్ష్యం చేస్తే పరిణామాలు ఎలా ఉంటాయో ప్రపంచ పరిణామాలే నిదర్శనం" అని పేర్కొన్నారు. నిరుద్యోగ తిరుగుబాటును తాను ముందే ఊహించాననే చర్చకు ఇది గట్టి పునాది వేసింది.బీఆర్ఎస్ కొత్త స్ట్రాటజీ వెనుక కొన్ని ముఖ్యమైన అంశాలున్నాయి. కేవలం పల్లెలు, రైతులకే పరిమితం కాకుండా పట్టణాల్లోని గ్రాడ్యుయేట్లు, విద్యార్థులు, ఉద్యోగార్థులను తమ వైపు తిప్పుకునే స్కెచ్ ఉంది. గ్రూప్ ఎగ్జామ్స్ రద్దు, నోటిఫికేషన్ల లీకేజీలు, నియామకాల జాప్యం వంటి అంశాలపై నిరుద్యోగుల్లో ఉన్న ఆక్రోశానికి నాయకత్వం వహించడం ద్వారా వాళ్లకు తాము అండగా ఉన్నామనే భరోసా కల్పిస్తున్నారు. సోషల్ మీడియాలో నిమిషాల్లో ట్రెండ్స్ మార్చే తాజా తరం మద్దతు కూడగట్టడం ద్వారా క్షేత్రస్థాయిలో పెను మార్పులు తీసుకురావాలనేది దీని వెనుక ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది.రాబోయే రోజుల్లో ప్రతి జిల్లా కేంద్రంలో నిరుద్యోగ నిరసనలు, యువజన సదస్సులు నిర్వహించేందుకు బీఆర్ఎస్ బ్లూప్రింట్ సిద్ధం చేస్తోంది. గతంలో సాధించిన రైతాంగ పోరాట అనుభవానికి, ఇప్పుడు యువత ఉద్రేకాలను జతచేసి భవిష్యత్తులో ప్రభుత్వంపై తీవ్రమైన ఒత్తిడి పెంచడమే కేటీఆర్ ప్రధాన లక్ష్యం. అయితే, కేవలం అధికార పక్షాన్ని విమర్శించడమే కాకుండా, తాము మళ్లీ వస్తే యువత సమస్యలకు ఎలాంటి పరిష్కారం చూపుతామో నమ్మించడమే బీఆర్ఎస్ ముందున్న అసలైన సవాలు. మరి కేటీఆర్ ప్రయోగించిన ఈ జెన్ జీ కార్డ్ ఏ స్థాయిలో వర్కవుట్ అవుతుందో, గులాబీ దళానికి పూర్వవైభవం తెచ్చిపెడుతుందో లేదో వేచి చూడాల్సిందే!

# బీజేపీ నేతలకు గ్రేటర్ ఎన్నికలే మొదటి టాస్క్...

- మొదటి పేజీ తరువాయి

ఈ సమావేశం ప్రధాన ఉద్దేశం. జీహెచ్ఎంసీ పరిధిలో కేవలం సోషల్ మీడియా ప్రచారాలకే పరిమితం కాకుండా, ప్రతి డివిజన్‌లోనూ బలమైన ఆర్థిక, అంగబలం ఉన్న అభ్యర్థులను ఇప్పుడే గుర్తించి వారికి రూట్ మ్యాప్ ఇవ్వాలని, ఎన్నికల ఖర్చులకు వెనకాడకుండా వనరులను ముందే సర్దాలని ఈ కీలక భేటీలో నిర్ణయించారు.బీజేపీ లీడర్‌షిప్ ఇప్పటికే గ్రేటర్ హైదరాబాద్, వరంగల్ కార్పొరేషన్ల పరిధిలో నిశ్శబ్దంగా అంతర్గత సర్వేలు చేయించింది. సిట్టింగ్ కార్పొరేటర్ల పనితీరు, అధికార కాంగ్రెస్ పట్ల ప్రజల్లో ఉన్న యాంటీ-ఇంకంబెన్సీ , బీఆర్ఎస్ కేడర్ బలాబలాలపై స్పష్టమైన రిపోర్ట్ సిద్ధం చేసుకుంది. ఈ సర్వే నివేదికల ఆధారంగానే వరంగల్ కార్పొరేషన్‌లో ఈసారి క్లీన్ స్వీప్ చేయాలని బీజేపీ గట్టి పట్టుదలతో ఉంది. వరంగల్‌లో బీఆర్ఎస్ ఓటు బ్యాంక్ క్రమంగా పడిపోతుండటం, కాంగ్రెస్ అంతర్గత విభేదాలు తమకు కలిసివస్తాయని కమలనాథులు అంచనా వేస్తున్నారు. ఇటు హైదరాబాద్ పరిధిలోని సైబరాబాద్, మల్కాజ్‌గిరి ఐటీ, అర్బన్ ఓటర్లను ఆకర్షించేందుకు ప్రత్యేకంగా కేంద్ర ప్రభుత్వ అభివృద్ధి పథకాలను ప్రచారాస్త్రాలుగా మార్చుకోనున్నారు.ప్రస్తుతానికి అధికార కాంగ్రెస్ పార్టీ నగరాల్లో పట్టు కోసం చూస్తుండగా, పాత బస్తీకి పరిమితమైన ఎంఐఎం తో దోస్తీ కట్టి లబ్ధి పొందాలని చూస్తోందని.. దీనిని హిందూ ఓటర్లలో సెంటిమెంట్‌గా మార్చాలని బీజేపీ ప్లాన్ చేస్తోంది. రాబోయే రెండు, మూడు నెలల్లోనే ఈ గ్రేటర్ ఎన్నికల నోటిఫికేషన్లు వచ్చే అవకాశం ఉన్నందున.. అభ్యర్థుల ఎంపిక నుండి పోలింగ్ బూత్ మేనేజ్‌మెంట్ వరకు అంతా ముందే సెట్ చేసుకోవాలనే కమల వ్యూహం, తెలంగాణ కార్పొరేషన్ల పీఠాలపై ఏ మేరకు జెండా పాతేలా చేస్తుందో చూడాలి.

# మళ్లీ నామినేటెడ్ లొల్లి

- మొదటి పేజీ తరువాయి

అవకాశం ఇచ్చేది లేదని మహేష్ గౌడ్ స్పష్టం చేయడమే ఈ అసంతృప్తికి అసలు కారణమని పీసీసీ వర్గాలు అంటున్నాయి. నామినేటెడ్ పదవి లభించిన తర్వాత కూడా పార్టీ కోసం కష్టపడి పనిచేసిన వారికి మాత్రమే రెన్యువల్స్ ఉంటాయని, పనిచేయని వారికి చెక్ పెట్టాలనే సీరియస్ నిర్ణయం వల్లే కొందరు కావాలనే ఆరోపణలు చేస్తున్నారని స్పష్టం చేస్తున్నాయి.ఈ విషయంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ చీఫ్ ఒకే మాటపై ఉన్నట్లు తెలుస్తోంది. నామినేటెడ్ పదవుల భర్తీలో పూర్తిస్థాయి పారదర్శకత, పనితీరు ఆధారంగానే ఎంపిక ఉండాలని భావిస్తున్నారు. అందుకోసం ఒక నయా ఫార్ములాను అమలు చేయాలని యోచిస్తున్నారు. సుదీర్ఘకాలంగా పదవుల కోసం ఎదురుచూస్తున్న కొత్త నాయకులతో ముందుగా ఖాళీగా ఉన్న కార్పొరేషన్ ఛైర్మన్ పోస్టులను భర్తీ చేయాలనుకుంటున్నారు. కొత్తవారి ఎంపిక పూర్తయిన రెండు నెలల తర్వాత మాత్రమే పాతవారి రెన్యువల్స్‌పై చర్చించనున్నారు. ఇలా చేయడం వల్ల ఏళ్లుగా పార్టీనే నమ్ముకున్న ద్వితీయ శ్రేణి నాయకులకు తక్షణ ఊరట లభిస్తుందని పార్టీ యోచిస్తోంది.ప్రస్తుతం తలెత్తిన చిక్కుముడిని విప్పేందుకు అధిష్ఠానం రంగంలోకి దిగుతోంది. ఈ వారంలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, రాష్ట్ర ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్‌లు ప్రత్యేకంగా భేటీ కానున్నారు. ఈ కీలక సమావేశంలోనే నామినేటెడ్ పోస్టుల జాబితాపై తుది నిర్ణయం తీసుకునే అవకాశముంది. ప్రభుత్వం ఏర్పాటు చేసిన తొలి రోజుల్లోనే నామినేటెడ్ పదవులను పూర్తిస్థాయిలో భర్తీ చేసి ఉంటే ఇప్పుడు ఈ గందరగోళం ఉండేది కాదనేది మెజారిటీ నాయకుల అభిప్రాయం. జరిగిందేదో జరిగిపోయినా.. ఇప్పటికైనా అధిష్ఠానం చొరవ తీసుకుని, నిజమైన కార్యకర్తలను గుర్తించి త్వరితగతిన పోస్టులను నింపాలని కాంగ్రెస్ శ్రేణులు కోరుతున్నాయి

# సుప్రీం కోర్టు ముందుకు ఢిల్లీ కేసు...

- మొదటి పేజీ తరువాయి

జరిగిన పోలీసు బలప్రయోగం అంశాన్ని లేవనెత్తారు.

**వీడియో చూసేందుకు ఆసక్తి లేదన్న సీజేఐ**

విచారణ సందర్భంగా, నిరసనల సమయంలో పోలీసులు బలప్రయోగం చేశారనడానికి సంబంధించిన వీడియోలను కోర్టుకు చూపించడానికి లాయర్ ప్రయత్నించారు. దీనిపై ప్రధాన న్యాయమూర్తి సూర్యకాంత్ మాట్లాడుతూ, "మాకు వీడియోలు చూసేందుకు ఆసక్తి లేదు. అందుకు సమయం లేదు. విద్యార్థులపై హింస జరిగిందని, వీడియోలు దానికి సాక్ష్యాలని న్యాయవాది మళ్లీ అభ్యర్థించినప్పటికీ, కోర్టు తన వైఖరిని మార్చుకోలేదు. జూలై 20న పార్లమెంట్ వర్షాకాల సమావేశాల మొదటి రోజున నిర్వహించిన 'చలో పార్లమెంట్' మార్చ్‌కు సంబంధించిన పిటిషన్ ఇది. వేలాది మంది విద్యార్థులు, కాక్రోచ్ జనతా పార్టీ ( బ్యానర్ కింద ఢిల్లీలో గుమిగూడారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, **NEET-UG** పరీక్షలో జరిగిన అవకతవకల వల్ల నేషనల్ టెస్టింగ్ ఏజెన్సీ లో సంస్కరణలు చేపట్టాలని నిరసనకారులు డిమాండ్ చేశారు.

# వీరభద్రస్వామి ఆలయంలో మంత్రి పొన్నం వరుణ యాగం

- మొదటి పేజీ తరువాయి

భగవంతుని మీద విశ్వాసం ఉన్న దృశ్య యావత్ తెలంగాణ అన్ని దేవాలయాల్లో వరుణ యాగాలు ,ఇతర పూజా కార్యక్రమాలు జరుగుతున్నాయని అన్నారు.నేను హైదరాబాద్ ఇంచార్జి మంత్రి గా హైదరాబాద్ లో జరుగుతున్న బోనాల పండుగ సందర్భంగా అన్ని దేవాలయాల్లో అమ్మవారిని ప్రార్థిస్తూ మంచి వర్షాలు పడాలని పూజలు చేయడం జరుగుతుంది . మహిమత్వం గల కాకతీయుల కాలం నాటి భద్రకాళి సమేత కొత్తకొండ శ్రీ వీరభద్ర స్వామి ఆలయంలో వరుణయాగం చేసి మంచి వర్షాలు పడాలని స్వామి వారిని వేడుకోవడం జరిగింది.. తెలంగాణ రాష్ట్రం దేశమంతా సమృద్ధి వర్షాలతో పాడి పంటలతో ప్రజలంతా ఆయు ఆరోగ్యాలతో ఉండాలని స్వామి వారిని ప్రార్థించడం జరిగిందని అన్నారు.

# అదనపు ధాన్యం కొనుగోలుకు గ్రీన్ సిగ్నల్...

- మొదటి పేజీ తరువాయి

మొత్తం సేకరణ పరిమితిని 35 లక్షల మెట్రిక్ టన్నుల నుంచి 43 లక్షల మెట్రిక్ టన్నులకు పెంచుతూ నిర్ణయం తీసుకుంది. ధాన్యం కొనుగోలు కోటాను పెంచినందుకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి, కేంద్రమంత్రి ప్రహ్లాద్ జోషికి కేంద్ర మంత్రులు జి. కిషన్ రెడ్డి, బండి సంజయ్ కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రం తీసుకున్న ఈ నిర్ణయంతో రాష్ట్రంలో ధాన్యం సేకరణ ప్రక్రియ మరింత సులభతరం కానుంది. దీనివల్ల రైతులకు గిట్టుబాటు ధర లభించడమే కాకుండా, ధాన్యం నిల్వ, రవాణా పరంగా ఎదురయ్యే సవాళ్లు కూడా తగ్గుతాయని అధికారులు భావిస్తున్నారు. వరి ఉత్పత్తిలో దేశంలోనే తెలంగాణ కీలక రాష్ట్రాల్లో ఒకటిగా ఉంది. కేంద్రం నుంచి ఇలాంటి సానుకూల నిర్ణయం వెలువడటం వల్ల మార్కెట్లు స్థిరంగా ఉండే అవకాశం ఉంది. ఫలితంగా రైతులు ఆందోళనతో తమ పంటను తక్కువ ధరకు అమ్ముకోవాల్సిన పరిస్థితి తలెత్తదు. ప్రస్తుత సీజన్‌లో రైతులకు మేలు చేకూర్చే లక్ష్యంతో రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వ ఏజెన్సీలు సమన్వయంతో పనిచేస్తున్నాయి. అదనపు ధాన్యం సేకరణ ప్రక్రియ, గడువు తదితర అంశాలపై త్వరలోనే పూర్తిస్థాయి స్పష్టత రానుంది.

# బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్తత..

- మొదటి పేజీ తరువాయి

పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. దీంతో బీజేపీ నేతలు పోలీసుల చర్యలను వ్యతిరేకిస్తూ నిరసనకు దిగారు. నేతల అరెస్టుల సందర్భంగా పోలీసులకు, బీజేపీ కార్యకర్తలకు మధ్య తీవ్ర వాగ్వాదం చోటుచేసుకుంది. పరిస్థితిని అదుపులోకి తీసుకురావడానికి పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. కార్యాలయం పరిసర ప్రాంతాల్లో ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో భద్రతను పోలీసులు మరింత కట్టుదిట్టం చేశారు. బీజేపీ నాయకుల అరెస్టుపై పార్టీ శ్రేణులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ రేవంత్‌రెడ్డి ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. కాగా, ఢిల్లీలో ప్రధానమంత్రి నరేంద్రమోదీ నివాసం ఎదుట నిన్న (మంగళవారం) కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఆందోళన చేశారు. దీనికి నిరసనగా బీజేపీ అగ్రనేతలు గాంధీభవన్‌ను ముట్టడించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలో బీజేపీ కార్యాలయం వద్ద తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి.

వార్తాతరంగాలు

గురువారం 23 జూలై 2026

# కేంద్ర వైఖరికి నిరసనగా 'ఛలో లోక్ భవన్'...

**పెద్ద ఎత్తున తరలిరావాలని కాంగ్రెస్ శ్రేణులు, విద్యార్థి లోకానికి పిలుపు**




**హైదరాబాద్:** కాంగ్రెస్ పార్టీ అగ్రనేత, లోక్ సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ ఢిల్లీ జంతర్ మంతర్ లో విద్యార్థులపై లాఠీ ఛార్జీకి నిరసనగా శాంతి యుత మార్గంలో ప్రశ్నిస్తే ఆయనపై దాడి చేసి గాయపరిచి,నిరంకుశంగా అరెస్ట్ చేయడాన్ని రాష్ట్ర రోడ్లు భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి తీవ్రంగా ఖండించారు. కేంద్రంలో ఉన్న అధికార పార్టీ రాజకీయ కక్ష సాధింపు చర్యల్లో భాగంగానే ప్రతిపక్షాల గొంతు నొక్కేందుకు ప్రయత్నిస్తోందని ఆయన మండిపడ్డారు. ప్రజాస్వామ్యబద్ధంగా ప్రశ్నిస్తున్న రాహుల్ గాంధీ గారిని అక్రమంగా అరెస్టు చేయడం భయటపడ్డ కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరికి అద్దం పడుతోందని ధ్వజమెత్తారు.కేంద్ర ప్రభుత్వ అప్రజాస్వామిక విధానాలను ఎండగట్టడానికి మరియు రాహుల్ గాంధీ గారి అరెస్ట్‌కు నిరసనగా టిపిసిసి ఆధ్వర్యంలో 'ఛలో లోక్ భవన్' పిలుపునిచ్చినట్లు మంత్రి తెలిపారు. "ప్రశ్నించే గొంతుకలను అరెస్టులతో ఆపలేరు. రాహుల్ గాంధీ గారి వెనుక దేశ ప్రజలందరూ ఉన్నారు. ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడానికి ప్రతీ ఒక్కరూ ముందుకు రావలసిన సమయం ఇది." అని అన్నారు. పెద్ద ఎత్తున పార్టీ శ్రేణులు,విద్యార్థి లోకం ఛలో లోక్ భవన్ నిరసన కార్యక్రమానికి తరలి రావాలని పిలుపునిచ్చారు.

## నల్ల దుస్తులతో కాంగ్రెస్ ఎంపిలు



**న్యూఢిల్లీ:**బుధవారం నాడు కాంగ్రెస్ ఎంపిలు నల్ల దుస్తులతో పార్లమెంట్కు వచ్చారు. రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర కాంగ్రెస్ ఎంపీలు నల్ల దుస్తులు ధరించి పార్లమెంట్కు వచ్చారు. కేంద్ర ప్రభుత్వ తీరును వ్యతిరేకిస్తూ కాంగ్రెస్ ఎంపీలు నిరసనకు దిగారు. పార్లమెంట్ ఉభయ సభల్లో విద్యార్థుల సమస్యలపై చర్చించాలని కాంగ్రెస్ డిమాండ్ చేసింది.

## ఈ20 పెట్రోల్‌తో ఇంజిన్‌కు ఎలాంటి నష్టం ఉండదు: కేంద్రం

**ఈ20తో మైలేజీ స్వల్పంగా తగ్గే అవకాశం ఉందన్న కేంద్రం**

**మైలేజీపై ఇథనాల్ శాతంతో పాటు డ్రైవింగ్ తీరు, వాహనం నిర్వహణ అంశాల ప్రభావం**

**ఈ20 పెట్రోల్‌తో అధిక ఆక్టేన్ విలువ, మెరుగైన దహన సామర్థ్యం వంటి ప్రయోజనాలు**



ఈ20 (20 శాతం ఇథనాల్ మిశ్రమం) పెట్రోల్ వాడటం వల్ల వాహనాల ఇంజిన్‌లు దెబ్బతింటాయన్న ప్రచారంలో నిజం లేదని కేంద్ర ప్రభుత్వం స్పష్టం చేసింది. అయితే ఈ10 పెట్రోల్‌కు అనుగుణంగా రూపొందించిన కొన్ని పాత వాహనాల్లో మైలేజీ 3-5 శాతం వరకు తగ్గే అవకాశం ఉందని రాజ్యసభలో తెలిపింది. మైలేజీపై ఇథనాల్ శాతంతో పాటు డ్రైవింగ్ తీరు, వాహనం నిర్వహణ, టైర్లలో గాలి ఒత్తిడి, వీల్ అలైన్‌మెంట్, ఏసీ వినియోగం వంటి అనేక అంశాలు ప్రభావం చూపుతాయని కేంద్రం పేర్కొంది. అదే సమయంలో ఈ20 పెట్రోల్‌తో అధిక ఆక్టేన్ విలువ, మెరుగైన దహన సామర్థ్యం, ఇంజిన్‌లో నాకింగ్ తగ్గడం, వాహనం సాఫీగా పికప్ తీసుకోవడం వంటి ప్రయోజనాలు కూడా ఉంటాయని వివరించింది. ఇటీవల కేంద్ర రోడ్డు రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీ కూడా ఈ20 పెట్రోల్‌పై వస్తున్న విమర్శలను ఖండించారు. ఈ20 వల్ల ఏ ఒక్క కారు దెబ్బతిన్నట్లు ఆధారాలు లేవని, ఇలాంటి ఆరోపణలు తప్పుడు ప్రచారంలో భాగమేనని ఆయన వ్యాఖ్యానించారు.

## సెల్ఫీల మోజులో ప్రాణాలపైకి తెచ్చుకోవద్దు....

**అమెరికా నుంచి సీతక్క విన్నపం**

**ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న సీతక్క**

**ములుగు జిల్లాలో పర్యాటక ప్రాంతాలకు వచ్చే పర్యాటకులకు మంత్రి సూచనలు**

**జలపాతాల వద్ద బ్యారికేడ్లను దాటవద్దని హెచ్చరిక**



తెలంగాణలోని ములుగు జిల్లా ప్రకృతి రమణీయతను ఆస్వాదించేందుకు వచ్చే పర్యాటకులకు రాష్ట్ర ప్రభుత్వం తరపున స్వాగతం పలుకుతున్నామని మంత్రి సీతక్క తెలిపారు. ప్రస్తుతం అమెరికా పర్యటనలో ఉన్న ఆమె, అక్కడి నుంచే పర్యాటకుల భద్రతను ఉద్దేశించి ఒక ప్రత్యేక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. దట్టమైన అడవులు, గోదావరి జలాలు, బొగత జలపాతం, రామప్ప దేవాలయం, మేడారం వంటి చారిత్రక, ఆధ్యాత్మిక, ప్రకృతి అందాలకు ములుగు కేరాఫ్ అడ్రస్ అని ఆమె పేర్కొన్నారు. పర్యాటకులు ఇక్కడికి వచ్చి సంతోషకరమైన జ్ఞాపకాలతో సురక్షితంగా తిరిగి వెళ్లాలన్నదే ప్రభుత్వ ప్రధాన ఆకాంక్ష అని స్పష్టం చేశారు. అయితే, ఇటీవల కొందరు యువకులు ఉత్సాహంతో నిషేధిత ప్రాంతాల్లోకి వెళ్లి ప్రాణాలు కోల్పోవడం పట్ల మంత్రి తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. అటవీ, పోలీసు శాఖలు ఏర్పాటు చేసిన బ్యారికేడ్లను ఎట్టి పరిస్థితుల్లోనూ దాటవద్దని ఆమె హెచ్చరించారు. ప్రమాదకరమైన జలపాతాలు, వేగంగా ప్రవహించే వాగులు, కొండచరియల వద్ద కేవలం సెల్ఫీలు, వీడియోల కోసం ప్రాణాలను పణంగా పెట్టవద్దని విజ్ఞప్తి చేశారు. పర్యాటకులు అధికారుల సూచనలను పాటిస్తూ, బాధ్యతాయుతంగా వ్యవహరించినప్పుడే పర్యటన సురక్షితంగా, ఆనందంగా ఉంటుందని సీతక్క గుర్తుచేశారు.

# విద్యార్థులకు ఫేషియల్ రికగ్నిషన్

**నిజామాబాద్, జూలై 22**:తెలంగాణలో విద్యా వ్యవస్థలో పారదర్శకతను పెంచేందుకు, నకిలీ హాజరు విధానానికి చెక్ పెట్టేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఒక విప్లవాత్మక నిర్ణయం తీసుకుంది. ఇకపై స్టూడెంట్-టీచర్స్ (ఉపాధ్యాయ శిక్షణ పొందుతున్న విద్యార్థులు) పరీక్ష ఫీజు చెల్లించాలన్నా, లేదా వార్షిక పరీక్షలకు హాజరు కావాలన్నా బయోమెట్రిక్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ సిస్టమ్ హాజరు డేటా అత్యంత కీలకం కానుంది. ఎఫ్ఆర్ఎస్ ద్వారా నమోదయ్యే హాజరును పరీక్షల అర్హత ప్రక్రియతో అనుసంధానం చేసేందుకు ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.నూతనంగా ప్రవేశపెట్టిన ఈ డిజిటల్ హాజరు అనుసంధాన ప్రక్రియ 2026-27 విద్యా సంవత్సరం నుంచే అమలు కానుంది. రాష్ట్రంలోని అన్ని ప్రభుత్వ నిర్వహణలోని జిల్లా విద్యా శిక్షణ సంస్థలు ప్రైవేట్ మేనేజ్‌మెంట్ కళాశాలలకు ఇది వర్తిస్తుంది.డిప్లొమా ఇన్ ఎలిమెంటరీ ఎడ్యుకేషన్, డిప్లొమా ఇన్ ప్రీ-స్కూల్ ఎడ్యుకేషన్ కోర్సులు అభ్యసిస్తున్న విద్యార్థులందరికీ ఈ నిబంధన వర్తిస్తుందని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఫేషియల్ రికగ్నిషన్ అటెండెన్స్ సిస్టమ్ ద్వారా సేకరించే డేటాను విద్యార్థుల పరీక్షల అర్హతను నిర్ణయించేందుకు ప్రామాణికంగా ఉపయోగించుకోవడానికి ప్రభుత్వం అధికారికంగా అనుమతులు మంజూరు చేసింది.



ఈ ఉత్తర్వుల ప్రకారం, తగిన హాజరు శాతం లేని విద్యార్థి ఉపాధ్యాయులు బోర్డు పరీక్షలకు హాజరయ్యే అవకాశం కోల్పోతారు.సాధారణంగా గతంలో విద్యాసంస్థలు మాన్యువల్‌గా పంపే అటెండెన్స్ రిజిస్టర్ల ఆధారంగా విద్యార్థులు పరీక్ష ఫీజు చెల్లించేవారు. దీనివల్ల కొన్ని ప్రైవేట్ కళాశాలల్లో విద్యార్థులు క్లాసులకు రాకపోయినా హాజరు ఉన్నట్లు చూపించే అక్రమాలు జరిగే అవకాశం ఉండేది.కానీ ఈ కొత్త విధానం ప్రకారం, ప్రతిరోజూ కాలేజీలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ఆధారిత ఫేషియల్ రికగ్నిషన్ కెమెరాల ద్వారా విద్యార్థి ముఖాన్ని స్కాన్ చేసి హాజరును ఆన్‌లైన్ సర్వర్‌లో నమోదు చేస్తారు. పరీక్షల నోటిఫికేషన్ విడుదలైనప్పుడు, విద్యార్థి నిర్దేశిత శాతం (ఉదాహరణకు 75 శాతం లేదా 80 శాతం) హాజరును కలిగి ఉంటేనే పరీక్షల పోర్టల్‌లో సదరు విద్యార్థి ఐడీ ఓపెన్ అవుతుంది. అప్పుడే పరీక్ష ఫీజు చెల్లింపునకు, హాల్ టికెట్ జనరేషన్‌కు సిస్టమ్ అనుమతిస్తుంది. హాజరు తక్కువగా ఉన్న విద్యార్థులను సాఫ్ట్‌వేర్ ఆటోమేటిక్‌గా రిజెక్ట్ చేస్తుంది.ఈ సమగ్ర డిజిటల్ అనుసంధాన వ్యవస్థ ద్వారా విద్యాశాఖ పలు కీలక ప్రయోజనాలను ఆశిస్తోంది. పరీక్షల నిర్వహణ ప్రక్రియలో ఎలాంటి అవకతవకలకు తావులేకుండా పూర్తి పారదర్శకత వస్తుంది. అర్హులైన, క్రమం తప్పకుండా తరగతులకు హాజరయ్యే నిజమైన విద్యార్థులు మాత్రమే పరీక్షలు రాసేలా ఈ విధానం నిర్ధారిస్తుంది.మాన్యువల్ డేటా ఎంట్రీ, హాజరు లెక్కింపుల వల్ల జరిగే కాలయాపన తప్పుతుంది. డిజిటల్ డేటా నేరుగా పరీక్షల విభాగానికి లింక్ అవ్వడం వల్ల సమయం ఆదా అవుతుంది. కాబోయే ఉపాధ్యాయులు క్రమం తప్పకుండా శిక్షణ తరగతులకు హాజరవడం ద్వారా ప్రాథమిక విద్యా బోధనలో అత్యుత్తమ నైపుణ్యాలను అలవర్చుకునే అవకాశం కలుగుతుంది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం విద్యా రంగంలో జవాబుదారీతనాన్ని మరింత పెంచుతుందని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

# హమ్మయ్య.. వానలు పడ్డాయ్...

**అదిలాబాద్, జూలై 22:**ఎట్టకేలకు వరుణుడు కాస్త కరుణించడంతో ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా రైతుల ముఖాల్లో మళ్లీ చిరునవ్వులు కనిపిస్తున్నాయి. గత కొన్ని రోజులుగా వర్షం జాడ లేక ఎండిపోతున్న పంటలను చూసి ఆందోళన చెందుతున్న రైతులకు తాజాగా కురిసిన తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షం పెద్ద ఊరటనిచ్చింది. ఎన్ లీనో ప్రభావంతో నెలకొన్న వర్షాభావ పరిస్థితుల కారణంగా తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్న రైతులకు ఈ జల్లులు కొత్త ఆశలను నింపాయి.ఈ వానాకాలం ప్రారంభమైనప్పటి నుంచి జిల్లాలో ఆశించిన స్థాయిలో వర్షాలు కురవలేదు. అడపాదడపా కురిసిన చిరు జల్లులు కూడా సాధారణ వర్షపాతాన్ని నమోదు చేయలేకపోయాయి. దీంతో పంటలు ఎండిపోతాయనే భయంతో రైతులు తీవ్ర ఆందోళన చెందారు. ఒకవైపు పొలాల్లో తేమ పూర్తిగా తగ్గిపోగా, మరోవైపు వర్షం కోసం రైతులు కళ్లు కాయలు కాచే పరిస్థితి నెలకొంది. వరుణుడు కరుణించాలని జిల్లా వ్యాప్తంగా గ్రామాలు, పట్టణాల్లో ప్రత్యేక పూజలు, అభిషేకాలు కూడా నిర్వహించారు.పంటలను కాపాడుకునేందుకు రైతులు చేసిన ప్రయత్నాలు అందరినీ కదిలించాయి. కొందరు స్ప్రింకర్లతో నీటిని అందిస్తూ పంటలను బతికించేందుకు శ్రమించగా, మరికొందరు ఎడ్లబండ్లపై డ్రమ్ముల్లో నీళ్లు తీసుకొచ్చి మొలకలకు పిచికారీ చేస్తూ పంటను కాపాడుకునే ప్రయత్నం చేశారు. వర్షాభావం కారణంగా ఎన్నో కష్టాలు ఎదుర్కొన్న రైతులకు ఈ వాన కొంత ఊరటనిచ్చిందనే చెప్పాలి.మంగళవారం తెల్లవారుజాము నుంచి ప్రారంభమైన ముసురు క్రమంగా జిల్లాలోని పలు ప్రాంతాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షంగా మారింది. ఆదిలాబాద్ జిల్లాలో తలమడుగు మండలం బరంపూర్‌లో అత్యధికంగా 13.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, ఇంద్రవెల్లి మండలం హీరాపూర్‌లో అత్యల్పంగా 1.3 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదైంది. నిర్మల్ జిల్లాలో అత్యధికంగా 13 మిల్లీమీటర్ల వర్షపాతం నమోదవగా, భైంసాలో మాత్రం వర్షపాతం నమోదు కాలేదు. ఇప్పటికీ సాధారణ వర్షపాతం నమోదు కాకపోవడం రైతులను ఆందోళనకు గురిచేస్తున్నా, తాజాగా కురిసిన వర్షం మాత్రం కొంత ఆశను నింపింది.ఇన్ని రోజులుగా వాన కోసం ఎదురు చూసిన రైతులకు ఈ జల్లులు కొత్త ఉత్సాహాన్ని



తీసుకొచ్చాయి. ఎండిపోతున్న పంటలకు తేమ అందడంతో అవి మళ్లీ కోలుకునే అవకాశాలు కనిపిస్తున్నాయి. వర్షాలు ఇదే విధంగా కొనసాగితే పంటలు గట్టెక్కుతాయని రైతులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు. వరుణుడు ఇలాగే కరుణిస్తే ఈ సీజన్‌లో పంటలను కాపాడుకోవచ్చనే నమ్మకం రైతుల్లో కనిపిస్తోంది.

# వచ్చేసిన డెంగీ టీకా...

**ముంబై, జూలై 22:**ప్రజారోగ్యానికి పెద్ద సవాలుగా మారిన డెంగీ మహమ్మారి నివారణకు భారత్ లో సరికొత్త ఆయుధం అందుబాటు లోకి వచ్చింది. దేశంలోనే మొట్టమొదటి డెంగీ నివారణ వ్యాక్సిన్ 'క్యుడెంగా' విడుదలకు భారత ఔషధ నియంత్రణ సంస్థ అధికారికంగా అనుమతి మంజూరు చేసింది. ఈ వ్యాక్సిన్‌ను జపాన్‌కు చెందిన ప్రముఖ గ్లోబల్ బయోఫార్మాస్యూటికల్ కంపెనీ 'తకేడా' అభివృద్ధి చేసింది. డెంగీ నివారణ కోసం మన దేశంలో డీసీజీఐ ఆమోదం పొందిన తొలి టీకా ఇదే కావడం గమనార్హం.తకేడా బయో ఫార్మాస్యూటికల్స్ ఇండియా అందించిన వివరాల ప్రకారం, 4 సంవత్సరాల వయస్సు నుండి 60 సంవత్సరాల వయస్సు వరకు ఉన్నవారందరూ ఈ 'క్యుడెంగా' వ్యాక్సిన్ తీసుకోవడానికి అర్హులు. ముఖ్యంగా, గతంలో డెంగీ బారిన పడిన వారైనా లేదా అసలు డెంగీ సోకని వారైనా సరే..




ఎవరైనా ఈ టీకాను నిర్భయంగా తీసుకోవచ్చు. సాధారణంగా కొన్ని రకాల వ్యాక్సిన్లు ఇచ్చే ముందు రక్తం లేదా ఇతర పరీక్షలు చేయాల్సి ఉంటుంది. కానీ, ఈ క్యుడెంగా టీకా తీసుకోవడానికి ఎటువంటి ముందస్తు పరీక్షలు చేయించుకోవాల్సిన అవసరం లేదు.మూడు నెలల కాల వ్యవధిలో 0.5 మి.లీ. చొప్పున రెండు మోతాదుల్లో (2 డోసులు) ఈ వ్యాక్సిన్ తీసుకోవాల్సి ఉంటుందని వైద్య నిపుణులు వెల్లడించారు. డెంగీ వైరస్‌లో ఉన్న నాలుగు రకాల వేరియంట్లు (సెరోటైప్స్) పై ఈ వ్యాక్సిన్ అత్యంత సమర్థవంతంగా పనిచేసి, దీర్ఘకాలిక రక్షణ కల్పిస్తుంది. ప్రపంచవ్యాప్తంగా నమోదవుతున్న డెంగీ కేసుల్లో దాదాపు మూడో వంతు భారత్‌లోనే ఉంటున్న నేపథ్యంలో, ఈ టీకా రాకతో డెంగీ కారణంగా ఆసుపత్రి పాలయ్యే వారి సంఖ్య భారీగా తగ్గుతుందని వైద్య వర్గాలు భావిస్తున్నాయి. ఇప్పటికే 40కి పైగా దేశాల్లో ఆమోదం పొందిన ఈ క్యుడెంగా వ్యాక్సిన్, ఇప్పుడు భారత మార్కెట్లోకి రావడం ప్రజారోగ్య రక్షణలో ఒక మైలురాయిగా నిలవనుంది.

# తెలంగాణకు భారీగా రియల్ ఆదాయం

**హైదరాబాద్, జూలై 22:**భారతదేశంలోనే అత్యంత వేగంగా వృద్ధి చెందుతున్న రియల్ ఎస్టేట్ మార్కెట్లలో హైదరాబాద్ తన అగ్రస్థానాన్ని మరోసారి నిలబెట్టుకుంది. 2026 ఏడాది మొదటి అర్ధభాగంలో నగరంలో ఇళ్లు, ప్లాట్ల కొనుగోళ్లు ఊహించని రీతిలో పుంజుకున్నాయి. తాజా గణాంకాల ప్రకారం.. ఈ ఆరు నెలల కాలంలో హైదరాబాద్ వ్యాప్తంగా మొత్తం 37,992 ప్రాపర్టీ రిజిస్ట్రేషన్లు నమోదయ్యాయి. గత ఏడాది ఇదే కాలంలో నమోదైన 36,213 రిజిస్ట్రేషన్లతో పోలిస్తే ఇది గణనీయమైన వృద్ధిని సూచిస్తోంది. ఐటీ రంగ విస్తరణ, మౌలిక వసతుల కల్పన వంటి సానుకూల అంశాలు నగర రియాల్టీకి మరింత బూస్ట్ ఇచ్చాయి.ఈ రిజిస్ట్రేషన్ల జోరుతో తెలంగాణ రాష్ట్ర ఖజానాకు భారీగా ఆదాయం సమకూరింది. గత ఆరు నెలల్లో రియల్ ఎస్టేట్ రిజిస్ట్రేషన్ల ద్వారా ప్రభుత్వానికి ఏకంగా 4,118 కోట్ల ఆదాయం లభించింది. గత ఏడాది వసూలైన రాబడితో పోలిస్తే ఇది ఏకంగా 52 శాతం అద్భుతమైన వృద్ధిని నమోదు చేయడం విశేషం. జూన్ నెలలో ప్రభుత్వం భూముల ప్రభుత్వ విలువల సవరణ చేపట్టబోతుందనే ముందస్తు అంచనాలతో, మే నెలలోనే అత్యధిక సంఖ్యలో కొనుగోలుదారులు తమ రిజిస్ట్రేషన్లను ముగించుకోవడం కూడా ఈ ఆదాయ విప్లవానికి ఒక ప్రధాన కారణమైంది.నెలవారీ విశ్లేషణను పరిశీలిస్తే.. మే 2026 నెల మార్కెట్ చరిత్రలోనే అత్యంత కీలకమైన మైలురాయిగా నిలిచింది. ఈ ఒక్క నెలలోనే ఏకంగా 8,344 రిజిస్ట్రేషన్లు జరిగాయి, ఇది గత ఏడాదితో పోలిస్తే 33 శాతం కంటే




ఎక్కువ వృద్ధి. అయితే, మే నెలలో ముందస్తుగా రిజిస్ట్రేషన్లు ఎక్కువగా జరగడం , జూన్ 5 నుండి కొత్త రిజిస్ట్రేషన్ విలువలు అమలులోకి రావడంతో.. జూన్ నెలలో మార్కెట్ స్వల్పంగా నెమ్మదించింది. గత ఏడాది జూన్‌లో 6,391 రిజిస్ట్రేషన్లు జరగ్గా, ఈ ఏడాది జూన్ నాటికి అది స్వల్పంగా తగ్గి 5,560 కి చేరింది.ఈ నివేదికలో గమనించాల్సిన మరో ఆసక్తికరమైన అంశం ఏమిటంటే.. హైదరాబాద్ రియల్ ఎస్టేట్ మార్కెట్ ఇప్పుడు ప్రీమియం హౌసింగ్ వైపు వేగంగా మళ్లుతోంది. మొత్తం మార్కెట్ వాటాలో ఈ కేటగిరీ ఇళ్లే ఏకంగా 26 శాతం వాటాను కైవసం చేసుకున్నాయి. మరోవైపు, ఒకప్పుడు మార్కెట్‌ను శాసించిన ?25 లక్షల లోపు ఉండే బడ్జెట్ ఇళ్లు , ప్లాట్ల కొనుగోళ్లు క్రమంగా క్షీణించడం.. హైదరాబాద్ కొనుగోలుదారుల మారుతున్న ప్రాధాన్యతలను , పెరిగిన కొనుగోలు శక్తిని స్పష్టం చేస్తోంది.

## అమెరికాలో రోడ్డు ప్రమాదం..

**ముగ్గురు హైదరాబాద్ వాసులు మృతి**



**హైదరాబాద్:**అమెరికాలోని కాలిఫోర్నియాలో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో హైదరాబాద్ కు చెందిన ఒకే కుటుంబంలోని ముగ్గురు మృతి చెందారు. షేక్ అబ్దుల్ నవీద్, నజేయా సల్మా దంపతులు, వారి ముగ్గురు పిల్లలు ప్రయాణిస్తున్న కారు ప్రమాదానికి గురైంది. ఈ దుర్ఘటనలో నజేయా సల్మా (45), కుమార్తె నిహాయిాన్ షేక్ (19), కుమారుడు ఉమర్ షేక్ (14) అక్కడికక్కడే మృతి చెందారు. షేక్ అబ్దుల్, ఐదేళ్ల కుమార్తె ఖదీజా తీవ్ర గాయాలతో ఆస్పత్రిలో చికిత్స పొందుతున్నారు. నగరంలోని సైదాబాద్ లోని వాణి నగర్ కు చెందిన షేక్ అబ్దుల్ నవీద్ అమెరికాలో ప్రముఖ ఫార్మా కంపెనీ మెర్క్ లో డైరెక్టర్ గా పని చేస్తున్నారు.

## కరెంట్ కోతలకు నిరసనగా రైతుల రాస్తారోకో..

**నల్గొండ:**తిప్పర్తి మండలం ఇండ్లూర్ గ్రామంలో కరెంట్ కోతలకు నిరసనగా రైతులు ఆందోళనకు దిగారు. కరెంటు పోతుందని ఫోన్ చేస్తే వెళ్లి మంత్రి కోమటిరెడ్డిని అడగండని అంటున్నారని ఆరోపించారు. సబ్ స్టేషన్ ఎదుట రైతుల రాస్తారోకో నిర్వహించారు. సబ్ స్టేషన్ ఎదుట తిప్పర్తి - నకిరేకల్ రోడ్డుపై వాహనాలు అడ్డం పెట్టి రాస్తారోకో చేసారు.

# హైదరాబాద్‌పై కాంగ్రెస్ మార్క్ దోపిడీ

## CURE చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పేరుతో పేదలపై ఆర్థిక భారం

**మున్సిపల్ చట్ట సవరణతో పన్నుల మోత, ఇందిరమ్మ ఇండ్ల దరఖాస్తులతో పేదల సొమ్ము దోపిడీ: బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్ర ఆగ్రహం**

**హైద్రబాద్ జులై 22:** హైదరాబాద్ నగరంపై, పేద, మధ్యతరగతి ప్రజలపై కాంగ్రెస్ ప్రభుత్వం పన్నుల భారం, డిపాజిట్ల పేరుతో నిలువుదోపిడీకి తెరతీసిందని బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు శ్రీ ఎన్. రాంచందర్ రావు తీవ్రంగా మండిపడ్డారు. బీజేపీ తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ, కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన కోర్ అర్బన్ రీజియన్ ఎకానమీ చట్టం, ఇందిరమ్మ ఇండ్ల పథకం అమలు తీరుపై ఘాటుగా విమర్శలు గుప్పించారు. క్యూర్ పేరుతో ప్రజలకు పెయిన్ తీసుకొస్తున్నారంటూ ఆయన విమర్శించారు. 1955 నాటి మున్సిపల్ చట్టంలో ప్రజల అవసరాలకు అనుగుణంగా మార్పులు చేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని, అయితే జఖ=జు చట్టంలోని కీలక నిబంధనలు ప్రజలను పీల్చి పిప్పిచేసేలా ఉన్నాయని రాంచందర్ రావు ఆందోళన వ్యక్తం చేశారు. సైంటిఫిక్ ట్యాక్సేషన్ విధానం లేకుండా, రిజిస్ట్రేషన్ వ్యాల్యూ ఆధారంగా ప్రతి సంవత్సరం 5 శాతం వరకు పన్నులు పెంచేలా నిబంధనలు పెట్టడం ముమ్మాటికీ పన్నుల దోపిడీయేనని విమర్శించారు. నీరు, సివరేజ్ సేవలను విడదీసి వేర్వేరు పన్నులు విధించడం ద్వారా ప్రజలపై అదనపు ఆర్థిక భారం పడుతుందన్నారు. 74వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తిని




దెబ్బతీస్తూ, కార్పొరేటర్లు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధుల పాత్రపై ఎలాంటి స్పష్టత లేకుండా, జవాబుదారీతనం లోపించిన ఈ చట్టాన్ని తాము అసెంబ్లీలో తీవ్రంగా నిలదీస్తామని స్పష్టం చేశారు. భాగస్వాములైన రెసిడెంట్ వెల్ఫేర్ అసోసియేషన్లు, ప్రజల సూచనలు తీసుకోకుండా ఏకపక్షంగా ఈ చట్టం తీసుకురావాలనుకోవడం సరైనది కాదని హితవు పలికారు. అలాగే, కాంగ్రెస్ ప్రభుత్వం ప్రకటించిన ఇందిరమ్మ ఇండ్ల పథకం పేదల సంక్షేమం కోసం కాదని, అది మరొక ఆర్థిక దోపిడీ కార్యక్రమమని దుయ్యబట్టారు. 24 నియోజకవర్గాల్లో లక్షలాది మంది అర్హులు ఉంటే, కేవలం 7,680 ఫ్లాట్లకు మాత్రమే నోటిఫికేషన్ ఇచ్చి, ఒక్కో దరఖాస్తుదారుడి నుంచి రూ. 100 రుసుముతో పాటు రూ. 10,000 ఈఎండీ (జువీణ) డిపాజిట్ వసూలు చేయడం అత్యంత అన్యాయమన్నారు. ఈ ప్రక్రియ ద్వారా ప్రభుత్వం పేదల నుంచి దాదాపు రూ. 1,000 కోట్లు వసూలు చేయడానికి కుట్ర పన్నిందని, ఇది గత బీఆర్ఎస్ ప్రభుత్వం గొర్రెల పంపిణీ పేరుతో చేసిన డిపాజిట్ల దోపిడీని గుర్తు చేస్తోందని విమర్శించారు. గత వైఎస్సార్ పాలనలో నిర్మించిన సద్భావన, అభిమాన్ (జవహర్‌నగర్), పోచారం, చందానగర్, సహీరా (గాజులరామారం) టౌన్‌షిప్‌లతో పాటు కేసీఆర్ ప్రభుత్వంలో బోలక్‌పూర్, జవహర్‌నగర్‌లలో నిర్మించిన వందలాది డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇప్పటికీ ఖాళీగా పడి ఉన్నాయని గుర్తు చేశారు. రాజీవ్ స్వగృహ ఇళ్ల అవకతవకలపై సీబీసీఐడీ విచారణ జరుపుతామన్న బీఆర్ఎస్ ప్రభుత్వం కూడా వెనక్కి తగ్గింది. ఇలా గతంలో కట్టిన ఇళ్లను మరమ్మతులు చేసి పేదలకు ఇవ్వకపోవడం కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రభుత్వాల నిర్లక్ష్యానికి అద్దం పడుతోందన్నారు.

# హైదరాబాద్ రామకృష్ణ మఠంలో జూలై 24, 25 తేదీలో మంత్ర దీక్షలు



**హైద్రాబాద్ జులై 22 ;** ఈ నెల జూలై చివరి వారంలో బేలూరు రామకృష్ణ మఠం మరియు రామకృష్ణ మిషన్ అధ్యక్షులు పూజ్యశ్రీ గౌతమానంద జీ మహారాజ్ హైదరాబాద్ రామకృష్ణ మఠం సందర్శిస్తున్న సందర్భంగా మూర్తిత్రయం భక్తులకు జూలై 24 మరియు 25 తేదీలు శుక్ర-శని వారాలు ఉదయం "మంత్ర దీక్షలు" ఇవ్వనున్నారు. హన్మకొండ సేవా సమితి నుండి ఎనమండుగురు భక్తులు సదరు స్వామీజీ నుండి మంత్ర దీక్ష స్వీకరించనున్నారు. దీక్షార్థులు "మూర్తిత్రయ జీవిత చరిత్రలు, కథామృతం" తప్పనిసరిగా చదివి, నియమ-నిబంధనలు పాటించి 23వ తేదీ గురువారం సాయంత్రం లోగా హైదరాబాద్ రామకృష్ణ మఠం చేరుకోవాలని, హైదరాబాద్ రామకృష్ణ మఠంలోనే ఉచిత వసతి-అన్న ప్రసాద సౌకర్యాలు కల్పించ బడుతాయని, ఇతర భక్తులు స్వామీజీ దర్శనం చేసుకోవడానికి, వారి ఆశీస్సులు పొందడానికి 26 వ తేదీ ఉదయం 10 గంటలనుండి అవకాశం కల్పించ బడింది, వారికి అన్నప్రసాద సౌకర్యం ఉంటుందని, మంత్ర దీక్షార్థులు లేదా ఇతర భక్తులు వైరల్ ఫీవర్ లేదా ఇతరత్రా కారణాలతో బాధపడేవారు రాకూడదని, హనుమకొండ సేవా సమితి అధ్యక్షులు కటంగూరి సత్యనారాయణ రెడ్డి తెలియజేశారు.

# సంక్షోభంలో విద్యారంగం..

**మూసివేసిన 14 పాఠశాలలను వెంటనే తెరిపించాలి: సీపీఎం మండల కార్యదర్శి వర్థం సైదులు**



**అచ్చంపేట:** తెలంగాణలో ప్రభుత్వ విద్యా వ్యవస్థ తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, బడుగు, బలహీన వర్గాలు మరియు గిరిజన, ఆదివాసీ విద్యార్థులకు విద్య అందని ద్రాక్షలా మారిందని భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్ట్) అచ్చంపేట మండల కార్యదర్శి వర్థం సైదులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వ విద్యారంగంలోని సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఎం ఆధ్వర్యంలో అచ్చంపేట ఆర్డీవో (=ఖా) కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి, అనంతరం డిప్యూటీ తహశీల్దార్ (ఖ) నజీర్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వర్థం సైదులు మాట్లాడుతూ.. అచ్చంపేట మండలంలో నక్కెర్లపెంట, దర్శన్‌గడ్డ, వంకమూతి తండా, పెద్దవాగు తండా, కుర్ర తండా, కేశవ తండా, దుబ్బ తండా, మార్లబాండ్ తండా తదితర గిరిజన తండాల్లోని మొత్తం 14 పాఠశాలలను పూర్తిస్థాయిలో మూసివేయడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. ఒకపక్క ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేస్తామని చెబుతూనే, మరోపక్క ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ విద్యార్థులకు విద్యను దూరం చేసేలా బడులను మూసివేస్తున్నారని కాంగ్రెస్ ప్రభుత్వంపై విమర్శలు గుప్పించారు. ఉపాధ్యాయుల డిప్యూటేషన్లను తక్షణమే రద్దు చేసి, ఖాళీగా ఉన్న టీచర్ పోస్టులను భర్తీ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. దెబ్బతిన్న పాఠశాల భవనాలకు మరమ్మతులు చేపట్టి మౌలిక వసతులు కల్పించాలని, విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ప్రభుత్వం తన వైఖరిని మార్చుకుని ప్రభుత్వ విద్యా రంగాన్ని కాపాడకపోతే సీపీఎం ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళనలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సీపీఎం టౌన్ సెక్రటరీ రాములు, నాయకులు చరణ్, లక్ష్మణ్, ఇస్సాక్, మల్లేష్, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

## రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ

# గోదావరిఖనిలో కాంగ్రెస్ ధర్నా

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 22(స్కై న్యూస్)** ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎప్పటికీ సహించదు -- ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ గోదావరిఖనిలో ఢిల్లీలో నీట్ పేపర్ లీకేజీ వ్యవహారంలో కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ జరిగిన నిరసన కార్యక్రమంలో నిరుద్యోగ యువతపై దాడి చేయడాన్ని నిరసిస్తూ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నివాసం ఎదుట చేపట్టిన ఆందోళనలో పాల్గొన్న లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని ఖండిస్తూ బుధవారం గోదావరిఖని మున్సిపల్ కార్యాలయం ఎదుట రాజీవ్ రహదారిపై ఎన్.ఎస్.యు.ఐ ఆధ్వర్యంలో ధర్నా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ... లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించిందని, ప్రజల తరఫున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య విలువలను అవమానపరచడమేనని అన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్టులు





చేయడం, విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సంస్థలను ప్రయోగించడం బీజేపీ ప్రభుత్వంలో నిత్యకృత్యంగా మారిందని విమర్శించారు. ప్రజాస్వామ్యంలో భిన్నాభిప్రాయాలను గౌరవించాల్సిన కేంద్ర ప్రభుత్వం నిరంకుశ ధోరణితో వ్యవహరించడం అత్యంత దురదృష్టకరమని పేర్కొన్నారు. దేశ రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని, ప్రజల హక్కులను పరిరక్షించేందుకు కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ ముందుంటుందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం జరుగుతున్న ఈ పోరాటంలో ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తగ్గబోమని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో రామగుండం నగర మేయర్, మహంకాళి స్వామి డిప్యూటీ మేయర్, కార్పొరేషన్ అధ్యక్షుడు,బొంతల రాజేశ్ పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ చైర్మన్, అంతయ్య గౌడ్ కార్పొరేటర్లు, నెలకంటి రాము, యుగంధర్,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కాల్వ లింగ స్వామి, తిప్పారపు శ్రీనివాస్ ,రాజకుమార్, బెందే నాగభూషణం గౌడ్, శంకర్,రవికార్యకర్తలు, యువజన ప్రతినిధులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# దౌదర్పల్లి ప్లాట్ల లబ్ధిదారులకు హైకోర్టు ద్వారా న్యాయము

**లబ్ధిదారుల ప్రతినిధి మరియు అధ్యక్షులు సీనియర్ సిటిజన్ ఫోరం**



**జోగులాంబ గద్వాల జూలై 22 (స్కై న్యూస్):** గద్వాల పట్టణం దౌదరిపల్లి గ్రామ శివారులోని సర్వే నంబర్ 968, 969,979,980 983,984 లలో ఆర్థికంగా వెనుకబడిన ఎస్సీ, ఎస్ టి, బీసీ, మైనారిటీ, ఈ డబ్ల్యూ ఎస్ వర్గాల వారికి 2013లో ఇందిరమ్మ ఇండ్ల పథకంలో కాంగ్రెస్ ప్రభుత్వం మంజూరు కాబడిన పట్టా సర్టిఫికెట్లు ఉన్నప్పటికీ గత ప్రభుత్వం వారికి కేటాయించిన స్థలంలో నర్సింగ్ కళాశాల మరియు ఏరియా ఆసుపత్రి నిర్మాణముల కొరకు కేటాయించిన సందర్భంలో బాధితులు 2022 సంవత్సరం లో రాష్ట్ర హైకోర్టును ఆశ్రయించగా ఉన్నత న్యాయస్థానము బీదల పక్షాన కేసు మొదటి విడతగా తుది తీర్పు డబ్ల్యూ బి నెంబర్ 28 124 అండ్ బ్యాచ్ 20 22. 24,4,26 సంవత్సరము లో లబ్ధిదారులకులబ్ధిదారులకు డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు కేటాయింపు ఉత్తర్వులు ఇచ్చినారు. అట్టి ఉత్తర్వుకాపిని జిల్లా కలెక్టర్ కి ఇవ్వగా వారు సానుకూలంగా స్పందిస్తూ తప్పనిసరిగా హైకోర్టుఉత్తర్వులను పరిగణలోకి తీసుకుంటానని చెప్పడం జరిగింది. తరువాయి లబ్ధిదారుల ప్రతినిధి కలెక్టర్ కిడబల్ బెడ్ రూమ్ ఇండ్ల మొత్తము 615 మంది లబ్ధిదారులు హైకోర్టు నందు కేసు వేయగా మొదటి విడతగా పైన కనబరిచిన ఉత్తర్వులు పోగా మిగిలిన వాటికి కూడా త్వరలో తీర్పు వెలువడనున్నదని దాన్ని కూడా కలెక్టర్ స్పందించి అన్ని వచ్చిన తర్వాత డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల కేటాయింపులు జరుపబడునని హామీ ఇచ్చినారు. వీరితోపాటు ఎస్ పి అచ్చన్న గౌడ్ పాల్గొన్నారు.

# ముంగనూరు ప్రభుత్వ భూములను పరిరక్షించాలి

**రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు మాజీ ఎంపీ డా. బూర నర్సయ్య గౌడ్ వినతి**

**రంగారెడ్డి జులై 22;** రంగారెడ్డి జిల్లా, రంగారెడ్డి జిఇబ్రహీంపట్నం నియోజకవర్గం తుర్కయమజల్ మున్సిపాలిటీ పరిధిలోని ముంగనూరు గ్రామంలో ప్రభుత్వ భూముల అక్రమ మార్పిడి, రికార్డులలో అక్రమ మార్పులు, నిషేధిత జాబితా నుంచి తొలగింపు, ప్రైవేటు వ్యక్తుల పేర్లపై నమోదులు జరిగినట్లు అందుబాటులో ఉన్న అధికారిక రికార్డులు, ఎన్‌కంబ్రెన్స్ సర్టిఫికెట్లు (జుజ), ధరణి/భూ భారతి వివరాలు మరియు పత్రికా కథనాల ఆధారంగా తీవ్ర అవకతవకలు చోటుచేసుకున్నాయని మాజీ ఎంపీ, బీజేపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బూర నర్సయ్య గౌడ్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో రంగారెడ్డి జిల్లా కలెక్టర్‌కు సమగ్ర వినతిపత్రాన్ని సమర్పించి, ముంగనూరు గ్రామంలోని లిసర్వే నంబర్లు 44/2, 44/4, 44/5 మరియు వాటి సబ్‌డివిజన్లు (44/6, 44/8, 44/9, 44/10, 44/11)లిలో జరిగిన అక్రమాలపై పూర్తి స్థాయి విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూములపై జరిగిన పాస్‌బుక్ సవరణలు, రీ-నంబరింగ్, చీూూూ మార్పిడులు, రిజిస్ట్రేషన్లపై సమగ్ర విచారణ చేపట్టాలని, అక్రమంగా జరిగిన పట్టాలు, రిజిస్ట్రేషన్లు, చీూూూ అనుమతులను రద్దు చేయాలని, సంబంధిత భూములను తిరిగి నిషేధిత జాబితాలో చేర్చి ప్రభుత్వ ఆధీనంలో ఉంచాలని, బాధ్యులైన రెవెన్యూ అధికారులు, ఇతర సంబంధిత అధికారులపై



శాఖాపరమైన మరియు క్రిమినల్ చర్యలు తీసుకోవాలని, విచారణ పూర్తయ్యే వరకు ఆ భూముల్లో ఎలాంటి నిర్మాణాలు, అభివృద్ధి పనులు, మూడో వ్యక్తికి హక్కుల బదిలీ జరగకుండా చర్యలు తీసుకోవాలని కోరారు. ప్రభుత్వ భూముల పరిరక్షణలో రాజీ పడకూడదని, ప్రజల ఆస్తులను కాపాడేందుకు పారదర్శక విచారణ జరిపి నిజాలను వెలికితీయాలని డా. బూర నర్సయ్య గౌడ్ జిల్లా కలెక్టర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఎలిమినేటి నర్సింహా రెడ్డి గారు, జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ యాదవ్ బోసుపల్లీ ప్రతాప్ , కొత్త రాంరెడ్డి గారు, బచ్చుగళ్ళ రమేష్ , కొండ్రు పురుషోత్తం, లక్ష్మీపతి గారు, అశోక్ గారు , గణేశ్ గౌడ్ , శ్రీదేవి జిల్లా, మండల నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు...

# బి ఎల్ ఓ చంద్రకళకు ఘనంగా సన్మానం

**మక్తల్ జూలై 22 ( స్కై న్యూస్ )** నారాయణపేట జిల్లా మక్తల్ కేంద్ర ఎన్నికల ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ప్రత్యేక సమగ్ర సవరణ ( ఎస్ ఐ ఆర్) లో భాగంగా నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని గుర్లపల్లి 148వ పోలింగ్ బూత్ పరిధిలో 100 శాతం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన బిఎల్ఓ కొత్త మాలే చంద్రకళ లింగారెడ్డిని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి జి. బలరాం రెడ్డి ఆధ్వర్యంలో గ్రామస్తులు బుధవారం ఘనంగా సన్మానించారు. పోలింగ్ బూత్ పరిధిలో మొత్తము 576 మంది ఓటర్లకు గాను 522 మందికి ఫామ్స్ ను అందజేయగా. వారందరి వివరాలను సక్రమంగా ఆన్లైన్లో నమోదు చేసి ఎస్ ఐ ఆర్ ప్రక్రియను పూర్తి చేయడం జరిగిందన్నారు. ఇందుకుగాను ఆమె చేసిన కృషిని కొనియాడారు. బుధవారం పూలమాల



శాలువలతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షుడు ప్రతాప్ రెడ్డి. ఉప సర్పంచ్ మల్లేష్. నాయకులు కే. లింగారెడ్డి. కె. పాపిరెడ్డి. సాయి. సునీల్. వెంకట్ రెడ్డి. తదితరులు పాల్గొన్నారు.

# ప్రధానమంత్రి మోదీని అవమానించే కాంగ్రెస్ పార్టీ తీరు హేయనీయం

**తీవ్రంగా ఖండించిన బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్**

**దమ్ముంటే పార్లమెంటులో చర్చకు రావాలి**



**హైద్రాబాద్ జులై 22** :ప్రధానమంత్రి నరేంద్ర మోదీనిఅవమానించేలా కాంగ్రెస్ పార్టీ వ్యవహరించిన తీరు హేయనీయమని బీజేపీ రాష్ట్ర మీడియా ప్యానెలిస్ట్ డాక్టర్ ప్రభా గౌడ్ తీవ్రంగా ఖండించారు. ప్రధానమంత్రి నివాసం ముందు కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ నిర్వహించిన రాజకీయ నాటకానికి నిరసనగా, తెలంగాణ బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రాంచందర్ రావు నాయకత్వంలో నాంపల్లిలోని బీజేపీ రాష్ట్ర కార్యాలయం నుంచి గాంధీ భవన్ ముట్టడికి భారీ నిరసన ఖర్యాలీగా బయలుదేరిన బీజేపీ నాయకులు, కార్యకర్తలను పోలీసులు అడ్డుకుని అక్రమంగా అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్య హక్కులపై దాడి చేయడమేనని డాక్టర్ ప్రభా గౌడ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ, నీట్ అంశంపై పార్లమెంట్‌లో చర్చకు కేంద్ర ప్రభుత్వం సిద్ధంగా ఉన్నప్పటికీ, రాహుల్ గాంధీ మరియు కాంగ్రెస్ పార్టీ పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా అడ్డుకోవడం వెనుక వారి రాజకీయ ఉద్దేశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని అన్నారు. దమ్ముంటే పార్లమెంటులో చర్చకు రావాలని ప్రభా గౌడ్ డిమాండ్ చేశారు. దేశంలో గందరగోళం, అరాచకం సృష్టించాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ వీధి రాజకీయాలను ప్రోత్సహిస్తూ, ఉద్దేశపూర్వకంగా అడ్డంకులు సృష్టించడం అత్యంత బాధ్యతారాహిత్యమైన చర్య అని ఆమె విమర్శించారు. దేశ ప్రయోజనాల కంటే రాజకీయ స్వార్థానికే కాంగ్రెస్ పార్టీ పెద్దపీట వేస్తోందనడానికి ఈ ఘటన మరో నిదర్శనమని డాక్టర్ ప్రభా గౌడ్ అన్నారు. ప్రజాస్వామ్య విలువలను పరిరక్షించాల్సిన బాధ్యత ప్రతిపక్ష పార్టీలపై కూడా ఉందని, పార్లమెంట్‌ను సజావుగా నడవనివ్వకుండా ప్రజాస్వామ్య వ్యవస్థను దెబ్బతీయడం సరికాదని ఆమె పేర్కొన్నారు. చివరగా, బీజేపీ నాయకులు, కార్యకర్తలపై నమోదైన అక్రమ అరెస్టులను వెంటనే ఉపసంహరించుకోవాలని, కాంగ్రెస్ పార్టీ ప్రజలను తప్పుదారి పట్టించే రాజకీయాలకు స్వస్తి పలకాలని డాక్టర్ ప్రభా గౌడ్ డిమాండ్ చేశారు.

# తొలి ఏకాదశి సందర్భంగా రాజన్న ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు



**వేములవాడ జులై 22 స్కై న్యూస్:** తొలి ఏకాదశి సందర్భంగా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో జూలై 25న ప్రత్యేక అభిషేకాలు నిర్వహించనున్నట్లు ఆలయ అధికారులు తెలిపారు. శనివారం ఉదయం లి6:45 గంటల నుంచిలి రాజరాజేశ్వర స్వామివారి అభిషేకాలు, అలాగే శ్రీ భీమేశ్వర స్వామి ఆలయంలో ఉదయం 6:45 గంటల నుంచి అభిషేకాలు నిర్వహిస్తామని వెల్లడించారు. మరుసటి రోజు జూలై 26 ఆదివారం ఉదయం 6:00 గంటల నుంచి సుబ్రహ్మణ్య స్వామివారి అభిషేకాలు జరుగుతాయని పేర్కొన్నారు. అభిషేకం, ప్రత్యేక దర్శనం చేసుకునే భక్తులు నిర్ణీత సమయాలను గమనించి ఆలయానికి రావాలని కార్యనిర్వహణాధికారి విజ్ఞప్తి చేశారు.

వార్తాతరంగాలు



# బిజెపి నేతల అరెస్టు హక్కులను కాలరాయడమే....

**మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు పద్మా యాదవ్**



**నాగర్ కర్నూల్ జులై 22 (స్కై న్యూస్)** కాంగ్రెస్ పార్టీ ప్రధాని నివాసం వద్ద అరాచకం సృష్టించేందుకు ప్రయత్నిస్తూ దేశంలో ఉద్రిక్త పరిస్థితులను నెలకొల్పేందుకు చేసిన ప్రయత్నాలను నిరసిస్తూ హైదరాబాదులో శాంతియుతంగా నిరసన చేసేందుకు వెళుతున్న బిజెపి రాష్ట్ర అధ్యక్షులు రామచంద్రరావు తోపాటు బిజెపి మహిళా మోర్చా నాయకులను బిజెపి నాయకులు కార్యకర్తలను ముఖ్య నేతలను అరెస్టు చేయడం ప్రజాస్వామ్య హక్కులను కాల రాయడమేనని బిజెపి జిల్లా మహిళా మోర్చా అధ్యక్షురాలు పద్మ యాదవ్ మండిపడ్డారు. రాష్ట్రంలో ప్రజా పాలన ముసుగులో రాక్షస పాలన సాగిస్తూ ప్రశ్నించే గొంతుకులను ప్రజాస్వామ్య ఉద్యమాలను అణిచివేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం అన్ని రాష్ట్రాలకు సముచిత ప్రాధాన్యత కల్పిస్తూ విద్యార్థి హక్కులను పరిరక్షిస్తూ ముందుకు సాగుతూ ఉంటే రాజకీయ దురుద్దేశంతో ప్రపంచంలోనే గుర్తింపు పొందిన ప్రధాని నరేంద్ర మోడీ ఇంటి వద్ద నిరసనల పేరుతో అరాచకాలు చేసేందుకు కుట్రలు చేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్ష సాధింపుతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తుందని ప్రజాస్వామ్యబద్ధంగా బిజెపి పోరాటం చేస్తుందని నియంతృత్వ రాచరిక పాలనకు వ్యతిరేకంగా మహిళా మోర్చా పోరాటాలకు సన్నద్ధమవుతుందని తెలిపారు

# శ్రీ భీమేశ్వర స్వామివారిని దర్శించుకున్న జూనియర్ సివిల్ జడ్జి



**వేములవాడ జులై 22 స్కై న్యూస్:**రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి దేవస్థానం అనుబంధ ఆలయమైన శ్రీ భీమేశ్వర స్వామివారిని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, అమరావతికి చెందిన జూనియర్ సివిల్ జడ్జి లిఖిత బుధవారం తమ కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామివారికి అభిషేకం నిర్వహించి, కుటుంబ సభ్యులతో కలిసి భక్తిశ్రద్ధలతో ప్రత్యేక దర్శనం చేసుకుని స్వామివారి ఆశీస్సులు పొందారు. అనంతరం స్వామివారి మండపంలో ఆలయ అర్చకులు, వేద పండితులు లిఖిత, వారి కుటుంబ సభ్యులకు స్వామి-అమ్మవార్ల శేష వస్త్రాలు, లడ్డూ ప్రసాదాన్ని అందజేసి వేదాశీర్వచనం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ పర్యవేక్షకులు జి. శ్రీనివాస్ శర్మ, ప్రోటోకాల్ పర్యవేక్షకులు పెరుక శ్రీనివాస్, ఆలయ ఉద్యోగులు మరియు కోర్టు సిబ్బంది పాల్గొన్నారు.



# లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే కఠిన చర్యలు తప్పవు...



**నాగర్ కర్నూల్ జులై 22 (స్కై న్యూస్)** గర్భవతులకు స్కానింగ్ చేసే సందర్భంలో ప్రైవేటు స్కానింగ్ కేంద్రాలు లింగ నిర్ధారణ పరీక్షలు చేస్తే వాటిపై కఠినంగా చర్యలు తీసుకుంటామని జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కృష్ణ హెచ్చరించారు బుధవారం పట్టణంలోని పలు స్కానింగ్ సెంటర్లను ఆకస్మికంగా తనిఖీ చేశారు సందర్భంగా ఆయన గర్భవతుల పరీక్షల నిర్వహించిన వారి రికార్డులను ఫారం ఎఫ్ లను పరిశీలించారు. పలు కేంద్రాలలో పరీక్షలకు హాజరైన గర్భవతులతో మాట్లాడుతూ పరీక్షలు ఎందుకు చేయించుకుంటున్నారో ఏ డాక్టర్ పంపారు తెలుసుకొని ప్రస్తుతం ఎన్నో గర్భం పిల్లల సంఖ్య తదితర వివరాలను తెలుసుకొని లింగ నిర్ధారణ పరీక్షల నిషేధ చట్టం 1994 నిబంధనలు 96 ప్రకారం పరీక్షలు చేసుకోకూడదని లింగ నిర్ధారణ పరీక్షలు చేయించుకున్న వారిని మరియు ప్రోత్సహించిన వారిని శిక్షిస్తామని హెచ్చరించారు. లింగ నిర్ధారణ పరీక్షలను ప్రోత్సహించే వైద్యుల మెడికల్ కౌన్సిల్ వారికి ఫిర్యాదు చేసి ప్రాక్టీస్ చేయకుండా చూస్తామన్నారు ప్రతి ప్రైవేటు ఆసుపత్రిలో అందించే సేవలు ఫీజుల వివరాల పట్టికను అందుబాటులో ఉంచాలని ఆదేశించారు ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి డాక్టర్ కె రవికుమార్ ఉప జిల్లా మాస్ మీడియా అధికారి రాజగోపాలాచారి డిపిఓ రేణయ్యా ఏపీవోలు బాలస్వామి నిరంజన్ తదితరులు పాల్గొన్నారు



# మేడ్చల్ మండల రేషన్ డీలర్ల సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక!



**మేడ్చల్, జులై 22( వార్తా తరంగాలు)**మేడ్చల్ మండల రేషన్ డీలర్ల సంఘం నూతన అధ్యక్ష, కార్యవర్గాలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. మండలంలోని రేషన్ డీలర్లంతా సమావేశమై నూతన నాయకత్వాన్ని ఎన్నుకున్నారు. ఈ ఎన్నికలో భాగంగా సంఘం ఉపాధ్యక్షులుగా రామచందర్ నాయక్ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా వి. పద్మారెడ్డి.లను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా నూతన కార్యవర్గ ఎన్నికకు సంపూర్ణ మద్దతు తెలిపి, సహకరించిన మురళి, డి. మోహన్, నవాజ్, సిద్ధం, రామకృష్ణ చారీ, వెంకటేష్, నరేష్, మహేష్, బిక్షపతి, భాస్కర్ తదితర డీలర్లందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మండలంలోని రేషన్ డీలర్ల సంక్షేమం కోసం, వారి సమస్యల పరిష్కారం కోసం నూతనంగా ఎన్నికైన నాయకత్వం ఐక్యంగా కృషి చేస్తుందని సభ్యులు ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## బిజెపి ప్రభుత్వాన్ని యువతనే గద్దె దింపుతుంది

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన ఆది శ్రీనివాస్

బీజేపీ ప్రభుత్వాన్ని యువతనే గద్దె దింపుతుంది
రాహుల్ గాంధీ అరెస్టును ఖండించిన కాంగ్రెస్ నేతలు
ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్.
నీట్ పేపర్ లీకేజీపై కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు.
బీజేపీ వైఫల్యంతో యువత భవిష్యత్తు ప్రశ్నార్థకం.
సిరిసిల్ల గాంధీ విగ్రహం వద్ద శాంతియుత నిరసన.
డీసీసీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం.




**వేములవాడ జులై 22 స్కై న్యూస్ :**కాంగ్రెస్ పార్టీ అధిష్టానం పిలుపుమేరకు సిరిసిల్ల పట్టణంలోని గాంధీ విగ్రహం వద్ద జిల్లా కాంగ్రెస్ కమిటీ (డీసీసీ) అధ్యక్షుల ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు శాంతియుతంగా నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఢిల్లీలో ప్రధాని నివాసం ముందు శాంతియుతంగా నిరసన తెలిపిన లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీతో పాటు ఇతర ప్రతిపక్ష నాయకులను అరెస్ట్ చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు గా వేములవాడ ఎమ్మెల్యే అది శ్రీనివాస్, గ్రంధాలయం చైర్మన్ సత్యనారయణ గౌడ్, నియోజకవర్గం కో ఆర్డినేటర్ విచ్చేశారు. అది శ్రీనివాస్ మాట్లాడుతూ.. నీట్ పరీక్షలో జరిగిన అవకతవకలు, పేపర్ లీకేజీలకు నైతిక బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. బీజేపీ ప్రభుత్వ అసమర్థత కారణంగానే పేపర్ లీకేజీలు జరిగాయని, దీంతో లక్షలాది మంది యువత భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారిందని విమర్శించారు. రాహుల్ గాంధీని అరెస్ట్ చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమైన చర్య అని,ముక్కు నుండి రక్తం కారుతున్న పోలీసులు ఏడ్చుకుంటూ పోయారని శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తున్న నాయకులు, యువతపై పోలీసులతో బలప్రయోగం చేయించడం బీజేపీ ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ నాయకులు ఆరోపించారు. యువతపై లాఠీ ఛార్జ్ చేసిన బీజేపీ ప్రభుత్వాన్ని గద్దె దింపే రోజులు దగ్గరపడ్డాయాని హెచ్చరించారు. శాంతియుతంగా సాగుతున్న నిరసనను ఉద్రిక్త పరిస్థితులకు దారి తీసేలా వ్యవహరించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని కాంగ్రెస్ నాయకులు విమర్శించారు. వెంటనే కేంద్ర మంత్రి దర్మేంద్ర ప్రధన్ ని తక్షణమే రాజీనామా చెయ్యాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమం లో జిల్లా నాయకులు, మార్కెట్ కమిటీ చైర్మన్ లు, మండల అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్**

**రూ.49.50 లక్షలతో డంపింగ్ యార్డు సీసీ రోడ్డుకు భూమిపూజ**

**వేములవాడ జులై 22 స్కై న్యూస్:**వేములవాడ పట్టణాన్ని ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దడమే లక్ష్యం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు.. వేములవాడ పట్టణ పరిశుభ్రతకు అవసరమైన మౌలిక వసతుల కల్పనలో భాగంగా బుధవారం రూ.49.50 లక్షల వ్యయంతో నిర్మించనున్న డంపింగ్ యార్డుకు వెళ్లే మార్గానికి అప్రోచ్ సీసీ రోడ్డు నిర్మాణానికి,టాయిలెట్ బ్లాక్ నిర్మాణం కోసం రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ముఖ్య అతిథిగా హాజరై భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో తడి చెత్త, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించి డంపింగ్ యార్డుకు తరలించే విధానాన్ని ప్రజలు విజయవంతం చేయాలని కోరారు. చెత్త నిర్వహణను శాస్త్రీయ పద్ధతిలో అమలు చేయడం ద్వారా పరిశుభ్రమైన వాతావరణంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపడుతుందని అన్నారు. డంపింగ్ యార్డుకు వెళ్లే వాహనాలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఉండేందుకే సీసీ రోడ్డు నిర్మాణాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. వేములవాడ పట్టణాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడమే ప్రభుత్వ లక్ష్యమని విప్ పేర్కొన్నారు. డ్రైనేజీ వ్యవస్థ ఆధునీకరణ, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, రోడ్ల విస్తరణ, మురుగునీరు మూలవాగు, గుడి చెరువులోకి చేరకుండా చర్యలు చేపడుతున్నామని చెప్పారు.



ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక చొరవతో రాజరాజేశ్వర స్వామి ఆలయ అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని, ఇప్పటికే సుమారు 45 శాతం పనులు పూర్తయ్యాయని తెలిపారు. దాదాపు 50 ఏళ్లుగా ఎదురుచూస్తున్న రోడ్డు విస్తరణ, నాలుగు లైన్ల మూడో వంతెన నిర్మాణం తుది దశకు చేరుకుందని, భూసేకరణకు రూ.6.90 కోట్లకు పైగా వ్యయం చేశామని వెల్లడించారు. ఆలయ అభివృద్ధితో పాటు పట్టణ మౌలిక వసతులను కూడా సమాంతరంగా అభివృద్ధి చేస్తున్నామని చెప్పారు. సామాజిక భవనాల నిర్మాణానికి ప్రభుత్వం ప్రాధాన్యం ఇస్తోందని



పేర్కొంటూ ఎస్టీ భవన్, బీసీ భవన్, అంబేద్కర్ భవన్, క్రిస్టియన్ భవన్, షాదీఖానా తదితర భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు. పేదల సంక్షేమం కోసం ఇందిరమ్మ ఇళ్లు, రేషన్ కార్డుల పంపిణీ, సన్నబియ్యం, రైతులకు రూ.2 లక్షల వరకు రుణమాఫీ, మహిళలకు ఆర్టీసీ ఉచిత ప్రయాణం వంటి పథకాలను ప్రభుత్వం అమలు చేస్తోందని పేర్కొన్నారు. వేములవాడ పట్టణాభివృద్ధి, రాజన్న ఆలయాభివృద్ధిని రెండు కళ్లుగా భావించి ప్రభుత్వం ముందుకు సాగుతోందని, ఆలయ అభివృద్ధి పూర్తయిన తర్వాత ఉపాధి అవకాశాలు, పర్యాటక రంగం మరింత విస్తరించనున్నాయని అన్నారు. ప్రజల సహకారంతో వేములవాడను ఆదర్శ పట్టణంగా తీర్చిదిద్దుతామని పేర్కొన్నారు.

# జర్నలిస్టుల సమస్యలపై 27న ఛలో పార్లమెంట్

**-జంతర్ మంతర్ వద్ద ఒక రోజు ధర్నా**

**-పోస్టర్ ఆవిష్కరించిన టీడబ్ల్యూజేఎఫ్**

**హైదరాబాద్,జూలై 22:** కేంద్ర ప్రభుత్వం పరిష్కరించాల్సిన జర్నలిస్టుల సమస్యల పై ఈ నెల 27వ తేదీన “ఛలో పార్లమెంట్” కార్యక్రమం చేపడుతున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) రాష్ట్ర నాయకులు వెల్లడించారు. బుధవారం హైదరాబాద్ హైదర్ గూడలోని న్యూస్ సర్వీస్ సిండికేట్(ఎన్ ఎస్ ఎస్) లో జరిగిన మీడియా సమావేశంలో ఫెడరేషన్ అధ్యక్షుడు మామిడి సోమయ్య, ప్రధాన కార్యదర్శి తన్నీరు శ్రీనివాస్ లు ఛలో పార్లమెంట్ పోస్టర్ ను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు జరుతున్నందున దీర్ఘకాలంగా పెండింగ్ లో ఉన్న జర్నలిస్టుల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి, పార్లమెంట్ సభ్యుల దృష్టికి తీసుకువెళ్ళి పరిష్కరించాలని కోరుతూ ఈ కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పరిధిలో పరిష్కరించాల్సిన జర్నలిస్టుల రైల్వే రాయితీ పాస్ ల పునరుద్దరణ, జర్నలిస్టుల రక్షణకు పార్లమెంట్ లో ప్రత్యేక చట్టం చేయడం, రిటైర్డ్ జర్నలిస్టులకు జాతీయ పెన్షన్ పథకం, జాతీయ మీడియా కమీషన్ ఏర్పాటు, ఎలక్ట్రానిక్ మీడియా, డిజిటల్ మీడియాకు చట్టబద్ధత వంటి డిమాండ్ల ను వెంటనే పరిష్కరించాలని కోరారు. ఈ డిమాండ్ల సాధనకై 27న ఢిల్లీలోని పార్లమెంట్ (జంతర్ మంతర్) వద్ద ఒక రోజు ధర్నా నిర్వహించనున్నట్లు తెలిపారు. దేశవ్యాప్తంగా జర్నలిస్టులకు రైలు ప్రయాణ చార్జీల్లో 50 శాతం రాయితీ కల్పిస్తూ దాదాపు



పదిహేనేళ్ళ పాటు కొనసాగిన రైల్వే రాయితీని కేంద్ర ప్రభుత్వం కోవిడ్ సందర్భంగా నిలిపివేసిందని, ఈ సదుపాయాన్ని తిరిగి పునరుద్దరించకపోవడంతో దేశవ్యాప్తంగా జర్నలిస్టులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. జర్నలిస్టుల రైల్వే రాయితీ పాసులను పునరుద్దరించాలని వారు డిమాండ్ చేశారు. అదేవిధంగా దేశవ్యాప్తంగా మీడియా రంగం విస్తరించిన నేపథ్యంలో వివిధ సమస్యలను పరిష్కరించేందుకు ప్రెస్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా స్థానంలో “నేషనల్ మీడియా కమీషన్” ఏర్పాటు చేయాలని వారు కోరారు. అదేవిధంగా వివిధ రాష్ట్రాలలో అనేకమంది రిటైర్డ్, సీనియర్ జర్నలిస్టులకు ఎటువంటి ఆదాయ వనరులు లేక ఆర్థిక ఇబ్బందులు ఎదురవుతున్నాయయని, కొన్ని రాష్ట్రాలలో రిటైర్డ్ జర్నలిస్టులకు ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ స్కీం అమలు చేస్తున్నప్పటికి జాతీయ స్థాయిలో పెన్షన్ స్కీం లేకపోవడం వల్ల మిగతా రాష్ట్రాలలో ఈ స్కీం అమలుకావడంలేదని,అందుకే దేశవ్యాప్తంగా ఒకే పెన్షన్ విధానం ఉండేలా “జాతీయ పెన్షన్ పథకం” అమలు చేయాలని వారు కేంద్ర ప్రభుత్వాన్ని కోరారు. అనేక రాష్ట్రాలలో జర్నలిస్టులపై జరుగుతున్న దాడులు, హత్యలు, అక్రమ కేసులు వంటి వాటిని అరికట్టేందుకు పార్లమెంట్ లో “జర్నలిస్టుల రక్షణ చట్టం” తీసుకురావాలని వారు డిమాండ్ చేశారు. ఎలక్ట్రానిక్, డిజిటల్ మీడియాలకు పూర్తి స్థాయిలో చట్టబద్దత కల్పించాలని అన్నారు. అదేవిధంగా పాత్రికేయ సంఘాలకు,జర్నలిస్ట్ హౌసింగ్ సొసైటీలకు ప్రభుత్వ భూముల కేటాయింపును నిరాకరిస్తూ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును సమీక్షించి, దేశవ్యాప్తంగా పాత్రికేయులకు ఇళ్ళస్థలాలు కేటాయించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని వారు విజ్ఞప్తి చేశారు. ఈ డిమాండ్ల సాధనకై 27న జరిగే “ఛలో పార్లమెంట్” కార్యక్రమంలో రాష్ట్రంలోని అన్ని జిల్లాల నుంచి జర్నలిస్టులు, టీడబ్ల్యూజేఎఫ్ బాధ్యులు పాల్గొంటారని, అదేవిధంగా ఢిల్లీ, యూపీ తదితర రాష్ట్రాలకు చెందిన ఇండియన్ ఫెడరేషన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్(ఐఎఫ్ డబ్ల్యూజే) నాయకులు కూడా ధర్నాలో పాల్గొంటారని తెలిపారు. ధర్నా అనంతరం పలువురు కేంద్ర మంత్రులు, పార్లమెంటు సభ్యులను కలిసి తమ డిమాండ్లతో కూడిన వినతిపత్రాలు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. మీడియా సమావేశంలో ఫెడరేషన్ జాతీయ కౌన్సిల్ సభ్యుడు కుంచం శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు పి. అశోక్ కుమార్ గౌడ్, హైదరాబాద్ జిల్లా కన్వీనర్ వి. రవికుమార్, రంగారెడ్డి జిల్లా కో-కన్వీనర్ నంబి పర్వతాలు తదితరులు పాల్గొన్నారు.

# రాహుల్ గాంధీ అరెస్టును ఖండిస్తూ దేవరకద్రలో భగ్గుమన్న కాంగ్రెస్ శ్రేణులు

**దేవరకద్ర జులై 22 (స్కై న్యూస్);** ప్రజాస్వామ్యాన్ని అణచివేసే ప్రయత్నాలను కాంగ్రెస్ ఎప్పటికీ సహించదు. ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో బుధవారం రాయచూర్ హైవేపై పెద్ద ఎత్తున నిరసన వ్యక్తం చేసిన కాంగ్రెస్ నాయకులు, మీ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ లక్షలాది మంది నీట్ విద్యార్థుల నిరసన వ్యక్తం చేసి, కేంద్ర ప్రభుత్వ తీరు లోకసభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీని అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండించారు. భారత రాజ్యాంగం ప్రతి పౌరుడికి శాంతియుతంగా నిరసన తెలిపే హక్కును కల్పించదని ప్రజల తరపున ప్రశ్నించే ప్రతిపక్ష నాయకుడిని అరెస్టు చేయడం ప్రజాస్వామ్య



విలువలనుఅవమానపరిచడమే నని అన్నారు. ప్రతిపక్షం ప్రశ్నిస్తే అరెస్టులు చేయడం విమర్శిస్తే కేంద్ర దర్యాప్తు సమస్యలను ప్రయోగించడం బిజెపి ప్రభుత్వంలో నిత్యకృతముగా మారిందని విమర్శించారు.

# లీకేజీ వల్లే విద్యార్థుల ప్రాణత్యాగాలు

కేంద్ర విద్యా శాఖ మంత్రిని బర్తరఫ్ చేయాలి.
హక్కుల సాధన పోరాటాలకు అండగా నిలుస్తాం.
కేంద్ర ప్రభుత్వాన్ని తరిమికొట్టేందుకు విద్యార్థులు సన్నద్ధం కావాలి .
యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో దిష్టిబొమ్మల దగ్ధం.









**నాగర్ కర్నూల్ జులై 22(స్కై న్యూస్)** కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహించిన నీట్ పరీక్ష పత్రాల లీకేజీల వల్ల మనస్థాపానికి గురై 14 మంది విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకున్నారని వీటికి బాధ్యత వహించి ప్రధాని నరేంద్ర మోడీ తన పదవికి రాజీనామా చేయడంతో పాటు కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ ను భర్తరఫ్ చేయాలని ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి డిమాండ్ చేశారు బుధవారం యువజన కాంగ్రెస్ ఆధ్వర్యంలో అంబేద్కర్ చౌరస్తాలో ధర్నా నిర్వహించి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు కార్యక్రమానికి యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్ అధ్యక్షత వహించగా కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి మాట్లాడుతూ ఎంతోమంది తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రయోజకులుగా మార్చేందుకు శ్రమటోర్చి వైద్య విద్య పరీక్షలకు ఇంజనీరింగ్ పరీక్షలకు వారి పిల్లలకు ఫీజులు కట్టి పరీక్షలకు సిద్ధం చేస్తే కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల ప్రశ్నాపత్రాలు లీకేజీ తో మనస్థాపానికి గురై ఆత్మహత్యలు చేసుకున్నారని దీనికి ప్రధాని నరేంద్ర మోడీ కేంద్ర విద్యా శాఖ మంత్రి బాధ్యత వహించాలని డిమాండ్ చేశారు. వేలాదిమంది విద్యార్థులు ఢిల్లీలో శాంతియుతంగా నిరసన వ్యక్తం చేసేందుకు ప్రయత్నించగా హోం శాఖ మంత్రి అమిత్ షా ప్రమేయంతో పోలీసులు విద్యార్థులపై భాష్ప వాయువు ప్రయోగించి లాఠీచార్జి చేయడాన్ని నిరసిస్తూ కాంగ్రెస్ పార్టీ అధినేత కాబోయే ప్రధాని రాహుల్ గాంధీతో పాటు ప్రియాంక గాంధీ మల్లికార్జున కార్గేలు నిరసనలో పాల్గొంటే వారిని అక్రమంగా అరెస్టు చేయించారని మండిపడ్డారు. అక్రమ అరెస్టులకు కాంగ్రెస్ శ్రేణులు భయపడేది లేదని న్యాయమైన విద్యార్థుల హక్కుల సాధన కోసం నిర్వహించే పోరాటాలకు దేశవ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తుందని అన్నారు. కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం పేద విద్యార్థులకు తీరని అన్యాయం చేసే విధంగా వ్యవహరించడం ఆందోళనలపై ఉక్కు పాదం మోపేలా అణిచివేయడం సహించేది లేదని హెచ్చరించారు. విద్యార్థి లోకం నరేంద్ర మోడీ ప్రభుత్వాన్ని గద్దె దించే వరకు పోరాడాలని కేంద్ర ప్రభుత్వానికి చరమగీతం పాడాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ విద్యార్థి యువజన విభాగాలు నిర్వహించే పోరాటాలకు సంపూర్ణ మద్దతు ప్రకటించడం జరుగుతుందని కేంద్రం తన వైఖరిని మార్చుకోకపోతే అన్ని వర్గాలను సమైక్యం చేసి పోరాడుతామని హెచ్చరించారు. కేంద్ర ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో నిరసన వ్యక్తం చేసే హక్కును కాలరాసే విధంగా తమ పార్టీ నేతలు అరెస్టు చేయడం ప్రజాస్వామ్యానికి మంచిది కాదని అన్నారు. ఈ అంశంపై పార్లమెంట్లో చర్చించేందుకు అవకాశం కల్పించాలని దోషులను శిక్షించాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అరాచక పాలనకు పాల్పడుతూ నిరసనలను అడ్డుకుంటున్నారని అన్నారు ప్రశ్నాపత్ర లీకేజీ పై పారదర్శకంగా విచారణ జరిపించాలని కోరారు అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో మైనార్టీ సెల్ నాయకులు హబీబ్ మునిసిపల్ చైర్మన్ తీగల సురేంద్ర కుమార్ ప్రసంగించగా కార్యక్రమంలో యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు కొత్తపల్లి వినోద్ కుమార్ కాంగ్రెస్ పార్టీ జిల్లా అధికార ప్రతినిధి కృష్ణారెడ్డి జిల్లా కార్యదర్శి కొత్త శ్రీనివాసులు పట్టణ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి తోపాటు కౌన్సిలర్లు ప్రజా ప్రతినిధులు విద్యార్థులు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

## మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులుగా జి దామోదర్ యాదవ్



**చిన్న చిన్న కుంట జులై 22 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండల పరిధిలోని దమగ్నాపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి ఆధ్వర్యంలో చిన్న చింతకుంట మండలం సర్పంచ్ లు బుధవారం ఏకగ్రీవంగా జి దామోదర్ యాదవ్ ని చిన్న చింతకుంట మండలం సర్పంచ్ ల సంఘం అధ్యక్షుడు గా ఎన్నుకోవడం జరిగింది. ఈ సందర్భంగా దామోదర్ యాదవుని ఎమ్మెల్యే శాలువతో సన్మానం చేసి కృతజ్ఞతలు తెలిపారు. మండల సర్పంచ్ లు జి దామోదర్ యాదవ్ కు ధన్యవాదాలు తెలియజేశారు. మండల అభివృద్ధి తో పాటు మా సర్పంచుల సమస్యలపై కూడా నిరంతరం కృషి చేయాలని కోరడమైనది. వైస్ ప్రెసిడెంట్ గా కోట్ల ఆంజనేయులు, జనరల్ సెక్రెటరీగా డి రంజిత్ కుమార్ ట్రెజరర్ గా ఎం. భీమన్న గౌడ్ లతోపాటు అందరూ సర్పంచులు సభ్యులుగా ఉన్నట్లు తెలిపారు.

## సర్పంచులతో ముఖాముఖి సమావేశం ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి



**చిన్న చింతకుంట జులై 22 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండలం, దమగ్నాపూర్ గ్రామంలో బుధవారం చిన్నచింతకుంట మండల సర్పంచులతో ముఖాముఖి సమావేశమై, సర్పంచులతో ఆయా గ్రామాల్లో సమస్యలు అడిగి తెలుసుకుని, ప్రతి గ్రామానికి నూతనంగా పనులు మంజూరు చేసి, ప్రోసిడింగ్స్ అందజేసిన దేవరకద్ర ఎమ్మెల్యే జి. మధుసూదన్ రెడ్డి. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల సర్పంచులు పాల్గొన్నారు.

## మిల్లర్లు సిఎంఆర్ వడ్ల బకాయిలు చెల్లించాలి...

అదనపు కలెక్టర్ మధుమోహన్



**జోగులాంబ గద్వాల, జూలై 22(స్కై న్యూస్):** జిల్లాలోని రైస్ మిల్లర్లు 2022-23 రబీ సీజన్లో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల నుంచి సేకరించిన వడ్లకు సంబంధించిన బకాయిలను చెల్లించాల్సి ఉందని అదనపు కలెక్టర్ మధుమోహన్ అన్నారు. బుధవారం ఐడిఓసిలోని తన ఛాంబర్ లో అదనపు కలెక్టర్ రైస్ మిల్లర్లతో సమావేశమై మాట్లాడారు. మూడేళ్ల కిందట 36,814.800 మెట్రిక్ టన్నుల వడ్లను రైతుల నుంచి సేకరించి జిల్లాకు చెందిన 33 మంది మిల్లర్లకు అప్పగించడం జరిగిందన్నారు. ఇందులో ఒక మిల్లర్ మాత్రమే పూర్తిగా ధాన్యానికి సంబంధించిన పూర్తి డబ్బులు చెల్లించారని, మిగతావారు పూర్తిస్థాయిలో ఇవ్వలేదన్నారు. ఆ సీజన్ లో రైతుల నుంచి సేకరించిన వరి ధాన్యం చాలా వరకు నాణ్యత బాగోలేదనే విమర్శలు రావడంతో ప్రభుత్వం కొంతకాలానికి వేలంపాట ద్వారా అమ్మేందుకు నిర్ణయించిందన్నారు. వేలంపాటలో హక్కులు దక్కించుకున్న వ్యక్తి కొంత ధాన్యం మాత్రమే తీసుకోవడంతో మిగిలిన ధాన్యముకు సంబంధించిన బకాయిలను మిల్లర్లు ప్రభుత్వానికి చెల్లించాలని ఆదేశాలు ఇవ్వగా చాలామంది మిల్లర్లు న్యాయస్థానాన్ని ఆశ్రయించారన్నారు. ప్రభుత్వం క్వింటాల్ కు రూ.2236 చొప్పున వడ్ల డబ్బులు చెల్లించాలని ఆదేశించగా, మిల్లర్లు రూ.1830 మాత్రమే చెల్లిస్తామనడం సరికాదన్నారు. మిల్లర్ల వద్ద ఉన్న ధాన్యానికి సంబంధించిన బకాయిలను చెల్లించాలని ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి స్వామి కుమార్, మేనేజర్ విమల, ఎన్ ఫోర్స్ మెంట్ డిటి ప్రశాంత్, రైస్ మిల్లర్ల సంఘం జిల్లా అధ్యక్షుడు రామలింగేశ్వర కామ్లే, తదితరులు పాల్గొన్నారు.

## సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ పై కలెక్టర్‌తో కాంగ్రెస్ నేతల భేటీ

డంపింగ్ యార్డ్‌తో ప్రజలు, రైతులకు తీవ్ర దుష్పరిణామాలు
మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి






**రంగారెడ్డి జిల్లా జూలై 22 స్కై న్యూస్** రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం లోని కొత్తూరు మండలం సిద్ధాపూర్‌లో ప్రతిపాదిత డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల ప్రజలు, రైతులు, పరిసర గ్రామాలపై తీవ్ర ప్రతికూల ప్రభావాలు పడే అవకాశం ఉందని షాద్‌నగర్ మాజీ ఎమ్మెల్యే చౌలపల్లి ప్రతాప్ రెడ్డి అన్నారు. ఈ అంశంపై రంగారెడ్డి జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డిని కలిసి డంపింగ్ యార్డ్ వల్ల కలిగే దుష్పరిణామాలపై ప్రజెంటేషన్ ఇచ్చి వినతిపత్రం సమర్పించారు. డంపింగ్ యార్డ్ ఏర్పాటు వల్ల భూగర్భ జలాలు కలుషితమయ్యే ప్రమాదంతో పాటు, చెత్త నుంచి వెలువడే రసాయనాలు నేలలోకి చేరి వ్యవసాయ భూముల సారవంతత దెబ్బతినే అవకాశం ఉందని కలెక్టర్‌కు వివరించారు. చెత్త కుళ్లడం వల్ల దుర్వాసన, హానికర వాయువులు వ్యాపించి గాలి కాలుష్యం పెరగడంతో ప్రజల ఆరోగ్యంపై ప్రతికూల ప్రభావం చూపుతుందని తెలిపారు. అదేవిధంగా దోమలు, ఈగలు, ఇతర కీటకాలు పెరిగి అంటువ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందని, చెత్త నుంచి విడుదలయ్యే కలుషిత ద్రవం (లీచేట్) బోర్లు, బావులు, చెరువులు వంటి నీటి వనరులను కలుషితం చేసే అవకాశం ఉందని వివరించారు. ప్రతిరోజూ భారీ వాహనాల రాకపోకలతో ట్రాఫిక్, దుమ్ము, శబ్ద కాలుష్యం పెరుగుతుందని, భవిష్యత్తులో చెత్త పరిమాణం పెరిగే కొద్దీ సమస్య మరింత తీవ్రమయ్యే అవకాశముందని పేర్కొన్నారు.

**ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నాం.. జిల్లా కలెక్టర్**

సిద్ధాపూర్ డంపింగ్ యార్డ్ అంశంపై జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి డంపింగ్ యార్డ్ వ్యతిరేక జేఏసీ ప్రతినిధులతో సుదీర్ఘంగా చర్చించారు. ప్రజల అభ్యంతరాలు, స్థానిక పరిస్థితులను పరిగణనలోకి తీసుకుని ప్రత్యామ్నాయ మార్గాలను పరిశీలిస్తున్నామని కలెక్టర్ సూచించినట్లు మాజీ ఎమ్మెల్యే తెలిపారు. దీంతో ఈ అంశంలో సానుకూల పరిణామాలు చోటుచేసుకుంటాయనే ఆశాభావం వ్యక్తమైంది. సిద్ధాపూర్‌లో డంపింగ్ యార్డ్ ఏర్పాటును ప్రజలు, కాంగ్రెస్ పార్టీ ఎట్టి పరిస్థితుల్లోనూ అంగీకరించబోరని చౌలపల్లి ప్రతాప్ రెడ్డి స్పష్టం చేశారు. ప్రజల ఆరోగ్యం, పర్యావరణం, వ్యవసాయం, భూగర్భ జలాల పరిరక్షణ కోసం ఈ అంశాన్ని ప్రభుత్వ ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లాలని కలెక్టర్‌ను కోరినట్లు తెలిపారు. అవసరమైతే ప్రజల పక్షాన మరింత పెద్ద ఎత్తున ఉద్యమం చేపడతామని హెచ్చరించారు. ఈ భేటీలో మాజీ జెడ్పీటీసీ సభ్యుడు శ్యామ్ సుందర్ రెడ్డి, డంపింగ్ యార్డ్ వ్యతిరేక కమిటీ జేఏసీ చైర్మన్ అంబటి ప్రభాకర్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎల్లారం శేఖర్ రెడ్డి, వివిధ గ్రామాల సర్పంచులు, జేఏసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడలతో పోటీ తత్వం పెంపొందుతాయి...

జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్






**నాగర్ కర్నూల్ జులై 22 (స్కై న్యూస్)** విద్యార్థులు విద్యతో పాటు క్రీడలలో రాణించడం ద్వారా వారిలో క్రమశిక్షణ రాజకీయ లక్షణాలు అలవాడడంతోపాటు పోటీ తత్వాన్ని పెంపొందుతాయని జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ అన్నారు బుధవారం బిజినేపల్లి మండల పరిధిలోని మొత్తం గ్రామంలో ఉన్న నవోదయ విద్యాలయంలో మూడు రోజుల పాటు నిర్వహిస్తున్న అండర్ 14 మరియు 17 మరియు 19 విభాగాలలో క్రీడా పోటీలను ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యతోపాటు క్రీడలు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు ఎంత దోహదం చేస్తాయని అన్నారు విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నత స్థానాలను చేరుకోవడానికి క్రీడలలో గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి ముందుకు సాగాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు వ్యాయామ ఉపాధ్యాయులు వివిధ రాష్ట్రాల నుండి విచ్చేసిన క్రీడాకారులు స్థానిక విద్యార్థులు పాల్గొన్నారు

## ముస్లిం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేసిన తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం

ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్
త్వరలో మళ్లీ 200 మంది లబ్ధిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ...





**జోగులాంబ గద్వాల, జూలై 22(స్కై న్యూస్):** గద్వాల జిల్లా కేంద్రంలోని అనంత ఫంక్షన్ హాల్ నందు గద్వాల నియోజకవర్గం లోని ఇందిరమ్మ మైనార్టీ మహిళ శక్తి పథకం కుట్టు మిషన్లు పంపిణీ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే బండ్ల కృష్ణ మోహన్ రెడ్డి లిరాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ ఒబేదుల్లా కొత్వాల్ హాజరయ్యారు. 135 మంది మైనార్టీ మహిళా లబ్ధిదారులకు ఎమ్మెల్యే , రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ చైర్మన్ చేతుల మీదుగా లబ్ధిదారులకు అందజేయడం జరిగింది. ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మైనార్టీ సంక్షేమానికి పెద్దపీట వేయడం వేశారు. సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇందిరా మహిళా శ్రీ శక్తి పథకంలో భాగంలో నియోజకవర్గంలో నిరుపేదలైన మైనార్టీ సోదరీమణులకు మహిళలకు కుట్టు మిషన్లు అందించడం చాలా సంతోషంగా ఉందని హర్షం వ్యక్తం చేశారు. మైనార్టీ కుటుంబాలు చాలా పెద్దగా ఉంటాయి వారికి వారికి జీవన ఉపాధి కొరకు కుట్టుమిషన్లు ప్రభుత్వం అందించడం జరుగుతుంది . ఈ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఇంటిదగ్గర కుట్టు మిషన్ ను ద్వారా ఉపాధిని పొందే విధంగా కృషి చేయాలని ఆర్థికంగా మైనార్టీ మహిళలు కూడా ఎదగాలని తెలిపారు. మా ప్రాంతంలో మైనార్టీలు చాలామంది ఉన్నారు. 135 మాత్రమే వచ్చాయి ఇంకా 300 పైగా చైర్మన్ గారు మంజూరు చేయించి మైనార్టీలకు మహిళలకు సహకరించాలని కోరారు. అదేవిధంగా సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో మహిళలకు పెద్దపీట వేయడం జరిగింది బస్సులలో మహిళలకు ఉచితం సౌకర్యం అదేవిధంగా మహిళా సంఘాలలో వడ్డీ లేని రుణాలను అందిస్తూ మహిళలు కూడా ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రభుత్వం కృషి చేయడం జరుగుతుంది కోటి మంది మహిళలను కోటీశ్వరాలను చేయడమే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యంగా ఆ దిశగా ప్రభుత్వం అడుగులు వేస్తుందని తెలిపారు. మైనార్టీ సంక్షేమానికి, అభివృద్ధికి నా వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ ఉంటాయి అని తెలిపారు .

**రాష్ట్ర మైనార్టీ కార్పోరేషన్ చైర్మన్ మాట్లాడుతూ**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలో ఇందిరమ్మ పాలనలో ఇందిరా మహిళా శక్తి పథకం ద్వారా నిరుపేదలైన ముస్లిం సోదరీమణుల కోసం కుట్టు మిషన్ పంపిణీ చేయడం జరుగుతుంది అని తెలిపారు. మైనార్టీ సంక్షేమం కోసం అనేకమైన సంక్షేమ పథకాలను సీఎం రేవంత్ రెడ్డి గారి నేతృత్వంలో అర్హులైన లబ్ధిదారులకు అందజేయడం జరుగుతుందని పేర్కొన్నారు. ముస్లిం మైనార్టీ విద్యార్థులు చదువుకోవడానికి మైనార్టీ గురుకుల పాఠశాలలు కూడా ఏర్పాటు చేయడం జరిగింది. డిగ్రీ వరకు మైనార్టీ గురుకుల పాఠశాలలో చదువుకోవడానికి ప్రభుత్వం అవకాశం కల్పిస్తుంది ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఎమ్మెల్యే కోరినట్లే గద్వాల ప్రాంతానికి త్వరలోనే వారం 15 రోజులు మరో 200 కుట్టు మిషన్లను ప్రభుత్వంతో మాట్లాడి మంజూరు చేసే విధంగా కృషి చేస్తాను అదేవిధంగా మరొక నెలలో రోజుల్లో మరి కొంతమందికి కుట్టు మిషన్లు అందించే విధంగా కృషి చేస్తానని తెలిపారు. మైనార్టీల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా డైరెక్టర్ సుభాన్, మున్సిపల్ చైర్ పర్సన్ తుమ్మల జయలక్ష్మి నర్సింహాలు యాదవ్, వ్యవసాయం మార్కెట్ యార్డ్ చైర్మన్ హనుమంతు, డిసిసి అధ్యక్షుడు రాజీవ్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ మాజీ చైర్మన్ జంబురామన్ గౌడ, జిల్లా సీనియర్ నాయకులు గడ్డం కృష్ణారెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ శ్రీధర్ గౌడ్, మాజీ ఎంపీపీ విజయ్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బాబర్, కౌన్సిలర్స్, మాజీ కౌన్సిలర్స్ వివిధ గ్రామాల సర్పంచులు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# నగర పాలికలో ప్రతి బుధవారం ప్రజావాణి- మేయర్ మూడ్ గణేష్

**ప్రజావాణికి వచ్చిన మొత్తం దరఖాస్తులు 26**

**కొత్త గూడెం జూలై 22( స్కై న్యూస్):**బుధవారం నాడు కొత్తగూడెం నగరపాలక సంస్థ కార్యాలయంలో మేయర్ మూడ్ గణేష్ అధ్యక్షతన నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో అన్ని శాఖల అధికారులతో మాట్లాడుతూ నగర పాలికలో మంచినీరు, విధి దీపాలు, శానిటేషన్ వంటివి ప్రధాన సమస్యలుగా ఉంటాయని, ప్రతి ఒక్క అధికారి విధులలో అప్రమత్తంగా ఉండాలని, ఏ చిన్న పిర్యాదులు ఉన్న క్రింది స్థాయి అధికారి దగ్గర నుండి కాకుండా నేరుగా కమిషనర్, మేయర్ స్థాయికి రావడం సమంజసం కాదని, ఇటువంటి పరిస్థితులు మున్ముందు పునరావృత్తం కాకుండా మొట్ట మొదటి సారిగా కొత్తగూడెం నియోజకవర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు ఆదేశాల మేరకు నగరపాలక ప్రజలందరికి అధికారులు అందుబాటులో ఉండి ప్రతి పిర్యాదు త్వరతగతిన పరిస్కారం అయ్యే విధంగా ప్రతి బుధవారం ప్రజావాణి కార్యక్రమాన్ని సదుద్దేశంతో నగరపాలక సంస్థ కార్యాలయంలో ఏర్పాటు చేయడం జరిగిందని, నగర ప్రజలందరూ ఇట్టి అవకాశన్ని




సద్వినియోగం చేసుకోవాలని మేయర్ గణేష్ అన్నారు. ఈ సందర్బంగా వారు మాట్లాడుతూ కొత్తగూడెం, పాల్వంచ, సుజాతనగర్ పరిధిలో పనిచేసే అధికార యంత్రాంగం ఆయా శాఖలకు సంబందించిన ప్రజా పిర్యాదుల విషయంలో అలసత్వం వహించరాదని క్షేత్ర స్థాయిలో పనిచేసే సిబ్బంది పై ఆయా శాఖల అధికారుల పర్యవేక్షణ లోపం లేకుండా పనులు చేయించాలని, అధికార యంత్రాంగం నగరపాలక సంస్థ పనితీరుపై ప్రజలందరికి నమ్మకం పెరిగేలా ప్రతిఒక్కరు చిత్తశుద్ధితో విధుల్లో నిమగ్నం కావాలని సూచనలు చేశారు. ఇక నుండి జఠిలమైన సమస్యలు తప్ప వేరే ఏ చిన్న సమస్యలు క్షేత్ర స్థాయి పరిధి దాటి పై వరకు రాకుండా సంభదిత అధికారులు చూసుకోనియెడల చర్యలు తీసుకోవడంలో వెనకాడబొమని అధికారులు అందరు పూర్తి సమన్వయంతో పనిచేయాలని అన్నారు. ఈ సందర్బంగా కార్పొరేషన్ కమిషనర్ మాట్లాడుతూ అధికారులందరు మేయర్ చేసిన సూచనల మేరకు పనిచేసే విధంగా ఒక పటిష్ట ప్రణాళిక రూపొందించి పిర్యాదులన్నీ త్వరతగతిన పరిస్కారం అయ్యేవిధంగా చర్యలు చెపడతామని అన్నారు. మొత్తము ప్రజావాణి పిటిషన్ 26 వచ్చినవి. ఇందులో, పారిశుద్ధ్యము 6, టౌన్ ప్లానింగ్ 5, ఇంటి పన్నులు 4, ఇంజినీరింగ్ విభాగము 5, చేయూత పెన్షన్ 4, ఇందిరమ్మ ఇండ్లు సంబంధించినవి 2 వచ్చినవి అని మేయర్ అన్నారు. ఈ కార్యక్రమంలో అసిస్టెంట్ కమిషనర్ విజయానంద్ , మేనేజర్ సత్యనారాయణ, ప్రసాద్ , ఆర్ ఓ రవీందర్ , టీ పి ఓ నవీన్ , డీ ఈ శ్రీనివాసరావు , శానిటరి ఇన్స్పెక్టర్ అశోక్ చౌహాన్ , డీఎంసి రాజేష్ సిబ్బంది పాల్గొన్నారు.

# నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మిక తనిఖీ చేసినఎస్పీ డాక్టర్ వినీత్

**నారాయణపేట జూలై 22:( స్కైన్యూస్)** పోలీసు శాఖ పనితీరును మరింత సమర్థవంతంగా తీర్చిదిద్దే క్రమంలో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ బుధవారం నారాయణపేట టౌన్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్టేషన్‌లోని అన్ని విభాగా లను పరిశీలించి రికార్డులు, పెండింగ్ పిటిషన్లు, విచార ణల పురోగతి, సిబ్బంది విధి నిర్వహణ తదితర అంశాలను క్షుణ్ణంగా సమీక్షించారు. ఈ సంద ర్భంగా స్టేషన్‌లో నమోదైన ప్రతి పిటిషన్‌ను వెంటనే ఎంట్రీ చేసి, నిర్దిష్ట సమ యంలో విచారణ పూర్తి చేసి ఫిర్యాదుదారులకు న్యాయం జరిగేలా చర్యలు తీసుకోవాలని ఎస్పీ ఆదే శించారు. ఎలాంటి పిటిష న్‌ను అనవసరంగా పెండిం గ్‌లో ఉంచరాదని, ఒకవేళ పెండింగ్‌లో ఉంటే దానికి గల కారణాలను వారికి తెలుపుతూ రికార్డుల్లో స్పష్టంగా నమోదు చేయాల ని సూచించారు. ప్రతి రోజు జనరల్ డైరీ తప్పనిసరిగా నమోదు చేయాలని, రోజు వారి విధుల వివరాలు క్రమ బద్ధంగా నమోదు చేయాల ని ఆదేశించారు. బయటి విధులకు వెళ్లే ప్రతి పోలీసు సిబ్బందికి సంబంధిత డ్యూటీ పాస్/అధికార అనుమతి పత్రం జారీ చేసి, వారి రాకపోకల వివరాలు నమోదు చేయాలని సూచించారు. అన్ని కేసులను ఆన్‌లైన్ పోర్టల్ లో సకాలంలో నమోదు చేయాలని, ఎలాంటి కేసు ఎంట్రీ పెండింగ్‌లో ఉండకూ డదని స్పష్టం చేశారు. స్టేషన్ పరిధిలో నమోద య్యే ప్రతి కేసు సమాచా రాన్ని వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేసి నవీకరించా లని ఆదేశించారు. ప్రజల భద్రతే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్న ఎస్పీ, స్టేషన్ పరిధిలో 24 గంటల పాటు నిరంతర పెట్రోలింగ్ నిర్వ హించాలని సూచించారు. ప్రజలకు సామాజిక అంశా లపై సైబర్ నేరాలు, నేరాల నివారణ, అనుమానాస్పద వ్యక్తులపై నిఘా, రాత్రి వేళల్లో ప్రత్యేక పర్యవేక్షణ చేపట్టాలని తెలిపారు. ప్రతి రోజు విధులు ప్రారం భానికి ముందు రోల్ కాల్ నిర్వహించి, సిబ్బందికి విధుల కేటాయింపు, చట్టా లు, క్రమశిక్షణ, ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవ హరించే విధానంపై సూచ నలు ఇవ్వాలని తెలిపారు. స్టేషన్‌లోని అన్ని రికార్డులు, రిజిస్టర్లు, కేసు వివరాలు పూర్తిస్థాయిలో, ఎలాంటి లోపాలు లేకుండా నమోదు చేయాలని ఆదేశించారు. ప్రజలకు మరింత త్వరిత గతిన న్యాయం అందించేం దుకు అవసరమైన చోట ఆన్‌సైట్ ఎఫ్ఐఆర్ నమో దు చేసే విధానాన్ని సమర్థ వంతంగా అమలు చేయాల ని సూచించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రతి ఫిర్యా దుదారునికి వారి ఫిర్యాదు కు సంబంధించిన రసీదు తప్పనిసరిగా అందజేయా లని, కేసు నమోదు చేసిన



అనంతరం ఎఫ్ఐఆర్ కాపీని ఉచితంగా ఇవ్వాల ని స్పష్టం చేశారు. పోలీసు సిబ్బంది ప్రతి ఒక్కరూ క్రమశిక్షణ, సమయపాలన, బాధ్యతాయుతమైన విధి నిర్వహణ పాటించాలని, ప్రజలతో స్నేహపూర్వకంగా, గౌరవప్రదంగా వ్యవహరించి పోలీస్ శాఖపై ప్రజల విశ్వా సాన్ని మరింత పెంపొందిం చాలని ఎస్పీ సూచించారు. ఈ తనిఖీలో డీఎస్పీ నల్లపు లింగయ్య, టౌన్ సీఐ శివ శంకర్, ఎస్ఐ వెంకటేశ్వర్లు తో పాటు పోలీసు అధికా రులు, సిబ్బంది పాల్గొన్నా రు.

## విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడితే సహించేది లేదు..

**షాద్ నగర్ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్**




**రంగారెడ్డి జిల్లా జూలై 22 (స్కై న్యూస్):** రంగారెడ్డి జిల్లా నీట్ పరీక్షలో ప్రశ్నపత్రాల లీకేజీ, విద్యార్థులపై పోలీసుల లాఠీఛార్జీకి నిరసనగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో హైదరాబాద్ నెక్లెస్ రోడ్ నుంచి రాజ్‌భవన్ వరకు నిర్వహించిన ధర్నాలో షాద్‌నగర్ ఎమ్మెల్యే, రాష్ట్ర ప్రభుత్వ రంగ సంస్థల చైర్మన్ వీర్లపల్లి శంకర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, నీట్ పేపర్ లీకేజీపై సమగ్ర విచారణ జరిపి బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. విద్యార్థులు శాంతియుతంగా నిరసన వ్యక్తం చేస్తే వారిపై బలప్రయోగం చేయడం ప్రజాస్వామ్యానికి విరుద్ధమన్నారు. విద్యార్థులకు న్యాయం జరిగే వరకు కాంగ్రెస్ పార్టీ వారి పక్షాన పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

## టీచర్ శ్రీధర్ పై చర్యలు తీసుకోవాలి...బిజెపి




**నారాయణపేట జూలై 22: (స్కైన్యూస్)** నారాయణపేట జిల్లా మక్తల్ మండలంలోని కొత్త పారేవుల పాఠశాలలో ఎస్ జీ టి ఉపాధ్యాయుడు శ్రీధర్ చిన్నారి విద్యార్థులతో ప్లే కార్డులు పట్టించి దేశ ప్రధాని నరేంద్రమోడీ కి వ్యతిరేకంగా నిరసన చేపట్టడం విదృహమని బిజెపి నాయకులు పేర్కొన్నారు. విద్యార్థులతో ప్రధానికి వ్యతిరేకంగా స్కూల్లో ఆందోళన చేసిన ఉపాధ్యాయునిపై చర్య తీసుకోవాలని డి ఈ ఓ కు ఫిర్యాదు చేశారు. ఉపాధ్యాయుడు శ్రీధర్ పై వెంటనే చర్యలు తీసుకోకపోతే ఆందోళన చేపడతామని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి బలరాం రెడ్డి ఇతర నాయకులు హెచ్చరించారు.

# వైద్యన్ని ఉచితంగా పారదర్శకంగా అందించాలి





**డబ్బులు వసూలు చేస్తే సహించ**

**ప్రతి విభాగంలో సమర్థవంతంగా సేవలు అందించాలి**

**ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి**

**నాగర్ కర్నూల్ జూలై 22( స్కై న్యూస్)** ప్రభుత్వ ఆసుపత్రులకు వచ్చే రోగులకు వైద్యాన్ని పారదర్శకంగా అందిస్తూ రోగుల ప్రాణాలను కాపాడాలని ఆసుపత్రికి వచ్చే రోగుల నుండి సిబ్బంది డబ్బులు వసూలు చేస్తే సహించేది లేదని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ రాజేష్ రెడ్డి హెచ్చరించారు బుధవారం జిల్లా కేంద్రంలోని సాధారణ ప్రభుత్వ ఆసుపత్రిలో ఆపరేషన్ థియేటర్ ను ఎమ్మెల్సీ దామోదర్ రెడ్డి తో కలిసి ప్రారంభించారు అనంతరం ఆసుపత్రి లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడుతూ జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో వివిధ ప్రాంతాల నుండి వచ్చే రోగులకు ఎలాంటి అసౌకర్యం కలిగించకుండా మెరుగైన వైద్యం అందిస్తూ సిబ్బంది వైద్యులు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆసుపత్రిలో నెలకొని ఉన్న అపరిశుభ్రతను తొలగించాలని రోగులకు వైద్య సేవలు అందించడంలో నిర్లక్ష్యం చేస్తే సహించమని ప్రతి ఒక్కరూ బాధ్యతగా విధులు నిర్వహిస్తేనే ప్రభుత్వానికి మంచి పేరు వస్తుందని రోగులు కూడా వైద్యుల సేవలను గుర్తించుకుంటారని అన్నారు. ప్రజల ప్రాణాలకు ఇబ్బందులు కలిగిస్తే విధుల నిర్వహణలో డాక్టర్లు నిర్లక్ష్యం ప్రదర్శించిన రాజీ పడేది లేదని హెచ్చరించారు. ఆస్పత్రి ఉన్నతాధికారులు ప్రతి విభాగంలో రోగులకు సమర్థవంతంగా సేవలు అందించేలా సిబ్బందిని నియమించాలని ఎప్పటికప్పుడు పర్యవేక్షణ జరుపుతూ అలసత్వం ప్రదర్శించిన వారిపై చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఆస్పత్రిలో కొందరు డబ్బులు వసూలు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని ఆరోపణలో పూర్తిస్థాయి విచారణ జరిపించి అలాంటి వారిని తొలగించాలని అన్నారు. ప్రభుత్వం ప్రజలకు కార్పొరేట్ వైద్యం మందేలా ఆసుపత్రులను తీర్చిదిద్దుతూ ఉంటే సిబ్బంది మాత్రం నిర్లక్ష్యం చేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రి పై ప్రజలకు నమ్మకం పోతుందని అన్నారు ఈ కార్యక్రమంలో ఆసుపత్రి సూపరిండెంట్ డాక్టర్ ఉషారాణి ఆర్ఎంవో డాక్టర్ రోహిత్ మున్సిపల్ చైర్మన్ తీగల సునింద్ర కుమార్ వైస్ చైర్మన్ బాదం రమేష్ కౌన్సిలర్లు సింధు రాజేష్ పడిగల శంకర్ మలిశెట్టి పద్మమ్మ నిజాముద్దీన్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు జక్కా రాజ్ కుమార్ రెడ్డి తోపాటు ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు

## బాపన్‌పల్లి లో వంద శాతం ఎస్ ఐ ఆర్ పూర్తి

**అభినందించిన సర్పంచ్ శ్రీనివాస్**

**నారాయణపేట జూలై 22: (స్కైన్యూస్):**నారాయణపేట జిల్లా దామ రగిద్ద మండలం, బాపన్ పల్లి గ్రామంలో ఎస్ ఐ ఆర్ ప్రక్రియ వందశాతం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, ప్రక్రియ విజయవంతంగా పూర్తవడానికి అహర్నిశలు కృషి చేసిన బి ఎల్ ఓ లు, బి ఎల్ ఏ లు, పంచాయతీ సిబ్బందితో పాటు సహక రించిన గ్రామ ప్రజలకు హృదయపూర్వక



అభినందనలు తెలిపారు. ప్రతి ఇంటికి వెళ్లి ప్రజలకు అవగాహన కల్పించి, అవ సరమైన వివరాలను సకా లంలో సేకరించి ప్రక్రియను విజయవంతంగా పూర్తి చేసిన అధికారుల సేవలను ఆయన కొనియాడారు. గ్రామ ప్రజలు చూపిన సహకారం వల్లే బాపన్‌పల్లి గ్రామం ఎస్ ఐ ఆర్ ప్రక్రియను వంద శాతం పూర్తి చేయగలిగిందని పేర్కొన్నారు.

## తాండూర్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన మంచిర్యాల డీసీపీ

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 22 (స్కై న్యూస్)**రామగుండం పోలీస్ కమిషనరేట్ పరిధిలోని మంచిర్యాల జోన్‌లో ఉన్న తాండూర్ పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీల్లో భాగంగా మంచిర్యాల డీసీపీ ఎగ్గడి భాస్కర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా సీఐ దేవయ్య,ఎస్ఐ ప్రసాద్ పుష్పగుచ్ఛం అందించి ఆయనకు స్వాగతం పలికారు. అనంతరం డీసీపీ పోలీసు గౌరవ వందనాన్ని స్వీకరించారు. ముందుగా పోలీస్ స్టేషన్ పరిసరాలను పరిశీలించి,రిసెప్షన్ సెంటర్‌లోని సిబ్బందితో మాట్లాడి రికార్డులను తనిఖీ చేశారు. స్టేషన్ రైటర్, సీసీటీఎన్ఎస్ రైటర్లతో మాట్లాడి ఆన్‌లైన్‌లో వివరాల నమోదు,అప్‌లోడ్ ప్రక్రియ గురించి తెలుసుకున్నారు. పెండింగ్ కేసుల ఫైళ్లు, క్రైమ్ రికార్డులు తదితర అంశాలను క్షుణ్ణంగా పరిశీలించారు. నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, పెండింగ్ వ్యవహారాలపై సీఐ దేవయ్య,ఎస్ఐ ప్రసాద్‌ను అడిగి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా డీసీపీ మాట్లాడుతూ, పోలీసు సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని,సీసీ కెమెరాల ఫుటేజీని నిరంతరం పర్యవేక్షిస్తూ శాంతిభద్రతల పరిరక్షణలో బాధ్యతాయుతంగా వ్యవహరించాలని ఆదేశించారు. పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలను సందర్శిస్తూ ప్రజలతో సత్సంబంధాలు పెంపొందించుకోవడంతో పాటు సమాచార వ్యవస్థను పటిష్ఠం చేసుకోవాలని సూచించారు. ప్రజల్లో చట్టాలపై,సీసీ కెమెరాల ప్రాముఖ్యతపై,సైబర్ నేరాల పట్ల అప్రమత్తతపై అవగాహన కల్పించాలని,మత్తు పదార్థాల నిర్మూలనకు కృషి చేయాలని తెలిపారు. అలాగే రహదారి భద్రత, ట్రాఫిక్ నియమాలు, హెల్మెట్,సీటు బెల్టు ధరించడం యొక్క ఆవశ్యకతపై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ప్రజల భద్రత దృష్ట్యా గ్రామాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు కోసం ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వాలని, వాటి ప్రాముఖ్యతపై ప్రజల్లో అవగాహన పెంపొందించాలని సూచించారు. తాండూర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గ్రామాలు, గ్రామపంచాయతీలు, జాతీయ రహదారి ప్రాంతాల్లో ప్రమాదాల నివారణ కోసం జాతీయ రహదారుల ప్రాధికార సంస్థతో పాటు ఇతర శాఖలతో సమన్వయం చేసుకుంటూ చర్యలు కొనసాగుతున్నాయని తెలిపారు. అసాంఘిక కార్యకలాపాల నియంత్రణ కోసం రాత్రి వేళల్లో పెట్రోలింగ్‌ను మరింత సమర్థవంతంగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ప్రజలతో మర్యాదపూర్వకంగా వ్యవహరించాలని సూచించారు. ఈ తనిఖీలలో ఏసీపీ కిరణ్ కుమార్,సీఐ దేవయ్య,ఎస్ఐ ప్రసాద్‌తో పాటు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రభుత్వ పాఠశాలల విద్యార్థినిలకు షూ సైకిల్ పంపిణీ ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి

**చిన్న చింతకుంట జులై 22 (స్కై న్యూస్);** చిన్న చింతకుంట మండలం నెల్లికుండి, వడ్డేమాన్, దమగ్నాపూర్ కాలినడకన వచ్చే విద్యార్థినిలకు షూస్ సైకిల్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే జి మధుసూదన్ రెడ్డి. అనంతరం వడ్డేమాన్, దమగ్నపూర్ గ్రామానికి చెందిన ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు టై, బెల్ట్, షూస్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగాఎమ్మెల్యే మాట్లాడుతూ వివిధ గ్రామాల నుండి పాఠశాలకు వచ్చే విద్యార్థుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని విద్యార్థులకు సైకిల్ లను పంపిణీ చేసినట్లు తెలిపారు. విద్యనే తలరాతలను మారుస్తుందని, విద్యార్థులు మంచిగా చదువుకుని తమ తల్లిదండ్రులతో పాటు తమ గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని కోరారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.





## శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**జోగులాంబ గద్వాల, జూలై 22(స్కై న్యూస్):**విద్యార్థులు ప్రభుత్వ ఉద్యోగాల పైనే ఆధారపడకుండా స్వయం ఉపాధి పొందేందుకు వివిధ సంస్థల ఆధ్వర్యంలో నిర్వహించే పలు శిక్షణ కార్యక్రమాలు ఉపయోగపడతాయని, సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ నర్సింగరావు అన్నారు. బుధవారం గద్వాలలోని ప్రభుత్వ ఎంఏఎల్డి డిగ్రీ కళాశాలలో ఆర్ సెటీ (రూరల్ సెల్ఫ్ ఎంప్లాయిమెంట్ ట్రైనింగ్ ఇన్స్టిట్యూట్) ఆధ్వర్యంలో పుట్టగొడుగుల పెంపకంపై విద్యార్థులకు నిర్వహించే శిక్షణ కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ స్వయం ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకొని యువత ఆర్థికంగా అభివృద్ధి చెందాలని సూచించారు. పుట్టగొడుగుల పెంపకం తక్కువ పెట్టుబడితో అధిక ఆదాయాన్ని అందించే ఉపాధి మార్గమని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ షేక్ కలందర్, ఎల్‌డీఎం శ్రీనివాసరావు, డైరెక్టర్ శ్రీనివాస్ నాయక్, తదితరులు పాల్గొన్నారు.



## నకిలీ ఎరువుల విక్రయ కేసులో ఏడుగురు అరెస్టు పరారీలో ఇరువురు

**డి.ఎస్.పి బుర్రి శ్రీనివాస్ యాదవ్**

**నాగర్ కర్నూల్ జులై 22( స్కై న్యూస్)** బిజినపల్లి మండల పరిధిలోని మహాదేవుని పేట గ్రామంలో రైతులకు నకిలీ ఎరువులను విక్రయించినట్లు సమాచారం అందడంతో వ్యవసాయ అధికారి మరియు ఎస్సై ఆధ్వర్యంలో తనిఖీ చేయడంతో ఆరుగురు రైతుల వద్ద 110 బ్యాగుల నకిలీ ఎరువు గుర్తించి సీజు చేయడం జరిగిందని డిఎస్పి బుర్రి శ్రీనివాస్ యాదవ్ వివరించారు బుధవారం జిల్లా కేంద్రంలోని కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహాదేవుని పేట గ్రామానికి చెందిన నరేందర్ రెడ్డి తిమ్మాజీపేట మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి బుద్ధ సముద్రం గ్రామానికి చెందిన నరేష్ కోడుపర్తి గ్రామానికి చెందిన అశోక్ కుమార్ వెలుగొండ గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ రెడ్డి మరియు నవీన్ రెడ్డి అల్లీపూర్ గ్రామానికి చెందిన ప్రకాష్ లను అరెస్టు చేసినట్లు వెలుగొండ కు చెందిన సంతోష్ రెడ్డి మరియు జగదీష్ పరారీలో ఉన్నట్లు వివరించారు. ఈనెల 17న విశ్వసనీయ సమాచారం మేరకు జరిపిన దాడిలో వాస్తవాలను పరిశీలించడం జరిగిందని తెలిపారు అమ్మ పెల్లి గ్రామానికి చెందిన శ్రీకాంత్ రెడ్డి 100 బస్తాలు విక్రయించినట్లు అశోక్ రెడ్డి వెలుగొండ గ్రామానికి చెందిన ఉదయ్ కుమార్ రెడ్డికి 2900 బస్తాలు ఇప్పించినట్లు ఇతను పలు గ్రామాలలో విక్రయించినట్లు తెలిసింది అదేవిధంగా నవీన్ రెడ్డి 210 బస్తాలను వెలుగొండ గ్రామానికి చెందిన నారాయణరెడ్డి అనే రైతుకు కమిషన్ మేరకు విక్రయించినట్లు అంగీకరించినట్లు తెలిపారు పరారీలో ఉన్న నిందితుల కోసం గాలింపు చర్యలు చేపట్టినట్లు వివరించారు ఈ సమావేశంలో సీఐ అశోక్ రెడ్డి వ్యవసాయ శాఖ అధికారులతో పాటు పలువురు పాల్గొన్నారు



వార్తాతరంగాలు



# రాహుల్ గాంధీ వ్యాఖ్యలు దారుణం

**బిజెపి ఆధ్వర్యంలో దిష్టిబొమ్మ దగ్ధం**



**నాగర్ కర్నూల్ జులై 22( స్కైన్యూస్)** పార్లమెంటులో ప్రధాని నరేంద్ర మోడీపై ప్రతిపక్ష పార్టీ నేత రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యలు ప్రజాస్వామ్యానికి విరుద్ధమని వెంటనే వాటిని ఉపసంహరించుకోవాలని బిజెపి జిల్లా అధ్యక్షులు వేముల నరేందర్ రావు బుధవారం జిల్లా కేంద్రంలోని కొల్లాపూర్ చౌరస్తాలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దగ్ధం చేసిన అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ నేతలు రాజకీయ లబ్ధి కోసం విద్యార్థులను రెచ్చగొట్టి ప్రధాని ఇంటి ముందు ఆందోళనకు దిగారని మండిపడ్డారు ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి నాగేంద్ర గౌడ్ పార్టీ సీనియర్ నాయకులు రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బుసిరెడ్డి సుబ్బారెడ్డి కార్యాలయ కార్యదర్శి చందు తోపాటు పలువురు నాయకులు పాల్గొన్నారు

# అసహనంతోనే ప్రధాని ఇంటి ముందు కాంగ్రెస్ ఆందోళన...



**నారాయణపేట జూలై 22: ( స్కైన్యూస్)** దేశంలో ఎక్కడ స్థానం లేక అసహనంతో కాంగ్రెస్ జాతీయ నాయకులు ప్రధాని నరేంద్రమోడీ ఇంటి ముందు హై సెక్యూరిటీ జోన్ నియమాలను ఉల్లంఘించి ఆందోళన చేపట్టిందని కేంద్ర ప్రభుత్వ న్యాయవాది రఘువీర్ యాదవ్, అదనపు న్యాయవాదులు నందు నామాజీ, కర్మన్నగౌడ్ అన్నారు.బుధవారం వారు నారాయణపేటలో విలేకరుల తో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని విమర్శించా రు.కాంగ్రెస్ పార్టీ దిన దినానికి దేశంలో అడ్రస్ గల్లంతు అవుతుండడంతో అసహనంతో ఆందోళన చెందుతున్నారని అన్నారు.దేశ భద్రతను విచ్ఛిన్నం చేసే కుట్ర కు పూనుకుంటున్నారని అన్నారు.కేంద్ర ప్రభుత్వం అన్ని చర్యలు తీసుకుంటు న్నప్పటికీ కాంగ్రెస్ అప్రజా స్వామికంగా వ్యవహరి స్తున్నదని అన్నారు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద అరాచకంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచం దర్ రావు ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయ డం ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరి కిపంద చర్య. ఒకవైపు ఢిల్లీ లో ప్రజాస్వామ్యం ముసు గులో విధ్వంసాలు సృష్టి స్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిప క్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

# జిల్లా ఆహార భద్రత శాఖ ఫుడ్ లైసెన్స్ మేళా

**ఆహార వ్యాపార యజమానులు ఈ అవకాశాన్ని సద్వినియోగపర్చుకోవాలి**

**ఈ. శరత్ జిల్లా ఆహార భద్రత అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా**



**కొత్తగూడెం జూలై 22 (స్కై న్యూస్ ):**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఆహార భద్రత శాఖ ఆధ్వర్యంలో 24 జూలై 2026 శుక్రవారం న ఐడీఓసీ పాల్వంచలో ఫుడ్ లైసెన్స్ మేళా నిర్వహించబడుతుంది.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఆహార వ్యాపారులు, హోటళ్లు, రెస్టారెంట్లు, స్వీట్ షాపులు, బేకరీలు, కిరాణా దుకాణాలు, పాలు పాల ఉత్పత్తుల వ్యాపారులు, ఇతర ఆహార వ్యాపార సంస్థల యజమానులు ఈ మేళాకు హాజరై కొత్త ఫుడ్ లైసెన్స్/రిజిస్ట్రేషన్, లైసెన్స్ పునరుద్ధరణ (రెన్యువల్), సవరణలు (మోడిఫికేషన్) తదితర సేవలను పొందవచ్చు.ఈ సందర్భంగా ఆహార వ్యాపారులకు ప్రత్యేకంగా తెలియజేయునది ఏమనగా, ఎట్టి పరిస్థితుల్లోనూ తత్కాల్ ఫుడ్ లైసెన్స్ కోసం దరఖాస్తు చేయవద్దు తత్కాల్ లైసెన్స్ పేరుతో ఎవరికి అదనపు రుసుములు చెల్లించవద్దు.ఫుడ్ లైసెన్స్ పొందేందుకు సాధారణ విధానమే సరిపోతుంది. ప్రభుత్వం నిర్వహిస్తున్న ఈ ఫుడ్ లైసెన్స్ మేళాను సద్వినియోగం చేసుకొని ఎలాంటి మధ్యవర్తులు లేకుండా అధికారిక విధానంలోనే సేవలు పొందవలసిందిగా కోరడమైనది.అందువల్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పరిధిలోని ఆహార వ్యాపారులందరూ 24 జూలై 2026 శుక్రవారం నిర్వహించబడే ఫుడ్ లైసెన్స్ మేళా కు హాజరై ఈ అవకాశాన్ని వినియోగించుకోవలసిందిగా ఈ. శరత్ జిల్లా ఆహార భద్రత అధికారి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వారు విజ్ఞప్తి చేయుచున్నారు.

# రూ.60 లక్షలతో అత్యాధునిక డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు పనులకు ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ శంకుస్థాపన

**పెద్దపల్లి జిల్లా గోదావరిఖని జూలై 22(స్కై న్యూస్)**రామగుండం: విద్యార్థులు, యువత, పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న అభ్యర్థులకు అత్యాధునిక సౌకర్యాలు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో రామగుండం నగరపాలక సంస్థ పరిధిలోని పాత సోషల్ వెల్ఫేర్ హాస్టల్ భవనంలో డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు పనులకు బుధవారం రామగుండంలోని గ్రానా లో శంకుస్థాపన కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ పనులను డి.యం.ఎఫ్.టి (ఐవీఖీ) నిధుల ద్వారా రూ.60.00 లక్షల అంచనా వ్యయంతో చేపట్టనున్నారు. ఈ కార్యక్రమంలో రామగుండం ఎమ్మెల్యే ఎం.ఎస్. రాజ్ ఠాకూర్ ముఖ్య అతిథిగా పాల్గొని శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులు, యువతకు ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో కూడిన అధ్యయన వాతావరణం ఎంతో అవసరమని అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాలు, పోటీ పరీక్షలు, ఉన్నత విద్యకు సిద్ధమవుతున్న వారికి ఈ డిజిటల్ లైబ్రరీ ఎంతో ఉపయోగపడుతుందని పేర్కొన్నారు.గ్రంథాలయం కేవలం పుస్తకాలు చదివే కేంద్రంగా కాకుండా, డిజిటల్ విజ్ఞానానికి వేదికగా మారుతుందని ఎమ్మెల్యే తెలిపారు. అత్యాధునిక కంప్యూటర్లు, ఇంటర్నెట్ సదుపాయం, డిజిటల్ లెర్నింగ్ వనరులు, ఈ-బుక్స్, పోటీ పరీక్షలకు అవసరమైన అధ్యయన సామగ్రి, సౌకర్యవంతమైన ఫర్నీచర్‌తో ఈ లైబ్రరీని అభివృద్ధి చేయనున్నట్లు చెప్పారు. దీంతో రామగుండం ప్రాంత యువతకు నాణ్యమైన అధ్యయన వాతావరణం





అందుబాటులోకి వస్తుందని, ప్రైవేట్ లైబ్రరీలపై ఆధారపడాల్సిన అవసరం తగ్గుతుందని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం విద్యాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని, విద్యార్థుల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని ఇలాంటి మౌలిక వసతులను ఏర్పాటు చేస్తోందని ఎమ్మెల్యే పేర్కొన్నారు. రామగుండం నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతూ, ప్రతి వర్గానికి ఉపయోగపడే విధంగా సంక్షేమం, అభివృద్ధిని సమన్వయం చేస్తూ ముందుకు సాగుతున్నామని తెలిపారు.ఈ సందర్భంగా పెద్దపల్లి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ అంతటి అన్నయ్య గౌడ్ మాట్లాడుతూ... డిజిటల్ లైబ్రరీ ఏర్పాటు వల్ల విద్యార్థుల్లో పఠనాసక్తి పెరగడంతో పాటు సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకునే అవకాశాలు విస్తృతమవుతాయని అన్నారు. గ్రామీణ, పట్టణ ప్రాంతాల విద్యార్థులకు సమాన అవకాశాలు కల్పించడంలో ఇటువంటి గ్రంథాలయాలు కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొన్నారు.రామగుండం నగర మేయర్ మహంకాళి స్వామి మాట్లాడుతూ... నగర ప్రజలకు మరిన్ని విద్యా, మౌలిక సదుపాయాలను కల్పించేందుకు ప్రజాప్రతినిధులు సమిష్టిగా కృషి చేస్తున్నారని తెలిపారు. డిజిటల్ లైబ్రరీ పూర్తయిన అనంతరం వేలాది మంది విద్యార్థులు, యువత దీనిని సద్వినియోగం చేసుకునే అవకాశం ఉంటుందని అన్నారు.ఈ శంకుస్థాపన కార్యక్రమంలో డిప్యూటీ మేయర్, కార్పొరేటర్లు ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, విద్యార్థులు, యువత మరియు స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# కృష్ణవేణి టాలెంట్ స్కూల్‌లో ప్రజాస్వామ్య స్ఫూర్తితో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు...

**వేములవాడ జులై22 స్కై న్యూస్:**వేములవాడలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్లో స్టూడెంట్ కౌన్సిల్ ఎన్నికలు--2026 ప్రజాస్వామ్య స్ఫూర్తిని ప్రతిబింబించేలా ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు అత్యంత ఉత్సాహంగా పాల్గొని తమ ఓటు హక్కును బాధ్యతాయుతంగా వినియోగించారు. ఎన్నికల ప్రక్రియను పాఠశాల యాజమాన్యం పారదర్శకంగా నిర్వహించింది. పోలింగ్ కేంద్రంలో క్రమశిక్షణతో విద్యార్థులు వరుసలో నిలబడి ఓటు హక్కును వినియోగించారు. ఎన్నికల నిర్వహణను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, ఎన్నికల కమిటీ పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు వెంకటేష్ మాట్లాడుతూ, ప్రజాస్వామ్యంలో ప్రతి ఓటుకు ఎంతో విలువ ఉందని, విద్యార్థులు బాధ్యతాయుత నాయకులను ఎన్నుకునే అలవాటు చిన్నప్పటి నుంచే పెంపొందించుకోవాలని అన్నారు.పాఠశాల



డైరెక్టర్ సన్నిధి వెంకట కృష్ణ మాట్లాడుతూ, ఇటువంటి ఎన్నికల ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, బాధ్యత, నిర్ణయ సామర్థ్యం, ప్రజాస్వామ్య విలువల పట్ల అవగాహన పెరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు,



సిబ్బంది, విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులకు, ఓటు హక్కును వినియోగించిన ప్రతి విద్యార్థికి పాఠశాల యాజమాన్యం అభినందనలు తెలిపారు.

# వినాయకపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనఖీ

**జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్**





**దమ్మపేట జూలై 22 (స్కై న్యూస్ ):**వినాయకపురం ప్రాధమిక ఆరోగ్య కేంద్రంను ఆకస్మిక తనఖీ చేసిన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వైద్య ఆరోగ్య శాఖా అధికారి డాక్టర్ తుకారాం రాథోడ్. అశ్వరావుపేట, దమ్మపేట మండలాల్లో ఉన్నటువంటి ప్రైవేట్ రక్త పరీక సెంటర్ లు నడుపుతున్న ఇంచార్జెస్ తో సమావేశం నిర్వహించి నారు.ఈ సమావేశంలో ముఖ్యంగా అన్ని రక్త పరీక్ష కేంద్రాలకు తప్పని సరిగా రిజిస్ట్రేషన్, ఫైర్, బయో మెడికల్ వేస్ట్ మానేజ్మెంట్, పొల్యూషన్ సర్టిఫికెట్స్ తప్పనిసరిగా ఉండాలని, అలాగే సర్టిఫైడ్ ఎంబీబీఎస్ డాక్టర్ సలహా ప్రకారం టెస్ట్ లు చేయాలని సూచించి నారు. లబ్ నడుపుతున్న వారు తప్పని సరిగా క్వాలిఫైడ్ ట్రైనింగ్ పొంది ఉండాలని, వారు వాడుతున్న రీజెంట్స్ అన్ని ఎక్స్పైరీ తేదీ లోపు ఉండాలని చెప్పినారు.లబ్ లలో చేసిన మలేరియా, డెంగీ పాజిటివ్ కేసు ల వివరాలు తప్పకుండ సంబంధిత వైద్య శాఖా అధికారులకు అందచేయాలనీ చెప్పినారు. ప్రజలకు ఇబ్బంది కలగకుండా గిరిజన సమిక్రుత సంస్థ ప్రాజెక్టు అధికారి భద్రబ్ వారు నిర్దేశించిన పరీక్షల రుసుమును మాత్రమే వసూలు చేయాలనీ సూచించి నారు.ఈ సమావేశంలో వైద్యధి కారి డాక్టర్ రాందాస్, డాక్టర్ నౌసిన్ లు మాట్లాడుతూ అన్ని లబ్ ఇంచార్జి లు వైద్య శాఖా నిబంధనలకు లోబడి పరీక్షలు చేయాలనీ, పూర్తి పరీక్షలు చేయకుండా సొంతంగా ట్రీట్మెంట్ చేయరాదని చెప్పినారు. ఈ సమావేశంలో ఈ రెండు మండలాల లబ్ ఇంచార్జి లతో పాటు వెంకటేశ్వరరావు, హెల్త్ అసిస్టెంట్స్ పాల్గొన్నారు.

# ప్రమీల ఫౌండేషన్ అన్నదాన కార్యక్రమం మొబైల్ యాప్ ఆవిష్కరణ


**నారాయణపేట, జూలై 22: (స్కైన్యూస్)**సమాజ సేవే ధ్యేయంగా సేవా కార్యక్రమాలను నిర్వ హిస్తున్న ప్రమీల ఫౌండేషన్ ఆధ్వర్యంలో నారాయణ పేట జిల్లా ప్రభుత్వ ఆసుప త్రి ఆవరణలో రోగులు, వారిసహాయకులు,నిరుపేదలకు అన్నదాన కార్యక్రమా న్నిమంగళవారం ఘనంగా నిర్వహించారు. ఈ సంద ర్భంగా ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్‌ను అధికారి కంగా ఆవిష్కరించారు.ఈ కార్యక్రమంలో ప్రమీల ఫౌండేషన్ వ్యవస్థాపకులు డా. కోరం మహేష్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ, ఆకలితో ఉన్న వారికి ఆహారం అందించడం గొప్ప మానవతా సేవ అని పేర్కొ న్నారు. సమాజంలోని నిరుపేదలు, ఆపదలో ఉన్నవారు అవసరమైన వారికి తమ వంతు సహా యం అందించేందుకు ప్రమీ ల ఫౌండేషన్ నిరంతరం కృషి చేస్తుందని తెలిపారు.ప్రజలకు ఫౌండేషన్ సేవల ను మరింత చేరువ చేయ డంతో పాటు, ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్ర మాల సమాచారం, సభ్య త్వ నమోదు, స్వచ్ఛంద సేవా అవకాశాలు, ఇతర సేవలను సులభంగా ప్రజ లకు అందుబాటులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో ప్రమీల ఫౌండేషన్ మొబైల్ యాప్‌ను రూపొందించి అధికారికంగా ఆవిష్కరించి నట్లు డా. కోరం మహేష్





రెడ్డి తెలిపారు.అనంతరం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రి ఆవరణలో రోగులు, వారి సహాయకులు, నిరుపేదల కు అన్నదాన కార్యక్రమం నిర్వహించి భోజనాలను పంపిణీ చేశారు.ఈ కార్య క్రమంలో ఫౌండేషన్ సభ్యులు కోరం శివరాజ్ రెడ్డి,కోరం హర్షవర్ధన్ రెడ్డి, సత్యపాల్, భీమ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, నరసింహా, రమేష్, కోరం గోవర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొని కార్యక్ర మాన్ని విజయవంతంగా నిర్వహించారు.

# కాంగ్రెస్ అరాచకం...

**ప్రధాని నివాసం వద్ద అరాచకమూక ...రాష్ట్రంలోఅణచివేత**





**నారాయణపేట జూలై 22: (స్కైన్యూస్)** కాంగ్రెస్ పార్టీ దేశంలో అరాచకం సృష్టిస్తున్నదని బిజెపి రాష్ట్ర నాయకులు నాగురావు నామాజీ,కే.రతంగ్ పాండురెడ్డి ఒక సంయుక్త ప్రకటన లో విమర్శించా రు.ప్రధాని నరేంద్ర మోడీ నివాసం వద్ద అరాచక ముఖంగా వ్యవహరించి రాష్ట్రంలో శాంతి యుతం గా నిరసన తెలుపుతున్న తెలంగాణ బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచం దర్ రావు ఇతర బిజెపి నాయకులను అరెస్ట్ చేయ డం అత్యంత హేయమైన చర్య అని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగురావు నామాజి గారు రతంగ్ పాండురెడ్డి తీవ్రంగా ఖండిం చారు.ఇది ముమ్మాటికీ రేవంత్ రెడ్డి ప్రభుత్వ పిరి కిపంద చర్య. ఒకవైపు ఢిల్లీ లో ప్రజాస్వామ్యం ముసు గులో విధ్వంసాలు సృష్టి స్తూ, రాష్ట్రంలో మాత్రం పోలీసుల అండతో ప్రతిప క్షాల గొంతు నొక్కాలని చూడటం కాంగ్రెస్ పార్టీ నియంతృత్వానికి, ద్వంద్వ వైఖరికి నిదర్శనం అన్నారు.పోలీసు నిర్బంధాలతో, అక్రమ అరెస్టులతో బిజెపి నాయకులను, కార్యకర్తల ను ఎవరూ భయపెట్ట లేరనీ,కాంగ్రెస్ అప్రజాస్వా మిక, అరాచక విధానాలపై బిజెపి పోరాటం ఆగదు అని స్పష్టం చేశారు.కాంగ్రెస్ పార్టీకి ప్రజలే బుద్ధి చెబుతా రని హెచ్చరించారు.

# బిజినెస్

## సానుకూలతలు కొనసాగొచ్చు

**కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు కీలకం**
**పశ్చిమాసియా పరిణామాలపై కన్ను**
**ముడి చమురు ధరలపైనా దృష్టి**
**ఈ వారం ట్రేడింగ్‌పై నిపుణుల అంచనా**



ముంబై: దేశీయ స్టాక్ మార్కెట్ ఈ వారం సానుకూలంగా ట్రేడయ్యే అవకాశం ఉందని నిపుణులు భావిస్తున్నారు. దేశీయ కార్పొరేట్ ఆర్థిక ఫలితాలు, కంపెనీల యాజమాన్యాలు వెల్లడించే భవిష్యత్ వ్యాపార అంచనాలు (అవుట్‌లుక్) సూచీల కదలికలను నిర్దేశించనున్నాయి. వీటితో పాటు పశ్చిమాసియా ఉద్రిక్తతలు, ముడిచమురు ధరలు, విదేశీ ఇన్వెస్టర్ల పెట్టుబడుల సరళి, నైరుతి రుతుపవనాల పురోగతిపై మార్కెట్ వర్గాలు దృష్టి సారించవచ్చు. గత వారం చివరిలో లభించిన బలమైన రికవరీతో నిఫ్టీ కీలకమైన 24,300 స్థాయిని తిరిగి అందుకోవడం మార్కెట్లో ట్రేడింగ్ మొమెంటాన్ని పెంచింది.

### 250 కంపెనీల క్యూ1 ఆర్థిక ఫలితాలు

ట్రేడింగ్ ప్రారంభంలో మార్కెట్ ప్రధానంగా రిలయన్స్ ఇండస్ట్రీస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, కోటక్ మహీంద్రా బ్యాంక్, యాక్సిస్ బ్యాంక్ వంటి దిగ్గజాల జూన్ క్వార్టర్ ఆర్థిక ఫలితాలకు స్పందించాల్సి ఉంటుంది. ఇక ఈ వారంలో ఇన్ఫోసిస్, వన్97 కమ్యూనికేషన్స్ (పేటీఎం), జొమాటో, ఇండిగో, మీషో, బీపీసీఎల్‌తో సహా 250కి పైగా కంపెనీలు తమ క్యూ1 ఫలితాలను విడుదల చేయనున్నాయి. ఫలితాల సీజన్ ఊపందుకోవడంతో ఇన్వెస్టర్లు స్టాక్ ఆధారిత ట్రేడింగ్‌కు మొగ్గు చూపొచ్చు. ముఖ్యంగా ఇన్ఫోసిస్ ఫలితాల నేపథ్యంలో ఐటీ సెక్టార్‌పై అందరి దృష్టి కొనసాగనుంది. ఇప్పటికే టీసీఎస్, హెచ్‌సీఎల్ టెక్నాలజీస్ అంచనాలకు మించిన ప్రదర్శన చేయడంతో ఐటీ రంగంపై సానుకూల సెంటిమెంట్ నెలకొంది. ఫలితాలతో పాటు కంపెనీల డిమాండ్ పరిస్థితులు, మార్జిన్లు, మూలధన వ్యయం (క్యాపెక్స్)పై యాజమాన్యాల వ్యాఖ్యలను విశ్లేషకులు నిశితంగా పరిశీలించనున్నారు.

### పశ్చిమాసియా పరిణామాలు

జోర్డాన్ దాడిలో ఇద్దరు అమెరికన్ సైనికులు మరణించిన నేపథ్యంలో, ఇరాన్‌పై అమెరికా తాజా దాడులకు దిగింది. నెల రోజుల క్రితం కుదిరిన తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం విఫలం కావడంతో ఇరు దేశాల మధ్య శత్రుత్వం మరింత ముదిరింది. తాజా పరిణామాలపై ఇరాన్ సుప్రీం లీడర్ అయతోల్లా మొజ్తబా ఖమేనీ తీవ్ర హెచ్చరికలు జారీ చేశారు. ఈ భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు రానున్న వారంలో గ్లోబల్ సెంటిమెంట్‌ను దెబ్బతీసే అవకాశం ఉంది. ఇది ఇన్వెస్టర్లలో రిస్క్--ఆఫ్ సెంటిమెంట్‌ను పెంచవచ్చు. అమెరికా--ఇరాన్ మధ్య దాడులు తీవ్రతరం కావడంతో గల్ఫ్ ప్రాంతంలో సరఫరా అడ్డంకులు తలెత్తవచ్చనే ఆందోళనలు మొదలయ్యాయి. స్ట్రెయిట్ ఆఫ్ హార్మూజ్ గుండా షిప్పింగ్ ఇబ్బందులకు తోడు, రెడ్ సీ (ఎర్ర సముద్రం) కూడా మూతపడవచ్చనే భయాలు మార్కెట్‌ను కలవరపరుస్తున్నాయి.

**టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ కీలక నిర్ణయం..**

# అమెరికాలో భారీగా ఉద్యోగాల కోత




ప్రముఖ టెక్నాలజీ దిగ్గజం శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికాలో తన కార్యకలాపాలను పునర్వ్యవస్థీకరించే దిశగా కీలక నిర్ణయం తీసుకుంది. న్యూజెర్సీలోని తన శాంసంగ్ ఎలక్ట్రానిక్స్ అమెరికా (ఎస్ఈఏ) ప్రధాన కార్యాలయాన్ని టెక్సాస్‌కు తరలించడంతో పాటు, పెద్ద ఎత్తున ఉద్యోగాల కోతను ప్రకటించింది. ఈ మార్పుల వల్ల వందలాది మంది ఉద్యోగులపై ప్రభావం పడనుంది. ప్రధాన కార్యాలయాన్ని న్యూజెర్సీలోని ఎంగిల్‌వుడ్ క్లిఫ్స్ నుంచి టెక్సాస్‌లోని ప్లానోకు తరలించే ప్రక్రియలో భాగంగా 739 ఉద్యోగాలపై ప్రభావం పడుతుందని శాంసంగ్ ధృవీకరించింది. వీరిలో ఎక్కువ మందికి టెక్సాస్‌కు మారేందుకు అవకాశం కల్పించగా.. ఆసక్తి చూపని వారిని విధుల నుంచి తొలగించారు. దీనికి అదనంగా టెక్సాస్‌లోని ప్లానో కార్యాలయంలో మొబైల్ విభాగంతో సహా సుమారు 100 మంది ఉద్యోగులను కూడా తొలగించినట్లు కంపెనీ అంతర్గత పత్రాల ద్వారా వెల్లడైంది. జూన్ 30న సంస్థ వ్యాప్తంగా ఉద్యోగాల కోత ఉంటుందని ఉద్యోగులకు సమాచారం అందినట్లు తెలుస్తోంది. గత కొన్ని వారాలుగా 30 మందికి పైగా సీనియర్ సేల్స్, మార్కెటింగ్ సిబ్బంది తాము కంపెనీని వీడుతున్నట్లు లింక్డ్ఇన్‌లో పోస్టులు పెట్టారు. ఈ మార్పులపై శాంసంగ్ స్పందిస్తూ.. 'వివిధ బృందాలను ఒకేచోటికి తీసుకురావడం ద్వారా సంస్థాగత సామర్థ్యాన్ని పెంచేందుకు, మెరుగైన సహకార వాతావరణాన్ని సృష్టించేందుకు ఈ నిర్ణయం తీసుకున్నాం. వేగంగా అభివృద్ధి చెందుతున్న టెక్నాలజీ, ఏఐ ఎకోసిస్టమ్‌లో భాగం కావాలనే లక్ష్యంతోనే టెక్సాస్‌కు మారుతున్నాం' అని వివరించింది. ఇది ప్రపంచవ్యాప్త పునర్వ్యవస్థీకరణ కాదని, కేవలం అమెరికాలోని కార్యకలాపాలను ప్రస్తుత వ్యాపార ప్రాధాన్యతలకు అనుగుణంగా మార్చడమేనని స్పష్టం చేసింది.

## ఫేస్‌బుక్ డౌన్.. సేవల్లో ఆకస్మిక అంతరాయం..

ప్రపంచంలో ఎక్కువమంది ఉపయోగించే సోషల్ మీడియా వేదికల్లో ఒకటైన ఫేస్‌బుక్ సేవల్లో అకస్మాత్తుగా అంతరాయం ఏర్పడింది. దాంతో లక్షలాది మంది వినియోగదారులు ఇబ్బందులు ఎదుర్కొన్నట్లు డౌన్‌డిటెక్టర్ వెబ్‌సైట్ వెల్లడించింది. ఫేస్‌బుక్ అంతరాయం కారణంగా చాలామంది వినియోగదారులు తమ ఫేస్‌బుక్ ఖాతాల్లోకి లాగిన్ కాలేకపోయినట్లు వెల్లడించారు. కొందరు లాగిన్ అయినప్పటికీ పోస్టులు చేయడం, ఫొటోలు, వీడియోలను అప్‌లోడ్ చేయడం, న్యూస్ ఫీడ్‌ను చూడడం వంటి ముఖ్యమైన ఫీచర్లు పనిచేయలేదని పేర్కొన్నారు. ఫేస్‌బుక్ మెసెంజర్ సేవల్లో కూడా కొంతమందికి అంతరాయం కలిగింది. మెసేజస్ పంపడం, స్వీకరించడం వంటి సౌకర్యాలు సరిగా పనిచేయకపోవడంతో వినియోగదారులు అసౌకర్యానికి గురయ్యారు. బహుశా సాంకేతిక సమస్యల కారణంగా ఈ అంతరాయం కలిగి ఉండవచ్చని పలువురు భావిస్తున్నారు. ఈ సమస్య భారతదేశంతోపాటు కెనడా, యునైటెడ్ కింగ్‌డమ్, టర్కీ మొదలైన దేశాల్లో కూడా తలెత్తింది. ఆయా దేశాల్లో కూడా ఫేస్‌బుక్ సేవలు నిలిచిపోయాయని ఫిర్యాదులు వచ్చాయి. కాబట్టి ఇది ప్రపంచవ్యాప్తంగా ఏర్పడిన సాంకేతిక సమస్యగా భావిస్తున్నారు.



# ఇంగ్లండ్ తీన్‌మార్.. ఫ్రాన్స్‌కు తప్పని నిరాశ

**ఇంగ్లిష్ టీమ్‌దే మూడో స్థానం**
**సకా హ్యాట్రిక్**




మయామి గార్డెన్స్ (యూఎస్): రెండోసారి సాకర్ ప్రపంచకప్ నెగ్గాలన్న కలను నెరవేర్చుకోలేకపోయిన ఇంగ్లండ్ ఈ టోర్నీని విజయంతో ముగించింది. టోర్నీ ఫేవరెట్లలో ఒకటిగా నిలిచినా సెమీస్‌లో అర్జెంటీనా చేతిలో ఓడిన ఆ జట్టు మూడో స్థానం కోసం జరిగిన 'బ్రాంజ్ ఫైనల్' పోరులో గత ఎడిషన్ రన్నరప్ ఫ్రాన్స్‌ను చిత్తుచేసింది. ఆదివారం తెల్లవారుజామున గోల్స్ వర్షంతో తడిసి ముద్దయిన మయామి స్టేడియంలో ఇంగ్లండ్.. 6-4తో ఎంబాపె సేనపై రికార్డు విజయాన్ని సాధించింది. 'త్రీ లయన్స్' స్ట్రైకర్ బుకాయొ సకా (37వ, 45+1వ, 87వ నిమిషాల్లో) హ్యాట్రిక్ గోల్స్‌తో విజృంభించగా డెక్లాన్ రైస్ (3వ), ఎజ్రి కొన్సా (18వ), జూడ్ బెల్లింగ్‌హామ్ (90+8వ) తలా ఒకసారి బంతిని నెట్‌లోకి పంపారు. ఇక ఫ్రాన్స్ స్టార్ కిలియన్ ఎంబాపె (48వ, 66వ) మరోసారి డబుల్ ధమాకాతో వరల్డ్‌కప్‌లో రికార్డు గోల్స్ నమోదుచేసినా 'లెస్ బ్లూస్'కు పరాభవం తప్పలేదు. బ్రాడ్లీ బార్కోలా (54వ), ఉస్మాన్ డెంబెలె (90+6వ) ఇంగ్లండ్ ఆధిక్యాన్ని తగ్గించారు.

### గోల్స్ వర్షం..

ఆట ఆరంభమై ప్రేక్షకులింకా పూర్తిస్థాయిలో తమ సీట్లలోకి రాకముందే ఇంగ్లండ్ గోల్స్ ఖాతా తెరిచింది. ఫస్టాఫ్ అంతా త్రీ లయన్స్‌దే హవా. టోర్నీ ఆసాంతం ప్రత్యర్థి జట్లకు గోల్స్ ఇవ్వకుండా అడ్డుకున్న ఫ్రాన్స్ రక్షణశ్రేణిని ఈ మ్యాచ్‌లో వాళ్లు ఆటాడుకున్నారు. రెగ్యులర్ కెప్టెన్ హ్యారీ కేన్ బెంచ్‌కే పరిమితమవగా తాత్కాలిక సారథిగా వచ్చిన రైస్.. దాదాపు హాఫ్ పిచ్‌లో బంతినందుకుని ప్రత్యర్థి డిఫెన్స్‌ను ఛేదించుకుంటూ బాక్స్ వెలుపలి నుంచే బాల్‌ను నెట్‌లోకి తన్నేశాడు. తొలి గోల్ కొట్టిన జోష్‌లో ఉన్న యూకేకు ఈ అర్సెనల్ మిడ్‌ఫీల్డర్ సూపర్ అసిస్ట్‌తో రెండో గోల్‌లో సాయపడ్డాడు. రైస్ చేసిన కార్నర్ కిక్‌ను కొన్సా హెడర్‌తో గోల్ కొట్టి తన జట్టుకు 2-0 ఆధిక్యాన్ని అందించాడు. ఆ తర్వాత సకా మ్యాజిక్ మొదలైంది. రష్‌ఫోర్డ్ గోల్ కొట్టే యత్నంలో ఫ్రాన్స్ గోల్‌కీపర్ మైగ్నన్‌తో పాటు ఆ జట్టు డిఫెండర్లు అతడిని నిలువరించినా సకా మెరుపు వేగంతో బంతిని వలలోకి నెట్టేశాడు. అదే ఊపులో ఫస్టాఫ్ స్టాపేజ్ టైమ్‌లోనూ గోల్ చేయడంతో తొలి అర్ధభాగంలోనే ఇంగ్లండ్ 4-0తో బ్రేక్‌కు వెళ్లింది. 1930 తర్వాత ఒక మ్యాచ్‌లో బ్రేక్‌కు ముందు 0-4తో ఉండటం ఫ్రాన్స్‌కు ఇదే ప్రథమం.

### పుంజుకున్న ఫ్రాన్స్

ఫస్టాఫ్‌లో తేలిపోయిన ఫ్రాన్స్.. 1958లో బ్రెజిల్ చేతిలో ఓటమి (5-2తో) తర్వాత ఈ టోర్నీలో అతిపెద్ద అపజయం తప్పదా? అని ఆ జట్టు అభిమానులు ఆందోళనపడుతున్న వేళ రెండో అర్ధభాగంలో ఎంబాపె సేన అనూహ్యంగా పుంజుకుంది. 48వ నిమిషంలో కెప్టెన్ ఎంబాపె చేసిన రికార్డు (ఈ టోర్నీలో 21వ గోల్‌తో మెస్సీని అధిగమించాడు)గోల్‌తో ఆ జట్టు ఖాతా తెరిచింది. ఆ తర్వాత ఆరు నిమిషాలకే బార్కోలా.. ఇంగ్లండ్ గోల్‌కీపర్ డీన్ హెండర్‌సెన్‌ను బోల్తా కొట్టిస్తూ గోల్ సాధించాడు. బంతిపై పట్టు దక్కించుకున్న ఫ్రాన్స్‌కు.. 66వ నిమిషంలో ఎంబాపె వరల్డ్‌కప్‌లో 10వ గోల్ (మొత్తంగా 22వది)తో ఇంగ్లండ్ ఆధిక్యాన్ని 4-3కు తగ్గించాడు. అయితే ఫస్టాఫ్‌లో రెండు గోల్స్ చేసిన సకా.. 87వ నిమిషంలో తమకు దక్కిన పెనాల్టీని సద్వినియోగం చేసుకుని హ్యాట్రిక్ గోల్‌ను పూర్తిచేశాడు. ఇక ఇంజూరీ టైమ్‌లో డెంబెలె గోల్‌తో ఆటలో ఉత్కంఠ రేగినా ఆట ముగుస్తుందనగా ఇంగ్లండ్ స్టార్ బెల్లింగ్‌హామ్ చేసిన గోల్‌తో ఆ జట్టు విజయం పూర్తైంది.

### ఎంబాపె రికార్డుల వేట

ఈ మ్యాచ్‌లో రెండు గోల్స్ చేసిన ఎంబాపె టోర్నీలో తన గోల్స్ సంఖ్యను 10కు పెంచుకుని గోల్డెన్ బూట్ రేసులో మెస్సీ (8)ని వెనక్కినెట్టాడు. ఖతార్ ఎడిషన్‌లోనూ ఈ ఘనత సాధించిన ఎంబాపె.. ఈ టోర్నీ చరిత్రలో అత్యధిక గోల్స్ (22) కొట్టిన ఆటగాడిగానూ రికార్డు పుటల్లోకి ప్రవేశించాడు. ఒక టోర్నీలో అత్యధిక గోల్స్ చేసినవారిలో ఎంబాపె.. తన దేశానికే చెందిన జస్ట్ ఫొంటెన్ (1958లో 13), హంగేరి ఆటగాడు సాండొర్ కొక్సిస్ (1954లో 11) తర్వాతి స్థానాల్లో నిలిచాడు. 1966లో విజేతగా నిలిచిన ఇంగ్లండ్.. మూడో స్థానంతో కాంస్యం నెగ్గడం ఇదే మొదటిసారి.
ఫిఫా సెమీస్‌లో అత్యధిక గోల్స్ నమోదైన మ్యాచ్ ఇదే. గతంలో ఫ్రాన్స్ 6-3తో (1958లో) జర్మనీని ఓడించడమే ఇప్పటిదాకా రికార్డు.
వరల్డ్‌కప్ నాకౌట్ మ్యాచ్‌ల్లో హ్యాట్రిక్ కొట్టినవారిలో సర్ జెఫ్ హర్స్ (1966 ఫైనల్‌లో) తర్వాత రెండో ప్లేయర్ సకా.
టోర్నీలో బెల్లింగ్‌హామ్ చేసిన గోల్స్. ఒక ప్రపంచకప్‌లో అత్యధిక గోల్స్ చేసిన ఇంగ్లండ్ ఆటగాడిగా అతడు రికార్డులకెక్కాడు.

# స్పోర్ట్స్

## శాన్వికి రెండు స్వర్ణాలు



తెలంగాణ స్టేట్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌లో హైదరాబాద్ యంగ్ షట్లర్ నిమ్మ శాన్వి రెడ్డి డబుల్ గోల్డ్ మెడల్స్‌తో సత్తా చాటింది. గర్ల్స్ అండర్15 సింగిల్స్, డబుల్స్ విభాగాల్లో చాంపియన్‌గా నిలిచింది. +వశీస్త్రత్తీఖజూష్ట్రఱఅ =వటవతీవఅవ హైదరాబాద్‌లో ఆదివారం జరిగిన సింగిల్స్ ఫైనల్లో రెండో సీడ్ శాన్వి 15-12, 12-15, 15-12తో కోరుకొండ ల్యోషాపై విజయం సాధించింది. డబుల్స్‌లో శాన్వి-ల్యోషా జోడీ 15-11, 9-15, 15-10తో టాప్ సీడ్ అభా జాదవ్-దియా ఆనంద్ ద్వయంను ఓడించి టైటిల్ సొంతం చేసుకుంది. దీంతో పాటు బెంగళూరులో జరిగే నేషనల్ సబ్ జూనియర్ బ్యాడ్మింటన్ చాంపియన్‌షిప్‌ను కూడా శాన్వి ఎంపికైంది.

## రన్నరప్ రిత్విక్



తెలంగాణ గ్రాండ్ మాస్టర్ రాజా రిత్విక్ అంతర్జాతీయ వేదికపై మరోసారి మెరిశాడు. ఫ్రాన్స్‌లోని మెనూయిర్స్‌లో జరిగిన ప్రతిష్టాత్మక మెనూయిర్స్ ఇంటర్నేషనల్ చెస్ చాంపియన్‌షిప్‌లో రన్నరప్‌గా నిలిచి రజత పతకం సొంతం చేసుకున్నాడు. చివరి, తొమ్మిదో రౌండ్‌లో నల్లపావులతో ఆడిన తెలంగాణ కుర్రాడు తన కంటే ఎక్కువ రేటింగ్ ఉన్న ఫ్రాన్స్ గ్రాండ్‌మాస్టర్ లగార్డే మాక్సిమ్‌పై సంచలన విజయం సాధించాడు. మొత్తం 9 రౌండ్లలో 5 విజయాలు, 4 డ్రాలతో 7.0 పా యింట్లతో సంయుక్తంగా అగ్రస్థానంలో నిలిచాడు. భారత్‌కే చెందిన జీఎం రోహిత్ కృష్ణ కూడా ఏడు పా యింట్లు నెగ్గడంతోవిజేతను తేల్చేందుకు టై బ్రేక్‌ను లెక్కించారు. రోహిత్ కృష్ణ మెరుగైన టై బ్రేక్ స్కోరు (43) ఆధారంగా స్వర్ణ పతకాన్ని గెలుచుకోగా, రిత్విక్ (41.5) రజతం అందుకున్నాడు. ఫ్రాన్స్‌కు చెందిన జీఎం ఒమేల్జా ఆర్టెమ్ 6.5 పాయింట్లతో కాంస్య పతకం ఖాతాలో వేసుకున్నాడు.




## కేజీఎఫ్ డైరెక్టర్ హార్రర్ సినిమా.. 418 రిలీజ్ టైం ఫిక్స్

మూవీ లవర్స్‌కు కమర్షియల్ ఎంటర్‌టైనర్లను అందించిన బ్యానర్లలో టాప్‌లో ఉంటుంది మైత్రీ మూవీ మేకర్స్. కానీ ఈ వెంచర్‌లో ఇప్పటివరకు హార్రర్ జోనర్‌లో మాత్రం సినిమా రాలేదు. ఈ సారి మైత్రీ మూవీ మేకర్స్ 418 సినిమాతో హార్రర్ జోనర్‌లోకి తొలిసారి ఎంటరైంది. పతంగ్ సినిమాతో మంచి గుర్తింపు తెచ్చుకున్న ఇంటర్నెట్, సోషల్ మీడియా పర్సనాలిటీ ప్రీతి పగడాల ఈ మూవీలో లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. చరణ్ లక్కరాజు, సూర్య రాజ్ కీలక పాత్రల్లో నటిస్తున్నారు. కీర్తన్ నాదగౌడ డైరెక్ట్ చేస్తున్న ఈ సినిమాను కేజీఎఫ్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ సమర్పిస్తున్నాడు.వీశీజఱవం తెలుగు హార్రర్ ఫిల్మ్ విడుదల తేదీని ప్రకటించారు. 418 చిత్రాన్ని జులై 31న గ్రాండ్‌గా విడుదలచేస్తున్నట్టు ప్రకటించారు. ముంగురులు తిరిగిన పొడవాటి కురులతో ఉన్న ఓ యువతికూర్చున్న బ్యాక్ లుక్‌ను షేర్ చేయగా.. సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తుంది. దినేశ్ దినకరన్, సినిమాటోగ్రఫర్‌గా పనిచేస్తున్న ఈ చిత్రానికి వెంకీ జీజీ మ్యూజిక్ కంపోజర్‌గా వ్యవహరిస్తున్నాడు.



## అనుభూతినిచ్చే థ్రిల్లర్

'అనగనగా' విజయం తర్వాత ఈటీవీ విన్ సంస్థలో సుమంత్ చేసిన సినిమా 'న్యూటన్స్ థర్డ్ లా'. రాజేశ్ కర్ణ దర్శకుడు. కె.హరీశ్ నిర్మాత. ఈ నెల 31న సినిమా థియేటర్లలో విడుదల కానున్నది. ఈ సందర్భంగా హైదరాబాద్‌లో ఈ సినిమా సాంగ్ లాంచ్ ఈవెంట్‌ని నిర్వహించారు. 'ధమ్ ధమ్..' అంటూ సాగే ఈ పాటను కృష్ణచైతన్య రాయగా, సింజిత్ యర్రమల్లి స్వరపరిచారు. సుమంత్ మాట్లాడుతూ 'ప్రేక్షకులకు కొత్త అనుభూతినిచ్చే థ్రిల్లర్ ఇది. ఈ స్క్రిప్ట్ విన్న వెంటనే ఇందులోని వినయ్, కార్తీక్ పాత్రలు బలంగా ఉండాలని చెప్పా. ఆ పాత్రలు బావుంటే సినిమా బావుంటుంది. ఇప్పుడు విడుదలైన పాట కూడా ఆ పాత్రలపై చిత్రీకరించినదే. ఈ సినిమాలో ప్రతి పాత్రకూ ప్రాధాన్యత ఉంటుంది' అని తెలిపారు. థ్రిల్లర్ జానర్ గురించి ఎవరు మాట్లాడుకున్నా, ఈ సినిమా పేరు మాత్రం తప్పకుండా ప్రస్తావనకు వస్తుందని దర్శకుడు రాజేశ్ కర్ణ నమ్మకంగా చెప్పారు. ఇంకా కె.హరీశ్, వేదవ్యాస్, గౌతమ్, త్రినాథ్‌లతోపాటు ఈటీవీవిన్ ప్రతినిధి సాయికృష్ణ కూడా మాట్లాడారు.

## భగవంతుడికీ భక్తుడికీ జరిగే కథ



'ఇది ఒక మంచి ఫ్యామిలీ సబ్జెక్ట్. ఒక భక్తుడికీ, భగవంతుడికీ మధ్య జరిగే కథ ఇది. దేవుడు దిగిరావాలంటే భక్తి ఎంత ముఖ్యమో ఈ సినిమా చెబుతుంది. ఈసినిమాకు అసలు హీరో వెంకటేశ్వరస్వామి. ఆ పాత్రను రాజేంద్రప్రసాద్ అద్భుతంగా పోషించారు. ఇందులోని ప్రతి పాత్రనూ, ప్రతి పంచ్‌నూ ఆడియన్స్ ఎంజాయ్ చేస్తున్నారు' అని నటుడు శ్రీకాంత్ అన్నారు. ఆయన, లయ జంటగా నటించిన కామెడీ ఎంటర్‌టైనర్ 'మిస్టర్ మిడిల్ క్లాస్'. డా.రాజేంద్రప్రసాద్ కీలకపాత్ర పోషించారు. జి.నాగేశ్వర్‌రెడ్డి దర్శకుడు. చందు నిర్మాత. ఇటీవలే సినిమా విడుదలైంది. ఈ సినిమా సక్సెస్‌మీట్‌ని హైదరాబాద్‌లో నిర్వహించారు. రోజురోజుకీ ఆదరణ పెరుగుతున్నదని దర్శకుడు జి.నాగేశ్వరరెడ్డి చెప్పారు. ఆదరిస్తున్న ప్రేక్షకులకు నిర్మాత చందు ధన్యవాదాలు తెలిపారు. ఇంకా సంగీత దర్శకుడు సాయికార్తీక్, డీవోపీ అంజి, మురళీగౌడ్ కూడా మాట్లాడారు.



## ఇష్టమంటేనే ఇంత కష్టమా..

శ్రీవిష్ణు, మహిమా నంబియార్ జంటగా నటిస్తున్న పీరియడ్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'కామ్రేడ్ కళ్యాణ్'. జానకిరామ్ మారెళ్ల దర్శకుడు. వెంకటకృష్ణ కర్నాటి, సీతా కర్నాటి నిర్మాతలు. కోన వెంకట్ సమర్పకుడు. సినిమా నిర్మాణ దశలో ఉన్నది. ప్రమోషన్స్‌లో భాగంగా ఈసినిమా నుంచి రెండో పాటను మేకర్స్ విడుదల చేశారు. 'ఇంత ఇష్టమా.. ఇంత ఇష్టమా.. పొంగిపోతున్నా ఈ ఒక్కమాటకీ.. ఇష్టమంటేనే ఇంత కష్టమా.. లొంగిపోతున్నా నీ పిచ్చిప్రేమకీ..' అంటూ సాగే ఈ లవ్ మెలోడీని భాస్కరభట్ల రవికుమార్ రాయగా, విజయ్ బుల్గానిన్ స్వరపరిచారు. రామ్ మిర్యాల, లిప్సిక ఆలపించారు. హీరోలోని నిస్వార్థమైన ప్రేమకు మెస్మరైజ్ అయిన హీరోయిన్ భావోద్వేగానికి లోనవుతూ పాడిన పాట ఇదని సాహిత్యం వింటే అర్థమవుతున్నది. ఈపాటలో శ్రీవిష్ణు, మహిమా నంబియార్‌ల కెమిస్ట్రీ యువతను ఆకట్టుకుంటుందని మేకర్స్ చెబుతున్నారు. 1992 నాటి ఆంధ్ర-ఒడిశా సరిహద్దు ప్రాంత నేపథ్య కథాంశంతో తెరకెక్కుతున్న ఈ చిత్రంలో రాధిక శరత్‌కుమార్, షైన్ టామ్ చాకో, ఉపేంద్ర లిమాయే ఇతర పాత్రధారులు. ఈ చిత్రానికి కెమెరా: సాయిశ్రీరామ్, నిర్మాణం: స్కంద వాహన మోషన్ పిక్చర్స్ ఎల్ఎల్‌పీ.

## ఆ హీరోతో అనుపమ విడిపోయిందా? మరేంటి ఇది

సినిమా ఇండస్ట్రీలో ప్రేమ, డేటింగ్, పెళ్లి, బ్రేకప్, విడాకులు లాంటి మాటలు ఎక్కువగా వినిపిస్తుంటాయి. హీరోయిన్ అనుపమ పరమేశ్వరన్ గురించి కొన్నాళ్ల క్రితం ప్రేమ వార్తలు వైరల్ అయ్యాయి. తమిళ హీరో ధ్రువ్ విక్రమ్‌తో డేటింగ్ చేస్తుందనే టాక్ వినిపించింది. కానీ ఇప్పుడు అతడికి బ్రేకప్ చెప్పేసిందా అని సందేహం కలుగుతోంది. అనుపమ పెట్టిన తాజా పోస్ట్ దీనికి కారణం. స్వతహాగా మలయాళీ అయినప్పటికీ తెలుగులోనూ మంచి క్రేజ్ తెచ్చుకున్న అనుపమ.. తమిళంలోనూ పలు మూవీస్ చేసింది. అయితే 'బైసన్' చేస్తున్న టైంలో హీరోహీరోయిన్లు అయిన ధ్రువ్ విక్రమ్, అనుపమ మధ్య నిజ జీవితంలో ప్రేమ పుట్టిందనే టాక్ బయటకు వచ్చింది. అందుకు తగ్గట్లే కొన్ని వ్యక్తిగత ఫొటోలు కూడా సోషల్ మీడియాలో కనిపించాయి. అయితే ఇది నిజమా కాదా అనే సంగతి పక్కనబెడితే లేటెస్ట్‌గా అనుపమ.. బ్రేకప్ తర్వాత తనకు స్వాతంత్ర్యం వచ్చిందనే అర్థం వచ్చేలా ఓ క్యాప్షన్ పెట్టింది. ఫొటోలు పోస్ట్ చేసినందుకు సారీ చెబుతూ.. ఇది పెట్టేముందు ఎవరి అనుమతి అడగాల్సిన అవసరం లేకపోయిందని, వీటికి బ్యాక్ గ్రౌండ్ సాంగ్ సెలక్షన్ కోసం, ఇంకెవరో క్యాప్షన్ పెడతారని ఎదురుచూడటం లాంటివేం లేవని అనుపమ క్యాప్షన్ పెట్టింది. ఇక మరో పోస్టులో.. ఈ రోజు ప్రశాంతత నన్ను చేరుకుంది. ఒకప్పుడు నాదేనని మరిచిపోయిన జీవితాన్ని మరోసారి ప్రేమించడం ప్రారంభించా. మీ అందరినీ నేను ఎంతో ప్రేమిస్తున్నా. ఇకపై నా జీవితం పూర్తిగా నాదే అని రాసుకొచ్చింది. దీంతో అనుపమ బ్రేకప్ రూమర్స్ నిజమేనా అని మాట్లాడుకుంటున్నారు. అనుపమ సినిమాల విషయానికొస్తే.. ఈ మధ్యే 'మరీచిక', లాక్ డౌన్ లాంటి సినిమాలతో వచ్చింది గానీ ఫ్లాప్స్ ఎదుర్కొంది. ప్రస్తుతం శర్వానంద్ సరసన 'భోగి' మూవీ చేస్తోంది. ఇది ఆగస్టులో థియేటర్లలో రిలీజ్ కానుంది.



# వృద్ధ అనాథాశ్రమంలో అన్నదానం -పండ్ల పంపిణీ

## టీజేఏ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో ఘనంగా నిర్వహించిన జర్నలిస్టులు

**మహబూబాబాద్, జూలై 22(స్కైన్యూస్ ):**తెలంగాణ జర్నలిస్టు అసోసియేషన్ (టీజేఏ) 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని మహబూబాబాద్ జిల్లా శనిగపురంలోని వృద్ధ అనాథాశ్రమంలో సేవా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించింది. జిల్లా అధ్యక్షుడు మేకరబోయిన నాగేశ్వర్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఆశ్రమంలోని వృద్ధులకు అన్నదానం నిర్వహించడం తో పాటు పండ్లను పంపిణీ చేసి, వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్ మాట్లాడుతూ సమాజానికి సేవ చేయడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, జర్నలిస్టులు వార్తలను ప్రజలకు చేరవేయడమే కాకుండా మానవతా విలువలను కాపాడుతూ సామాజిక బాధ్యతను కూడా నిర్వర్తించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. టీజేఏ రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షుల పిలుపు మేరకు రాష్ట్ర వ్యాప్తంగా ఆవిర్భావ దినోత్సవాన్ని సేవా కార్యక్రమాలతో నిర్వహిస్తున్నట్లు తెలిపారు. అనంతరం వృద్ధులకు స్వయంగా భోజనం వడ్డించి, పండ్లను అందజేసిన టీజేఏ జిల్లా అధ్యక్షుడు నాగేశ్వర్‌తో పాటు సంఘ సభ్యులకు ఆశ్రమ నిర్వాహకులు కృతజ్ఞతలు



తెలిపారు. జర్నలిస్టులు సమాజం పట్ల తమ బాధ్యతను సేవా రూపంలో చాటుకోవడం అభినందనీయమని కొనియాడారు. సేవాభావం, మానవత్వం, సామాజిక బాధ్యతకు ప్రతీకగా నిలిచిన ఈ కార్యక్రమం ఆశ్రమంలో ఆప్యాయత పూరిత వాతావరణాన్ని నెలకొల్పింది. ఆర్భాటాలకు దూరంగా సేవను ప్రధానంగా తీసుకొని ఆవిర్భావ దినోత్సవాన్ని నిర్వహించిన టీజేఏ జిల్లా శాఖ



సమాజానికి ఆదర్శంగా నిలిచిందని పలువురు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో టీజేఏ జిల్లా అధ్యక్షుడు మేకరబోయిన నాగేశ్వర్, జర్నలిస్టులు ఇండ్ల మహేష్, శ్రీనివాస్, గుగులోతు లింగ్య, ఎండి జాకీర్ హుస్సేన్, నల్ల జగన్ రెడ్డితో పాటు జిల్లా నాయకులు, సంఘ సభ్యులు, ఇతర జర్నలిస్టులు పాల్గొన్నారు.

# శాంతియుత నిరసనకు వెళ్తున్న బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు అరెస్టు ప్రజాస్వామ్య హక్కులపై దాడి

**భండారి శాంతికుమార్**

**మహబూబ్ నగర్, జులై 22(స్కైన్యూస్ ):**గాంధీ భవన్ వద్ద శాంతియుతంగా నిరసన తెలియజేయడానికి వెళ్తున్న భారతీయ జనతా పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎన్. రామచంద్రరావుని, ఇతర బీజేపీ నాయకులను పోలీసులు అదుపులోకి తీసుకుని అరెస్ట్ చేయడాన్ని బీజేపీ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు భండారి శాంతికుమార్ తీవ్రంగా ఖండించారు. ప్రధాని నివాసం వద్ద అరాచకానికి పాల్పడి దేశంలో ఉద్రిక్త పరిస్థితులు సృష్టించేందుకు ప్రయత్నించిన కాంగ్రెస్ పార్టీ నాయకుల చర్యలను ప్రశ్నిస్తూ ప్రజాస్వామ్యబద్ధంగా నిరసన వ్యక్తం చేయడానికి వెళ్తున్న బీజేపీ నాయకులను అడ్డుకోవడం అత్యంత దుర్మార్గమైన చర్య



అని అన్నారు. ఒకవైపు ప్రజాస్వామ్యం గురించి గొప్పలు చెప్పుకుంటూ, మరోవైపు ప్రతిపక్షాల గొంతును పోలీసుల ద్వారా నొక్కివేయాలని ప్రయత్నించడం కాంగ్రెస్ పార్టీ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని విమర్శించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం రాజకీయ కక్షసాధింపుతో వ్యవహరిస్తూ ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తోందని మండిపడ్డారు. పోలీసు నిర్బంధాలు, అక్రమ అరెస్టులతో బీజేపీ నాయకులను, కార్యకర్తలను భయపెట్టలేరని స్పష్టం చేసిన భండారి శాంతికుమార్, కాంగ్రెస్ ప్రభుత్వ అప్రజాస్వామిక, నియంతృత్వ ధోరణులపై బీజేపీ పోరాటం మరింత ఉద్ధృతంగా కొనసాగుతుందని హెచ్చరించారు.

# 'మోదీ, అమిత్ షా రాజీనామా చేయాలి

నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై దిల్లీలో ఆందోళన చేసిన విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నిరసనగా కాంగ్రెస్ నేతలు ప్రధాని మోదీ నివాసం వద్ద ధర్నాకు దిగారు. విద్యార్థులపై లాఠీఛార్జ్‌కు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లిఖార్జున ఖర్గే సహా అగ్రనేతలు రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, ఇతర ముఖ్యనేతలు ప్రధాని నివాసం వద్ద బైఠాయించి నిరసన తెలియజేశారు. అంతకుముందు దేశంలోని యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.



### కాంగ్రెస్ నేతలతో జితేంద్ర సింగ్ చర్చ

మోదీ ఇంటి ముందు కేంద్ర ప్రభుత్వ వైఖరికి నిరసనగా కాంగ్రెస్ నేతలు చేతులకు తాళ్లు కట్టుకొని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ క్రమంలో పలువురు కాంగ్రెస్ నేతలను పోలీసులు అదుపులోకి తీసుకొని అక్కడి నుంచి తరలిస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం తమ వాదనను పార్లమెంటులో ఆలకించడం లేదని కాంగ్రెస్ నేతలు ఆరోపించారు. రహదారులపైకి వచ్చి ఆందోళన చేస్తుంటే పోలీసులు అడ్డుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీనితో ఆందోళన చేస్తున్న కాంగ్రెస్ నేతలతో కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ చర్చలు జరుపుతున్నారు. మరోవైపు ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా బలగాలను మోహరించారు.

### విద్యావ్యవస్థను నాశనం చేస్తున్నారు!

అంతకుముందు దేశంలో యువత పట్ల కేంద్ర ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరు ఏమాత్రం సరికాదని రాహుల్ గాంధీ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. దేశంలో యువతకు అవకాశాలు పూర్తిగా సన్నగిల్లాయని, వారికి ఉన్న ఏకైక మార్గమైన పోటీ పరీక్షల వ్యవస్థను సైతం నాశనం చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జంతర్ మంతర్ వద్ద ఆందోళనల్లో గాయపడి రామ్‌మనోహర్ లోహియా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న విద్యార్థులను రాహుల్ పరామర్శించారు. దిల్లీలో విద్యార్థులపై దాడి ఘటనపై ప్రధాని ఎందుకు మౌనంగా ఉన్నారని రాహుల్ ప్రశ్నించారు. ఈ ఘటనపై ప్రధాని వెంటనే విద్యార్థులకు క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. భారత్ లో తమకు భవిష్యత్తే లేదన్న విద్యార్థుల ఆవేదన పూర్తిగా న్యాయమైనదేనని రాహుల్ గాంధీ స్పష్టం చేశారు. ఈ పరిస్థితులకు నైతిక బాధ్యత వహిస్తూ ప్రధాని మోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్ షా, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ తక్షణమే రాజీనామా చేయాలని రాహుల్ గాంధీ డిమాండ్ చేశారు.

### అరెస్ట్ అయినవారి జాబితా కావాలి!

మరోవైపు కాక్రోచ్ జనతా పార్టీ నిరసనలు చేపట్టిన నేపథ్యంలో, పోలీసులు అరెస్టు చేసి, ఎఫ్?ఐఆర్? నమోదు చేసిన నిరసనకారుల జాబితాను విడుదల చేయాలని ఆప్? అధినేత కేజ్రీవాల్ దిల్లీ పోలీసులను కోరారు. ఈ మేరకు మంగళవారం దిల్లీ డీసీపీకి ఆయన ఓ లేఖ రాశారు. చాలా మందిపై ఎలాంటి ఎఫ్?ఐఆర్ నమోదు చేయకుండానే అదుపులోకి తీసుకున్నట్లు తనకు తెలిసిందని అన్నారు. అందువల్ల బాధితులకు న్యాయ సహాయం చేసేందుకు వీలుగా ఎఫ్ఐఆర్ జాబితాను, అరెస్టు చేసిన నిరసనకారుల వివరాలను తక్షణం విడుదల చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## విద్యార్థుల ఆవేదనను గౌరవించాలి

ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనల నేపథ్యంలో కేంద్ర మంత్రి, ఎల్‌జేపీ (ఆర్వీ) అధినేత చిరాగ్ పాశ్వాన్ కీలక వ్యాఖ్యలు చేశారు. విద్యార్థుల ఆవేదనను గౌరవించాలని, వారి గొంతును బలప్రయోగంతో అణచివేయడాన్ని తాను సమర్థించనని స్పష్టం చేశారు. సమస్యల పరిష్కారానికి చర్చలే ఉత్తమ మార్గమని, ప్రజాస్వామ్యంలో శాంతియుత నిరసనలు ప్రతి ఒక్కరి హక్కని అన్నారు. విద్యార్థుల నిరసనలపై సానుకూలంగా స్పందించిన తొలి మంత్రి పాశ్వాన్ కావడం గమనార్హం. విద్యార్థి ప్రతినిధులు చర్చలకు ముందుకొచ్చినప్పుడు కేంద్ర ఆరోగ్య మంత్రి జేపీ నడ్డా వారితో సమావేశమై సమస్యలపై చర్చించారని గుర్తుచేశారు. ప్రభుత్వం ఎప్పుడూ చర్చలకు సిద్ధంగానే ఉంటుందని చెప్పారు. అయితే నిరసనలు హద్దులు దాటి శాంతిభద్రతలకు విఘాతం కలిగిస్తే అధికారులు చర్యలు తీసుకోవాల్సి వస్తుందని, అయినప్పటికీ అలాంటి పరిస్థితులు రాకుండా చూడాల్సిన బాధ్యత అందరిపైనా ఉందన్నారు. నీట్ సహా పోటీ పరీక్షల్లో అక్రమాలపై చర్యలు తీసుకోవాలని, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం విద్యార్థులు, సీజేపీ కార్యకర్తలు జంతర్‌మంతర్ నుంచి పార్లమెంట్ వైపు ర్యాలీ నిర్వహించగా, పోలీసులు అడ్డుకోవడంతో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న విషయం తెలిసిందే.

# బ్రిటన్‌లో నూతన శకం




బ్రిటన్ రాజకీయాల్లో ఒక కీలక పరిణామం చోటుచేసుకుంది. దేశపు మొట్టమొదటి కృత్రిమ మేధ (ఏఐ) మంత్రిగా భారత మూలాలున్న కనిష్క నారాయణ్‌ను నియమిస్తున్నట్లు నూతన ప్రధానమంత్రి ఆండీ బర్న్‌హామ్ ప్రకటించారు. శరవేగంగా విస్తరిస్తున్న ఏఐ సాంకేతికతలో ప్రపంచస్థాయి అగ్రగామిగా నిలవాలన్న యూకే ప్రభుత్వ లక్ష్యానికి ఈ నియామకం అద్దం పడుతోంది. ప్రస్తుతం ప్రపంచవ్యాప్తంగా ప్రభుత్వాలు ఏఐతో ముడిపడిన అవకాశాలను, సవాళ్లను ఎదుర్కొంటున్నాయి. ఏఐ నియంత్రణ, నైతిక వినియోగం, ఆర్థిక వ్యవస్థతో దాని అనుసంధానం వంటి అంశాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఈ నేపథ్యంలో టెక్నాలజీ పాలసీ, ఆవిష్కరణల రంగంలో అపార అనుభవం ఉన్న కనిష్క నారాయణ్ నియామకాన్ని ఒక వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. ఏఐ వల్ల కలిగే ప్రయోజనాలను అందిపుచ్చుకుంటూనే, దానితో ముడిపడిన ముప్పులను నివారించడం ఆయన ప్రధాన బాధ్యత కానుంది. కనిష్క వేల్స్ నుంచి ఎంపీగా గెలుపొందారు. ప్రధాని ఆండీ బర్న్‌హామ్ భారత మూలాలున్న ఇద్దరికి తన కేబినెట్లో చోటు కల్పించారు. వారిలో కనిష్క నారాయణ్‌తో పాటు లీసా నాండీ ఉన్నారు. కనిష్క గతంలో కీర్ స్టార్మర్ ప్రభుత్వంలోనూ మంత్రిగా పనిచేశారు. అప్పట్లో ఆన్ లైన్ భద్రత, కృత్రిమ మేధ విభాగాలను పర్యవేక్షించిన ఆయన, ఇప్పుడు పూర్తిస్థాయిలో ఏఐ మంత్రిగా నియమితులయ్యారు. బీహార్‌లో జన్మించిన కనిష్క నారాయణ్, స్టాన్‌ఫోర్డ్ యూనివర్సిటీ నుంచి ఎంబీఏ పట్టా పొందారు. 2024 ఎన్నికల్లో ఎంపీగా విజయం సాధించిన ఆయన, 2025లో మంత్రిగా బాధ్యతలు స్వీకరించారు. ఇక లీసా నాండీ, కీర్ స్టార్మర్ ప్రభుత్వంలో సాంస్కృతిక శాఖ మంత్రిగా బాధ్యతలు నిర్వర్తించారు.

## ఢిల్లీలో ఉద్రిక్తత



నీట్ పరీక్షల వివాదం, విద్యార్థులపై లాఠీచార్జి అంశాలు దేశ రాజధాని ఢిల్లీలో తీవ్ర రాజకీయ ఉద్రిక్తతకు దారితీశాయి. ప్రధాని నరేంద్ర మోదీ నివాసాన్ని ముట్టడించేందుకు యత్నించిన కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ వాద్రాలను ఢిల్లీ పోలీసులు మంగళవారం అదుపులోకి తీసుకున్నారు. వారితో పాటు పలువురు సీనియర్ నేతలు, ఎంపీలను కూడా నిర్బంధంలోకి తీసుకుని అక్కడి నుంచి తరలించారు. ఈ ఘటనతో లోక్ కళ్యాణ్ మార్గ్ వద్ద తీవ్ర హైడ్రామా చోటుచేసుకుంది. నీట్ పరీక్షల్లో అవకతవకలపై పార్లమెంటులో చర్చకు, కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాకు డిమాండ్ చేస్తూ కాంగ్రెస్ పార్టీ ఆందోళన బాట పట్టింది. పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే నివాసంలో సమావేశమైన అనంతరం రాహుల్, ప్రియాంక, కేసీ వేణుగోపాల్, పవన్ ఖేరా వంటి సీనియర్ నేతల నేతృత్వంలో కాంగ్రెస్ ఎంపీలు ప్రధాని నివాసం వైపు పాదయాత్రగా బయలుదేరారు. అయితే, వారిని పోలీసులు బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో కాంగ్రెస్ నేతలు రోడ్డుపై బైఠాయించి ధర్నాకు దిగారు. పరిస్థితి ఉద్రిక్తంగా మారడంతో కేంద్ర ప్రభుత్వం చర్చలకు ప్రయత్నించింది. కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్, హోంశాఖ కార్యదర్శి గోవింద్ మోహన్ నిరసన స్థలానికి చేరుకుని రాహుల్ గాంధీతో మాట్లాడారు. పార్లమెంటులో నీట్ అంశంపై చర్చకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని హామీ ఇచ్చారు. అయితే, విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, కేంద్ర హోంమంత్రి అమిత్ షా పార్లమెంటులో ప్రకటన చేయాలని కాంగ్రెస్ నేతలు పట్టుబట్టడంతో చర్చలు విఫలమయ్యాయి.

చర్చలు కొలిక్కి రాకపోవడంతో, ర్యాపిడ్ యాక్షన్ ఫోర్స్ (ఆర్ఏఎఫ్) సహా భారీగా మోహరించిన పోలీసులు చర్యలకు ఉపక్రమించారు. నిరసనకారులను బలవంతంగా అక్కడి నుంచి తరలించారు. ఈ క్రమంలో రాహుల్ గాంధీ, ప్రియాంక గాంధీ, ఛత్తీస్‌గఢ్ మాజీ సీఎం భూపేష్ బఘేల్, రణ్‌దీప్ సూర్జేవాలా, కె. సురేశ్, చరణ్‌జిత్ సింగ్ చన్నీ సహా పలువురు కాంగ్రెస్ నేతలను అదుపులోకి తీసుకుని సమీపంలోని పోలీస్ స్టేషన్‌కు తరలించారు. సమాజ్‌వాదీ పార్టీ అధినేత అఖిలేశ్ యాదవ్ కూడా నిరసన స్థలానికి వచ్చి కాంగ్రెస్ నేతలకు మద్దతు తెలిపారు. నీట్ విద్యార్థుల సమస్యలను పరిష్కరించాలని, జంతర్ మంతర్ వద్ద విద్యార్థులపై జరిగిన పోలీసుల దాడిపై విచారణ జరపాలని కాంగ్రెస్ డిమాండ్ చేస్తోంది. శాంతియుతంగా నిరసన తెలుపుతున్న తమ నేతలను అరెస్ట్ చేయడం ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని కాంగ్రెస్ పార్టీ ఆరోపించింది. మరోవైపు, ప్రధాని నివాసం వంటి అత్యంత కీలకమైన, సున్నితమైన ప్రాంతంలో నిరసనలు చేపట్టడం భద్రతా నిబంధనలను ఉల్లంఘించడమేనని అధికార పక్షం విమర్శిస్తోంది. ఈ ఘటనతో నీట్ వివాదం మరింత వేడెక్కింది.

## పాక్ విక్టిమ్ కార్డ్ వ్యూహం విఫలం



సింధు జలాల ఒప్పందం ప్రస్తుత రూపంలో ఇక కొనసాగే అవకాశం లేదని భారత్ తేల్చిచెప్పింది. పాకిస్థాన్ ఉగ్రవాదానికి ఇచ్చే మద్దతును నమ్మదగిన విధంగా, శాశ్వతంగా నిలిపివేసే వరకు ఈ ఒప్పందాన్ని నిలిపివేసి ఉంచుతామని స్పష్టం చేసింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం గురించి మళ్లీ ఆలోచించాలన్నా, లేదా పునఃసమీక్షించాలన్నా పాకిస్థాన్ ఉగ్రవాదాన్ని ఆపడమే ప్రాథమిక షరతు అని, ఆ తర్వాతే చర్చలు సాధ్యమవుతాయని పేర్కొంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, తాము బాధితులమంటూ ప్రపంచవ్యాప్తంగా సానుభూతి పొందేందుకు పాకిస్థాన్ చేస్తున్న ప్రయత్నాలు ఏమాత్రం ఫలించడం లేదు. ఇటీవలే కెనడా విదేశాంగ మంత్రి పాకిస్థాన్‌లో పర్యటించినప్పుడు, ఈ అంశాన్ని లేవనెత్తాలని పాక్ పట్టుబట్టింది. అయితే ఏ దేశమూ పాక్ వాదనలను నమ్మడం లేదు. సింధు నదీ జలాల ఒప్పందం ప్రకారం, ఏదైనా వివాదం వస్తే దశల వారీగా పరిష్కరించుకోవాలి. మొదట రెండు ప్రభుత్వాల మధ్య ద్వైపాక్షిక చర్చలు జరగాలి. ఆ తర్వాత తటస్థ పరిశీలకులను (న్యూట్రల్ అబ్జర్వర్స్)ను సంప్రదించాలి. చివరి దశలో అంతర్జాతీయ న్యాయస్థానాన్ని ఆశ్రయించాలి. కానీ పాకిస్థాన్ ఈ నిబంధనలను ఉల్లంఘించి, నేరుగా న్యాయస్థానాన్ని ఆశ్రయించింది. అందుకే ఈ న్యాయస్థానం తీర్పు, నిర్ణయాలు ఏవీ తమ నిర్ణయాన్ని మార్చలేవని భారత్ స్పష్టం చేసింది. అంతర్జాతీయ వేదికలపై కూడా ఈ ఒప్పందం గురించి మాట్లాడుతూ పాక్ నవ్వులపాలు అవుతోంది. వాస్తవానికి పాక్? తన భూభాగంలోని జలవనరులపై డ్యామ్‌లు నిర్మించుకోవడానికి లేదా నీటిని నిల్వ చేసుకోవడానికి ఎలాంటి ఆంక్షలు లేవు. కానీ పాక్ ఆ పనులేవీ చేకుండా, సమస్యలన్నింటికీ భారతదేశమే కారణమని ప్రపంచానికి చెప్పాలని విఫలయత్నం చేస్తోంది. అక్కడితో ఆగకుండా, భారత్? పరిధిలోకి వచ్చే తూర్పు నదులపై చేపడుతున్న పనులపై కూడా అనవసర ఫిర్యాదులు చేస్తోంది.

### అప్పుడు పాకిస్థానే వద్దని కోరింది!

ఇండస్ వాటర్ ట్రీటీని పునఃసమీక్షించాలని 2023లో భారత్ కోరినప్పటికీ పాకిస్థాన్? దానిని నిరాకరించింది. 1960లో కుదిరిన ఈ ఒప్పందం 1950ల నాటి ఇంజినీరింగ్ సాంకేతికతపై ఆధారపడి ఉంది. గత ఆరు దశాబ్దాల్లో భారత్ జనాభా, అభివృద్ధి అవసరాలు, స్వచ్ఛమైన ఇంధనాల (క్లీన్ ఎనర్జీ) అవసరాలు, తాగునీరు, సాగు నీటి డిమాండ్, వాతావరణ మార్పుల వల్ల ఎదురవుతున్న సవాళ్లు, సాంకేతికి సమార్థ్యాలు పూర్తిగా మారిపోయాయి. ఈ వాస్తవాలను పాకిస్థాన్? ముందు ఉంచినప్పటికీ, వారు అప్పట్లో చర్చించడానికి నిరాకరించారు. పైగా అంతర్జాతీయ వేదికలపై సాంకేతికపరమైన సాకులు చూపుతూ భారత్ చేపట్టిన జల విద్యుత్? ప్రాజెక్టులను ఆలస్యం చేయడానికి పాక్? ప్రయత్నించింది.

### ఈ ఒప్పందాన్ని నిలిపివేయడానికి గల కారణమేంటి?

కశ్మీర్?లోని పహల్గాంలో హిందూ పర్యటకులే లక్ష్యంగా పాక్? ఉగ్రవాదులు దాడి చేసి 26 మంది పౌరులను ఘోరంగా చంపేశారు. దీనితో 2025 ఏప్రిల్? 23న జరిగిన క్యాబినెట్? కమిటీ ఆన్? సెక్యూరిటీ (సీసీఎస్) సమావేశంలో ఈ సింధూ జలాల ఒప్పందాన్ని నిలిపివేయాలని భారత్ నిర్ణయించింది. పరస్పర నమ్మకం, సద్భావన, శాంతియుత సహజీవనం ఉన్నప్పుడు ఈ ఒప్పందం సాధ్యమని, కానీ పాక్ ఉగ్రచర్యల వల్ల ఆ వాతావరణం పూర్తిగా దెబ్బతిన్నదని పేర్కొంది. వాస్తవానికి ఈ ఒప్పందాన్ని భారత్? నిలిపివేసినప్పటికీ, మానవతా దృక్పథంతో వరదలు వచ్చినప్పుడు పాకిస్థాన్?కు? ముందస్తు సమాచారం అందిస్తోంది. గత వర్షాకాలంలో భారత్? ఏకంగా 23 సార్లు పాకిస్థాన్?కు వరద హెచ్చరికలు జారీ చేసింది.

### భారత్ చేపడుతున్న ప్రాజెక్టులు

ప్రస్తుతం భారత్ తన పరిధిలోని సింధు జలాలను శాస్త్రీయంగా, గరిష్ఠంగా ఉపయోగించుకోవడంపై దృష్టి పెట్టింది. ఇందులో భాగంగా చీనాబ్ బేసిన్‌లో జల విద్యుత్ ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయడానికి సన్నాహాలు చేస్తోంది. వీటిలో ప్రధానమైనవి: సవాల్‌కోట్ జలవిద్యుత్ ప్రాజెక్టు (1856 మెగావాట్లు), పకాల్ దుల్ ప్రాజెక్టు (1000 మెగావాట్లు), రాట్లే ప్రాజెక్టు (850 మెగావాట్లు) , కిరు ప్రాజెక్టు (624 మెగావాట్లు), క్వార్ ప్రాజెక్టు (540 మెగావాట్లు) ఉన్నాయి. వీటితోపాటు సలాల్?, బాగ్లిహార్ ప్రాజెక్టుల్లో పేరుకుపోయిన పూడికను తొలగించి, డ్యామ్ భద్రతను,

VaarthaTarangalu Printed Published Edited and Owned by K.A.Vijayaraju Printed at SR Publications,Amberpet,Hyderabad. Published from PRME Home.Old Bus Stand Road Mahabubnagar - 509001 ,Editor K.A.Vijayaraju Ph.08542-222208 ,Website: www.vaarthatarangalu.com,Email: vtarangalu_222208@rediffmail.com,RNI.NO:APTEL 2004/14137